# శ్రీమద్భగవద్గీత
# Srimad Bhagavad Gita


వ్యాసుడు &


భీష్ముడు


ద్రోణాచార్యుడు


కర్ణుడు


గాంధారి


యుధిష్ఠిరుడు &
ధర్మరాజు


భీముడు & భీమసేనుడు
వృకోదరుడు


అర్జునుడు &
విజయుడు


నకులుడు &
సహదేవుడు







అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



**సంజయ ఉవాచ -**

**తం తథా కృపయావిష్టమశ్రుపూర్ణాకులేక్షణమ్ |**
**విషీదన్తమిదం వాక్యమువాచ మధుసూదనః || 1 ||**

సంజయుడు ధృతరాష్ట్రునితో, విషాదంలో మునిగిపోయిన అర్జునుడితో కృష్ణుడు ఇలా అన్నాడు, అని చెప్పడంతో ఈ అధ్యాయం ప్రారంభం అవుతుంది.

ఓ మహారాజా! ఆ ప్రకారంగా అర్జునుడు శోకంతో కుమిలిపోతున్నాడు. అతని మనస్సు అంతా దు:ఖంతో, కరుణ, జాలితో నిండి పోయింది. కళ్లనిండా నీళ్లు తిరుగుతున్నాయి. అర్జునుని చిత్తము వ్యాకులంగా ఉంది. ఏమీ తోచడం లేదు. దుఃఖం పెల్లుబుకుతూ ఉంది. పెద్దగా ఏడవడం లేదు కానీ అంతపనీ చేస్తున్నాడు. ఆ స్థితిలో అస్త్రశస్త్రములను, గాండీవమును పక్కన పెట్టి, రథం వెనుక భాగాన చతికిల పడ్డ అర్జునుని చూచి కృష్ణుడు ఇలా అన్నాడు.

ఇప్పుడు అర్జునుని మానసిక స్థితి ఏమిటి? అర్జునుడు అజ్ఞానంతో ఉన్నాడు. లేనిది ఉన్నట్టు, జరగనిది జరిగినట్టు ఉహించుకుంటున్నాడు. వీటిలో పడి తన స్వధర్మాన్ని మరిచి పోయి పరధర్మాన్ని ఆశ్రయించడానికి ప్రయత్నిస్తున్నాడు. అర్జునునిలో చెలరేగిన అజ్ఞానమును అంతము చేసి అతనిని జ్ఞానవంతుని చేయడమే కృష్ణుని ప్రస్తుత కర్తవ్యము. కాని ప్రస్తుతము అర్జునుడు తీవ్రమైన విషాదంలో ఉన్నాడు. తనకు ఇటువంటి విషాదము ఎందుకు కలిగింది అనే విషయం తెలుసుకోలేని స్థితిలో ఉన్నాడు. తాను ఉన్న విషాద స్థితి సరి అయినదా కాదా అనే సందేహము ముందు అర్జునుడిలో కలగాలి. అటువంటి సందేహము కలిగిన తరువాత అతడిలో ఒక విధమైన నిస్సహాయత చోటుచేసుకుంటుంది. దిక్కుతోచని స్థితి. ఆ స్థితిలో అర్జునుడు గురువును ఆశ్రయించాలి. తనకు జ్ఞానము ప్రసాదించమని అడగాలి. అప్పుడు చేసిన ఉపదేశము ఫలవంతము అవుతుంది. అందుకని కృష్ణుడు అర్జునుని ఒకటి రెండు ప్రశ్నలతో 'కృష్ణా! నాకు నీవే దిక్కు. నాకు సరి అయిన మార్గం ఉపదేశించు' అనే స్థితికి అర్జునుని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తునడు.
తరువాత అసలైన గీతా బోధ ప్రారంభం అపుతుంది. ఆ ప్రశ్నలేమిటో చూద్దాం.

**శ్రీభగవానువాచ -**

**కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్ |**
**అనార్యజుష్టమస్వర్గ్యమకీర్తికరమర్జున || 2 ||**

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



శ్రీభగవానుడు ఇట్లు అనెను, 'ఓ అర్జునా! తగని సమయములో ఈ యుద్ధము నుంచి మరలిపోవలెనన్న చెడ్డకోరిక నీకు ఎందుకు కలిగింది? ఇది నివాతకవచాది రాక్షసులను జయించి కీర్తిని పొందిన నీ వంటి ఉత్తమక్షత్రియుడికి అపకీర్తి కలిగిస్తుంది. ఇటువంటి ఆలోచన శ్రేష్ఠులు కానివారికే వస్తుంది. ఈ కోరిక వున్నవారికి స్వర్గప్రాప్తి కలుగదు.

శ్రీభగవాన్ - 'ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసశ్శియః | వైరగ్యాస్యాథ మోక్షస్య షణ్ణాం భగ ఇతీంగనా||' సంపూర్ణమైన ఐశ్వర్యము, ధర్మము, కీర్తి, సంపత్తు, వైరాగ్యము, మోక్షము అనే ఆరు గుణాలను కలిగినవాడు కనుక భగవానుడు అన్నారు.

కశ్మలమిదమ్ = పిరికితనం, శోకం, మనోవ్యాకులత మొదలైన వాటిని పరమాత్మ కశ్మలము, అంటే మాలిన్యము అన్నాడు. శరీరానికి అంటిన మాలిన్యాన్ని కడిగివేసుకున్నట్లే, మనసుకు అంటిన మాలిన్యాలను కూడా శుభ్రపరుచుకోవాలి సుమా అని బోధిస్తున్నాడు.

అనార్యజుష్టమ్ = ప్రపంచంలో రెండు తెగలవారు మాత్రమే వున్నారు. ఆర్యులు, అనార్యులు. సన్మార్గాన్ని అవలంబించేవారు, పవిత్రులు, ప్రకాశాన్ని కోరుకునే వారు, ధైర్యం, ఉత్సాహం కలవారు ఆర్యులు. వీరికి వ్యతిరేకులైన వారు అనార్యులు. 'అర్జునా! నీవు సన్మార్గగామివి. ఆర్యుడివి. అటువంటిది ఇప్పుడు అనార్యుడిగా ఎందుకు ఆలోచిస్తున్నావు? ఇది నీకు తగదు సుమా!' అని భగవంతుడు పార్థుడిని హెచ్చరిస్తున్నాడు.

**క్లైబ్యం మా స్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే |**
**క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరన్తప || 3 ||**

ఈ శ్లోకంలో కృష్ణుడు అర్జునుడిని పరంతప అంటే శుత్రువులను తపింపజేసేవాడా, శత్రువుల గుండెల్లో నిద్రపోయేవాడా అని అర్థం.అటువంటి వాడివి ఇలా ఎందుకు ఏడుస్తున్నావు అని వ్యగ్యంగా అన్నట్టు పరంతపా! అని సంబోధించాడు.

ఓ పరంతపా! శతువులకు గుండెల్లో గుబులు పుట్టించేవాడా! ఈ పిరికితనం ఏమిటయ్యానీలో ఎన్నడూచూడలేదు. మీ ఇంటా వంటా లేదు. అసలు ఈ పిరికితగం నీకు ఎలా వచ్చింది. క్షత్రియుడిగా పుట్టిన నీకు ఇలా పిరికితనంతో పారిపోవడం ఉచితమా! నువ్వు అనవసరంగా ఏవేవో ఉహించుకుంటున్నావు. అవన్నీ నిజాలు కావు నీ ఊహలు అపోహలు మాత్రమే. నా మాట విని నీ హృదయ దౌర్బల్యాన్ని వదిలిపెట్టు. గుండె నిబ్బరంతో ఉండు. నీ

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



కర్తవ్యం నీవు నిర్వర్తించు. ఇంకా అలా కూర్చున్నావెందుకు లే! ధనుర్బాణాలు తీసుకో! యుద్ధానికి సన్నద్ధం కా! అందరు శంఖాలు పూరిస్తున్నారు. ఇంకాసేపట్లో యుద్ధం మొదలవుతుంది. అని సున్నితంగా అర్జునుని యుద్ధానికి పురికొల్పాడు కృష్ణుడు. అర్జునుడికి ఈ మోతాదు సరిపోయినట్టు లేదు. అలాగే కూర్చున్నాడు తల పైకెత్తాడు. కృష్ణుడి వంక చూచి విషాదంతో తన పాత పాట అందుకున్నాడు.

అర్జున ఉవాచ -

కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన |
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన || 4 ||

అర్జునుడు అడిగెను - శత్రువులను సంహరించిన మధుసూదనా! పూజనీయులగు భీష్మ, ద్రోణులను ఎదుర్కొని శరములతో ఎట్లు యుద్ధమునందు ఎదుర్కొన గలను? ఇక్కడ అర్జునుని కృష్ణుడు రెండు పదాలతో సంబోధించాడు మధుసూదనా! అరి సూదనా! అంటే మధువు అనే రాక్షసుని చంపిన వాడా, నీ శత్రువులను దయాదాక్షిణ్యాలు లేకుండా చంపిన వాడా! అని అర్థం. అంటే అర్జునుడు కూడా కృష్ణుని వ్యంగ్యంగా సంబోధించాడు. నీవు అందరినీ చంపావని నన్ను చంపమంటావా అనే ధోరణిలో అన్నట్టున్నాడు. మధువులనే వాడు రాక్షసుడు. నీ మేనమామ కంసుడు నీకు శత్రువు. నిన్ను చంపాలని చూపాడు అందుకని చంపావు. కాని ఇక్కడున్నది నా తాత భీష్ముడు. నా గురువు ద్రోణుడు. వారు ఇద్దరూ పూజింప తగిన వారు. అలాంటి వారిమీద అస్త్రవయోగం ఎలా చేయను. చిన్నప్పుడు ఎత్తుకొని లాలించి బుజ్జగించిన తాత గారు, బాణంఎలావట్టుకోవాలో నేర్పిన కృపాచార్యుడు, అస్త్రశస్త్రములను, నేర్పుతో ఎలా ప్రయోగించాలో నేర్పిన ద్రోణుడు ఎదురుగా ఉన్నారు. వారికి పాదాభివందనం చేసి పూజించి తరించ వలసిన నేను, వారి మీద అస్త్ర శస్త్ర ప్రయోగం చేయమంటావా? వారిని చంపమంటావా! ఇది ఎంత దాగుణం. వీళ్లు ఏమన్నా మధువు, కంసుడు లాంటి దుర్మార్గులు కాదు కదా! అని ఎదురు ప్రశ్నవేసాడు అర్జునుడు.

గురూనహత్వా హి మహానుభావాన్ శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే |
హత్వార్థకామాంస్తు గురూనిహైవ భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ || 5 ||

మహానుభావులైన ఈ గురుజనులను చంపక, బిచ్చమెత్తుకొని యైనను ఈ లోకమున జీవించుట నాకు శ్రేయస్కరమే. ఎందుకనగా, ఈ గురుజనులను చంపినను వారి రక్తముతో తడిసిన రాజ్యసంపదలను, భోగములను మాత్రమే నేను అనుభవింప

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



వలసి యుండును గదా? (అప్పుడు ఈ లోకములో అర్థకామములనే అనుభవిస్తాను కాని మోక్షసంపద లభింపదు కదా?}
ధర్మబ్రహ్మవిషయక జ్ఞానము గలవారు కనుక భీష్మద్రోణాదులు మహానుభావులన బడుదురు. (మహాన్ = అనర్గలః అనుభావః = ధర్మబ్రహ్మవిషయకో బోధః యేషాన్ తాన్ మహానుభావాన్}. 'అకృత్వా పరసంతాప మగత్వా ఖలమందిరమ్ | అక్లేశయిత్వా చాత్మానం య దల్ప మపి తద్బహుః ||' = పర సంతాపము జేయక, దుర్మార్గుల గృహములకేగక, శరీరమును క్లేశపెట్టక స్వల్పము ప్రాప్తించినను అది విస్తారమైనది అను న్యాయమున గుర్వాది హింసారహితమగు భిక్షాటనమే మాకు శ్రేయస్కరము అని సూచించుటకు ఈ శ్లోకమునందు 'హి' అను శబ్దము ప్రయోగింపబడినది.
శ్రీకృష్ణుడు అర్జునునికి ఈ పిరికితనం తగదు అని బోధించినా అతడిలోని అహంకార మమకారాలు తొలగిపోవటల్లేదు. తన ఆలోచనలే సరైనవన్న భ్రమతో ఎదురు శ్రీకృష్ణునకు నచ్చజెప్పాలని ప్రయత్నిస్తున్నాడు.

**న చైతద్విద్మః కతరన్నో గరీయో యద్వా జయేమ యది వా నో జయేయుః |**
**యానేవ హత్వా న జిజీవిషామస్ తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః || 6 ||**

ఈ యుద్ధం చెయ్యడం శ్రేష్ఠమా, చెయ్యకుండా వుండడం శ్రేష్ఠమా అన్నది తెలియదు. యుద్ధంలో మనం వారిని జయిస్తామా, లేక వారు మనలను జయిస్తారా అన్నది కూడా తెలియదు. మనకు ఆత్మీయులైన ధార్తరాష్ట్రులే మనతో యుద్ధం చెయ్యడానికి నిలబడి వున్నారు. వాళ్ళను చంపి జీవించడానికి నేను ఇష్టపడను.
ఇక్కడ అర్జునునికి మనం జయిస్తామా, లేక వారు జయిస్తారా అన్నది తెలియదు కదా అన్న సందేహం అవివేకం వల్లనే కలిగింది. ఎందుకంటే జయాపజయములు దైవాధీనములు అని కదా సూక్తి? జయాపజయాలు దైవం అధీనంలో వుంటాయి అని దాని అర్థం. కాని ఆ దైవమే పాండవుల తరఫున నిలచి యున్నప్పుడు ఇంక అపజయం కలగడానికి ఆస్కారమే లేదు కదా?

**కార్పణ్యదోషోపహతస్వభావః పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః |**
**యచ్ఛ్రేయః స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్||7||**

పిరికితనానికి లోనయి నేను నా స్వభావాన్ని కోల్పోయాను. ధర్మాధర్మముల విచక్షణకు దూరమై నా కర్తవ్యాన్ని నిర్ణయించుకోలేక పోతున్నాను. హే కృష్ణా! నాకు నిజంగా ఏది మంచిదో దానిని తెలియజేయవలసినది. ఎందుకంటే నేను నీకు

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



శిష్యుడిని, నీ శరణు కోరిన వాడిని. కనుక నాకు ఉపదేశించ వలసినది.
కృపణుడు అంటే లోభి, కుత్సితుడు. ఇక్కడ ఆత్మజ్ఞానము లేనివాడు అని అర్థం తీసుకోవాలి. నేను యుద్ధం చెయ్యను అని తన నిశ్చయాన్ని తెలిపినప్పటికీ అర్జునునికి తనకు కలిగిన సంశయం తీరలేదు. తను తీసుకున్న నిర్ణయం సరైనది కాదేమోనన్న శంక పీడిస్తోంది. బంధుప్రీతికి లోబడి ధర్మాధర్మ విచక్షణను కోల్పోయానేమో అని భయపడ్డాడు. ఇంక అటువంటి సమయంలో ఏమి చెయ్యాలి? గురువుని ఆశ్రయిస్తే దిశానిర్దేశం లభిస్తుంది. అందుకే అర్జునుడు తన గురువైన శ్రీకృష్ణపరమాత్మను శరణు కోరి తనకు కర్తవ్యాన్ని బోధించవలసిందిగా ప్రాధేయపడ్డాడు. అర్జునుడు తనకు తానుగా నిర్ణయాలు తీసుకుంటున్నంత వరకు శ్రీకృష్ణుడు మౌనంగా వుండిపోయాడు. ఎప్పుడైతే అర్జునుడు తన నిర్ణయం సరికాదని తెలుసుకుని శ్రీకృష్ణుని శరణు జొచ్చాడో, అప్పుడే ఆయన అర్జునునికి బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించడానికి పూనుకొన్నాడు.

న హి ప్రపశ్యామి మమాపనుద్యాద్ యచ్ఛోకముచ్ఛోషణమింద్రియాణామ్ |
అవాప్య భూమావసపత్నమృద్ధం రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ || 8 ||

ఈ శోకము నా ఇంద్రియాలని దహించి వేస్తోంది. సిరిసంపదలతో కూడిన తిరుగు లేని రాజ్యాధికారం లభించినా, ఆఖరికి ఇంద్రపదవి ప్రాప్తించినా దహించి వేస్తున్న ఈ శోకం చల్లారే ఉపాయం కనపడటల్లేదు.
బాహ్యప్రపంచంలో లభించే ఎన్ని సంపదలు గాని, అధికారాలు గాని, సుఖాలు గాని మానసిక అశాంతిని తొలగించలేవు. ఆత్మజ్ఞానం పొందడానికే జీవుడు తపించాలి. అప్పుడే నిజమైన సంతోషం కలుగుతుంది.

సంజయ ఉవాచ -

ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరన్తప |
న యోత్స్య ఇతి గోవిందముక్త్వా తూష్ణీం బభూవ హ || 9 ||

ఇప్పుడు సంజయుడు ధృతరాష్ట్రునితో ఇలా అన్నాడు. ఓ ధృతరాష్ట్ర మహారాజా ! ఈ ప్రకారంగా అర్జునుడు కృష్ణుని తనకు జ్ఞానబోధ, కర్తవ్యబోధ చేయమని శరణువేడిన తరువాత, "ఓ కృష్ణా! నేను నీకు శిష్యుడను. గురువుగా నీవు నాకు కర్తవ్యబోధ చేసేంత వరకు నేను ఆయుధము పట్టను, యుద్ధము చేయను. నువ్వు ఏం చెయ్యమంటే అదే చేస్తాను. నీ వాక్కు నాకు శిరోధార్యము" అని గాండీవము అస్త్ర శస్త్రములు కిందపెట్టి మోనంగా కూర్చున్నాడు.

అమరనథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



**తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత |**
**సేనయోరుభయోర్మధ్యే విషీదన్తమిదం వచః || 10 ||**

భరతవంశోద్భవుడగు ఓ ధృతరాష్ట్రా! ఉభయసేనల మధ్యయందు శోకమోహములచే వ్యాకులుడైన అర్జునుని గూర్చి శ్రీకృష్ణపరమాత్మ మందహాసము చేయుచు యిట్లు పలికెను.

ప్రహసన్నివ - అనుచితాచరణప్రకాశనముచే లజ్జను పుట్టించువాడు వలె అని యర్థము. భగవత్కృపాపాత్రుడు అర్జునుడు గావున నిట గౌణమైన ప్రహసనమే గ్రాహ్యమని దెల్పుటకు 'ఇవ' అను శబ్దము ప్రయోగింపబడెను.

'ఓహో! నీవు పండితుడవనుకొంటిని. నీ పాండిత్యమింతటిదా?' అని పరిహసించువాని వలె ముందు చెప్పబోవు వాక్యమును పలికెను. ఈ మందహాసానికి అర్థం అర్జునుని వేళాకోళం చెయ్యడం కాదు. ఎప్పుడైతే శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వాడో, అప్పుడు అర్జునునికి తన ఆలోచనలు సరైన మార్గంలో వెళ్ళటల్లేదు, కనుకనే పరమాత్మ మందహాసం చేసాడు అని అర్థమయింది.

'ప్రహసన్నివ' - 'మదాజ్ఞా వశవర్తివగు నీ విషయమై నేను ప్రసన్నుడనైతిని.' అని ప్రకటించువాని వలె శ్రీకృష్ణుడు మందహాసము చేసినాడు. 'అర్జునా! పిరికితనానికి లోనై నీవు విచక్షణను కోల్పోయినానన్నావు. నన్ను గురువుగా నమ్మి ఆత్మసమర్పణ చేసికొని నీకు ఉచితానుచితాల గురించి తెలియజేయమన్నావు. నీయెడల నేను పూర్తిగా ప్రసన్నమైనాను. అందుకే ఇప్పుడు నీకు బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశింప బోతున్నాను.' అని తెలియజేయడానికి శ్రీకృష్ణుడు మందహాసం చేసినాడు.

**శ్రీభగవానువాచ -**

**అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే |**
**గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పండితాః || 11 ||**

శ్రీకృష్ణభగవానుదు చెప్పెను - (ఓ అర్జునా!) నీవు శోకింపదగని వారిని గూర్చి శోకించుచుంటివి. పైగా ప్రజ్ఞావంతుని వలె బుద్ధివాదముతో గూడిన వాక్యములను పలుకుచున్నావు. జ్ఞానులగువారు మరణించిన వారిని గుఱించి గాని, జీవించియున్న వారిని గుఱించి గాని ఎన్నటికిని దుఃఖించరు.

భక్తులారా, పరమాత్మ యొక దివ్యసందేశం ఇక్కడినుంచి మొదలవుతోంది. అందుకే గీతాశాస్త్రానికి ఈ శ్లోకం బీజమని చెప్పబడుతోంది. చెట్టు మొత్తం విత్తనంలో ఇమిడి వున్నట్లు గీతాతత్త్వమంతా ఈ శ్లోకంలో ఇమిడివుంది.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



గీతాప్రబోధం 'అశోచ్యాన్' అన్న పదంతో మొదలయింది. చివరి అధ్యాయంలోని ' మాశుచః' అన్న పదంతో అంతమయింది. అంటే శోకరాహిత్యమే గీతయొక్క పరమలక్ష్యమని అర్థమవుతోంది.

ప్రపంచంలోని ప్రతి పదార్థం అస్తి, భాతి, ప్రియ, నామ, రూపములనే ఐదింటితో ఏర్పడుతోంది. అందులో మొదటి మూడు (సత్, చిత్, ఆనందము) సత్యములు. తక్కిన నామరూపాలు రెండూ కల్పితాలు. మొదటి మూడు మాత్రమే జీవుని వాస్తవస్వరూపం. నామరూపాలు మాత్రం కావు. సత్యమైన తన స్వరూపం ఎప్పటికి నశించదు. కాబట్టి దానికోసం దుఃఖించవలసిన పని లేదు. ఇక అసత్యమైన నామరూపాలు మార్పు పొందినా, నశించినా అవి తన స్వరూపం కాదు కాబట్టి వాటికోసం శోకించడం వ్యర్థం. అందువల్ల ఇంక శోకించడం ఎందుకోసం? అని భగవానుడు బోధిస్తున్నాడు.

ప్రజ్ఞావాదాంశ్చ - బుధ్ధివాదంతో కూడిన పలుకులు. బుధ్ధి కొంత దూరం మాత్రమే పోగలదు. ఆపైన పోలేదు. బుధ్ధికి అతీతమైన వస్తువు ఆత్మ. బుధ్ధి ప్రకృతిలో అంతర్గతం. కాబట్టి బుధ్ధివాదంలో లోపాలుండవచ్చును. ఆత్మను స్పృశించినవానికి అలా వుండదు. అతడికి పరమార్థతత్త్వం, యదార్థం తెలుసు. అర్జునుడు ఇంకా ఆ స్థితికి చేరుకోలేదు కనకే బుధ్ధివాదంతో కూడిన పలుకులే పలికాడు.

పండితులంటే సామాన్యంగా కావ్య నాటకాలంకారాల లోను, కవిత్వాదుల లోను పాండిత్యం వున్నవారు అని ప్రస్తావిస్తాం. కాని నిజానికి పండితుడు అంటే ఎవరికోసం గాని, దేనికోసం గాని దుఃఖించనివాడు అని భగవంతుడు చెబుతున్నాడు. జ్ఞానాగ్నితో సమస్త కర్మలని భస్మీభూతం చేసుకున్నవాడే పండితుడు.

న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః |
న చైవ న భవిష్యామః సర్వే వయమతః పరమ్ || 12 ||

ఓ అర్జునా! నేను కానీ, నువ్వుకానీ, ఈ రాజులు కానీ, సైనికులు కానీ, నువ్వు అంటున్నావే నా తాతలు, తండ్రులు, సోదరులు, కుమారులు, మనుమలు, మేనమామలు అని, వీళ్లందరూ కూడా ఇప్పటి వరకు లేకుండా ఉండని కాలము లేదు. భవిష్యత్ కాలములో ఉండబోరు అనే మాట కూడా లేదు. అంటే మనం అందరం గతంలో ఉన్నాము, ఇప్పుడూ ఉంటున్నాము, భవిష్యత్తులో కూడా ఉంటాము. కాబట్టి ఈ రోజు ఉన్నాము రేపు ఉండము అన్న ప్రసక్తి లేదు.

ఇదీ కృష్ణుడు మొట్టమొదటి పాఠము. ఈ ఒక్కపాఠం చక్కగా అర్థం

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



చేసుకుంటే గీత అంతా అర్థం అయినట్టే గీత పూర్తిగా ఇదే సిద్ధాంతం మీద ఆధారపడి ఉంది. ఈ శ్లోకంలో ఒక పదం వాడాడు వ్యాసుడు. వయం సర్వమ్ అంటే మనం అందరం. అంటే కృష్ణుడు కూడా మనలాంటి వాడే కాకపోతే ఆయనకు ఆత్మజ్ఞానము ఉంది. మనకు లేదు. ఇక్కడ మనం అందరం అంటే కృష్ణుని శరీరము, నా శరీరము, నీ శరీరము అని కాదు. శరీరములో ఉండే ఆత్మస్వరూపము. అది ఒకటే. శరీరాలు వేరు. అందరిలో ఉన్న ఆత్మ ఒకటే. ఒకే ముద్దగా ఉన్న బంగారంలో నుండి ఎన్నో ఆభరణాలు తయారవుతాయి. మరలా ఆ ఆభరణాలు అన్నీ కరిగిస్తే, వాటిలోని మకిల పోయి స్వచ్ఛమైన బంగారం ముద్ద అవుతుంది. పరమాత్మ అన్నీ జీవరాసులలో ఆత్మస్వరూపుడుగా ఉన్నాడు. ఆ ఆత్మ ప్రాపంచిక విషయములలో తగులుకొని జీవాత్మగా మారుతుంది. వాసనలు మూటగట్టుకుంటుంది. జనన మరణ చక్రంలో తిరుగుతూ ఉంటుంది. ఆ వాసనలు పోగానే, అంటే బంగారములో ఉన్న మకిల పోగానే స్వచ్ఛమైన బంగారంగా మారి ముద్ద అవుతుంది. బంగారము అగ్నిలో వేస్తే శుద్ధిలవుతుంది. జీవాత్మ ఆత్మజ్ఞానము అనే అగ్నిలో కాలిస్తే పరిశుద్ధ ఆత్మఅవుతుంది. పరమాత్మలో లీనం అవుతుంది. కాబట్టి బంగారం ఎల్లప్పుడూ ఉంటుంది. ఆభరణాలు మారుతూ ఉంటాయి. మట్టి ఒక్కటే. రకరకాల కుండలు తయారవుతుంటాయి. అలాగే పరమాత్మ వక్కడే. శరీరాలు మారుతూ ఉంటాయి.

1. ఆత్మ నిత్యము 2. ఆత్మ అందరిలో ఉంది. 3. ఆత్మ కు నాశనము లేదు.
4. ఆత్మ దేహము కాదు. 5. దేహము నశిస్తుంది కానీ ఆత్మ కాదు.

ఈ ముఖ్యసూత్రాలు మొట్ట మొదటగా వివరించాడు పరమాత్మ ఈ సూత్రాలను అవగాహన చేసుకుంటే జీవుడికి దు:ఖము అనేది ఉండదు. తన మరణము గురించి గానీ, ఎదుటి వారి మరణము గురించి గానీ బాధపడడు. శోకించడు. ప్రస్తుతము అర్జునుడు చేస్తున్న పని అదే. ఈ సూత్రము తనకే కాదు అర్జునుడికే కాదు అందరికీ వర్తిస్తుంది అని చెప్పాడు కృష్ణుడు. ఈ మొదటి పాఠంలోనే మనకు ఆత్మజ్ఞానము గురించి అవగాహన కల్పించాడు పరమాత్మ.

ఆత్మ సత్యం. సత్యం అంటే ఎప్పటికీ మూడుకాలములలో మార్పులేకుండా ఉండేది. మార్పకు లోనయ్యేదికాదు. నేను, నీవు, అందరూ, లేను అనే స్తితి లో ఎప్పుడూ లేము. అందరం ఇదివరకు ఉన్నాము. ఇప్పుడు ఉంటున్నాము. ఇక ముందూ ఉంటాము. కేవలం ఈ శరీరాలు మాత్రమే మారుతుంటాయి. నీచేత చంపబడతారు అని నీవు అనుకుంటున్న ఈ రాజులందరూ ఇదివరకూ ఉన్నారు. ఇంక ముందూ ఉంటారు. ఆ మాటకొస్తే ఎల్లప్పుడూ ఉన్నారు, ఉంటారు.

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



భవిష్యత్తులో కూడా ఉంటారు. కాకపోతే ఆత్మస్వరూపంలో ఉంటారు. శరీరాలను దుస్తులు మార్చినట్టు మారుస్తుంటారు. అర్జునా! ఈ దేహం లేకుండా పోయినా నీవు నేను అందరం ఉంటాము. ఈ పేర్లు, రూపములు అన్నీ నిజం కాదు. కాబట్టి ఈ రోజు ఉండి రేపు ఉండని శరీరాల గురించి చింతించడం అవివేకము.

**దేహినోఽస్మిన్యథా దేహే కౌమారం యౌవనం జరా |**
**తథా దేహాంతరప్రాప్తిర్ధీరస్తత్ర న ముహ్యతి || 13 ||**

జీవునకు శరీరమునందు బాల్య, యౌవన, వార్ధక్యములను అవస్థలెట్లు కలుగుచున్నవో, అట్లే మరణానంతరము మఱియొక శరీరమును బొందుటయు జరుగుచున్నది. కావున ఈ విషయమై ధీరుడు ఎంతమాత్రమును మోహమును గాని, శోకమును గాని పొందడు.
దేహే అని చెప్పబడినందు వలన ఈ మార్పులన్నీ దేహానికే గాని ఆత్మకు కావని విశదమవుతోంది. జీవుడు బాల్యము పోయి యౌవనము వచ్చినప్పుడు దుఃఖించటల్లేదు. యౌవనము పోయి వార్ధక్యం వచ్చినప్పుడు దుఃఖించటల్లేదు. మరి మరణం సంప్రాప్తించి, మఱియొక శరీరాన్ని పొందినప్పుడు మాత్రం ఎందుకు దుఃఖించాలి? (కర్మరాహిత్యం పొందితే జీవునికి దేహాంతర ప్రాప్తి వుండదు.)

**మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః |**
**ఆగమాపాయినోఽనిత్యాస్తాంస్తితిక్షస్వ భారత || 14 ||**

అర్జునా! విషయేంద్రియ సంయోగము వలన శీతోష్ణములు, సుఖదుఃఖములు కలుగుచున్నవి. అవి ఉత్పత్తి వినాశశీలములు, అనిత్యములు. కనుక భారతా! వాటిని పట్టించుకొనకుండ సహింపుము.
ఈ జగత్తు మిథ్య అని తెలుసుకోలేని వారు బాహ్యపదార్థాల సంయోగం వల్ల ఇంద్రియాలకి కలిగే శీతోష్ణ, సుఖదుఃఖాది వికారాలను సత్యములుగా నమ్మి బాధలు పడుతున్నారు. ఇవన్నీ ప్రకృతికి సంబంధించినవి కనుక ఓర్చుకోవాలి. ఇంద్రియాలకు కలిగే సుఖం కేవలం సుఖం కాదు. దుఃఖంతో కలిసివున్నది. అందువల్ల సుఖము, దానిననుసరించి దుఃఖము కూడా కలుగుతూ వుంటాయి. అందువల్లనే పరమాత్మ సుఖదాః అనక సుఖదుఃఖదాః అని వర్ణించడం జరిగింది.
ఆగమాపాయినః = ఈ ప్రాపంచిక సుఖాలన్నీ శాశ్వతమైనవి కాదు. వస్తూ వుంటాయి, పోతూ వుంటాయి. అందువలన వాటిమీద మోహము, ఆసక్తి కలిగి వుండకూడదు. ఈ శ్లోకంలో కౌంతేయ!, భారత! అని అర్జునుని సంబోధించడం జరిగింది.



మాతృవంశము వలన, పితృవంశము వలన పరిశుద్ధమైన వాడే విద్యాధికారి అని దీని అర్థం.

**యం హి న వ్యథయంత్యేతే పురుషం పురుషర్షభ |**
**సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే || 15 ||**

ఏ వ్యక్తిని అయితే బయట ప్రపంచంలో ఉన్న ఆకర్షణలు, వాటి వలన కలిగే సుఖ దుఃఖములు ఎటువంటి బాధను కలిగించవో, ఎవరైతే సుఖము దుఃఖము పట్ల సమభావము కలిగి ఉంటాడో, అటువంటి ధీరుడికి అమృతత్వము లభిస్తుంది. బయట ప్రపంచంలో లభించే విషయముల వలనా, రకరకాలుగా మోపింపజేసే వివిధములైన వస్తువుల వలనా, అవి కావాలి, వాటిని అనుభవించాలి అనే కోరికలు పుడతాయి. ఆ కోరికలు తీరితే సుఖం కలుగుతుంది. తీరకపోతే దు:ఖం కలుగుతుంది. ఇది సహజము. ధీరుడు అంటే బలము, పరాక్రమము కలవాడు అనే కాదు. పాపంచిక చిషయములరకు, విషయమల సుఖాలకు.

కామకోరికలకు చలించని వాడు. వాటి వైపు ఆకర్షింపబడని వాడు. ప్రాపంచిక విషయముల వెంట పరుగెత్తని వాడు. వాడే నిజమైన ధీరుడు అటువంటి వాడికి కోరిక తీరినందువలన సుఖము లేదు కోరిక తీరసందువలన దుఃఖము లేదు. సుఖ దుఃఖములను నమావంగా చూడగలడు. సుఖ దు:ఖములు మనో వికారములు అనీ, అవి ఒకదాని వెంట ఒకటి వస్తూ పోతూ ఉంటాయనీ, వాటి కోసం పొంగి పోవడం, కుంగి పోవడం అవివేకమనీ తెలిసిన వాడు అటువంటి ధీరులు మోక్షము పొందడానికి అర్హులు.

ఈ శ్లోకంలో ఒక జాతిని కానీ, ఒక వర్ణముగానీ, ఒకమతము కానీ అనలేదు. అందరూ మోక్షానికి అర్హులే. కాకపోతే వారు సుఖ దుః:ఖములను సమానంగే చూడగలిగే ధీరత్వము కలిగి ఉండాలి. ప్రకృతి లక్షణాలకు అనుగుణంగా తనను తాను మార్చుకోగలిగిన ధీరత్వము కలిగి ఉండాలి. దేనికీ భయపడకూడదు, బాధపడకూడదు. సుఖము వచ్చినా దు:ఖము వచ్చినా సమంగా అనుభవించగలిగిన ఓర్పు, నేర్పు కలిగి ఉండాలి. అటువంటి వాడు మోక్షమునకు అర్హుడు. ఈ శ్లోరంలో అమృతత్వము అనే పదం వాడారు. అమృతము అంటే మృతము లేనిది. చావు లేనిది. అంతము లేనిది, నాశము లేనిది. మర్పుచెందనిది. అని అర్థము. శరీరానికి పై చెప్పిన లక్షణాలు అన్నీ ఉన్నాయి. కాబట్టి సుఖదు:ఖాలు సమానంగా భావించే ధీరుడికి శరీరం ధరించే అవసరం ఉండదు. అంటే ఈ జనన మరణ చక్రం నుండి విముక్తి పొందుతాడు. పరమాత్మలో లీనం అపుతాడు. అదే మోక్షము.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః |
ఉభయోరపి దృష్టోఽంతస్త్వనయోస్తత్త్వదర్శిభిః || 16 ||

అనిత్యమైన దానికి ఉనికియే లేదు. సత్తు అనుదానికి లేమి లేదు. ఈ విధముగ ఈ రెండింటియొక్క వాస్తవరూపములను తత్త్వజ్ఞానియైనవాడే గ్రహించును.

ఉన్న ఆత్మను లేదనుకోవడం వలన (కనపడని పరమాత్మ మిథ్య అనుకోవడం వలన) సంతోషానికి దూరమవుతున్నారు. అలాగే మిథ్య అయిన జగత్తు ఉన్నదనుకోవడం వలన (భౌతికంగా గోచరమవుతున్న దానినే సత్యము, శాశ్వతము అనుకోవడం వలన) దుఃఖం కలుగుతున్నది. (బ్రహ్మ సత్యం, జగన్మిథ్య)

కనబడేది లేదనుకోవాలా? కనబడనిదానిని ఉన్నదనుకోవాలా? విచిత్రంగా వున్నది కదూ? అవును. ఇందులోని నిజాన్ని తత్త్వాన్ని దర్శించిన వారే గ్రహించగలరు.

ఒకనికి కల వచ్చింది. ఆ కలలో అతడు కొండ మీద నుంచి ముళ్ళకంపలో పడిపోయాడు. ఒళ్ళంతా ముళ్ళు గుచ్చుకుని రక్తం కారుతోంది. బాగా నెప్పి పెడుతోంది. వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. ఇంతలో అతడి భార్య అతడిని మేల్కొలిపింది. 'ఏమండీ! ఏదో పలవరిస్తున్నారేమిటీ?' అని అడిగింది. అతడు కళ్ళు తెరిచి చూసాడు. జాగ్రదవస్థలోనికి వచ్చాడు. అతడికి ముళ్ళేమీ గుచ్చుకోలేదు. రక్తం రావటల్లేదు. బాధగా లేదు. 'ఇదేమిటి? ఇదంతా కలా?' అని ఆశ్చర్యపోయాడు. ఇప్పుడు ఏది నిజమనుకోవాలి? ఏది మిథ్య అనుకోవాలి? నిద్రలో వుండగా అతడు కొండ మీదనుంచి నిజంగానే పడిపోయాడే! ముళ్ళు గుచ్చుకున్నాయే, రక్తం వచ్చిందే? బాధననుభవించినాడే? క్షణం క్రితం అనుభవించిన ఆ బాధంతా మేల్కోగానే ఎలా మాయమయి పోయింది? లేదు, లేదు, నేను నిజంగానే బాధను అనుభవించాను అని అతడు వాదిస్తే అతడు తత్త్వవాది అవుతాడు. ఓహో! ఇదంతా భ్రమే సుమా? ఇదంతా మిథ్య సుమా అని తెలుసుకొన్నవాడు తత్త్వదర్శి అవుతాడు. కాలక్రమాన నశించేవాటి గురించి బాధనొందేవాడు తత్త్వవాది. శోకింపదగని వాని గురించి శోకింపగూడదు అని తెలుసుకున్నవాడు తత్త్వదర్శి. అందువల్లనే భౌతికంగా కలిగే సుఖదుఃఖాలను, శీతోష్ణాలను సమభావంతో, సహనంతో భరించాలి అని పరమాత్మ బోధిస్తున్నాడు.

'వస్తా వట్టిదే పోతా వట్టిదే, ఆశ ఎందుకంటా? చేసిన కర్మము చెడని పదార్థము చేరును నీ వెంట!'

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



**అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ |**
**వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి || 17 ||**

ఓ అర్జునా! ఈ సమస్త ప్రపంచమున్ను ఏ పరమాత్మ చేత వ్యాపింపబడి యున్నదో, అది నాశరహితమై యున్నదని యెఱుంగుము. అవ్యయమగు అట్టి ఆత్మకు వినాశము నెవడును కలుగజేయ జాలడు.
సర్వజీవులు ఆత్మస్వరూపాలే అని తెలుసుకోవాలి. వాని యెడల ప్రేమ, దయ, కరుణ కలిగి వుండాలి. ఏ సమయంలోను పాపచింతన కలిగియుండ రాదు.
సర్వవ్యాపియైన ఆత్మయే మనలోను వున్నది. దానిని ఎవరూ నాశనము చేయలేరు.

**అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః |**
**అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత || 18 ||**

ఈ శరీరాలు అన్నీ నశించి పోయేవే. కాని ఆత్మ మాత్రము నాశనము కాదు. ఎందుకంటే ఆత్మ అవినాశి, అప్రమేయము, నిత్యము. ఈ వివయం తెలుసుకొని నువ్వు యుద్ధం చెయ్యి

ఈ శ్లోకంలో కృష్ణుడు ఆత్మస్వరూపమును గురించి చెబుతున్నాడు. పరమాత్మ అంశయే ఆత్మ. ఇది అన్ని జీవరాసులలో వ్యాపించి ఉంటుంది. పరమాత్మ మాదిరి ఆత్మ కూడా నాశము లేనిది. నిత్యము, నాశరహితము. కాని ఏ దేహములో ఈ ఆత్మ ఉంటుందో ఆ దేహము అనిత్యను, నాశనమవుతుంది, దేహను నశించినా ఆత్మ నతించదు. కాలట్టి నరించే దేహము గురించి శోకించడం తగదు. భీష్మ,ద్రోణ, అశ్వత్థామల యొక్క, బంధుమితులయొక్క దేహములు నశించినా వారిలోని ఆత్మ నాశనము కాదు. అశాశ్వతములైన దేహముల గురించి శోకించకుండా యుద్ధము చెయ్యి అని అన్నాడు కృష్ణుడు.

ఈ శ్లోకంలో అన్తవన్త ఇమే దేహా అని అన్నాడు. అంటే ఈ దేహములు అంతము కలిగినవి, నాశనము కలవిగా చెపబడ్డాయి. ఆ సంగతి మనకందరికీ తెలుసు. మన దేహములకు ఒక కాల పరిమితి ఉంటుంది. ఉదాహరణకు నూరేళ్లు. ఇంకా కొంత స్పేస్ ఆక్రమించుకుంటుంది. పాడవు 2, వెడల్పు 2, ఎత్తు 6 మొత్తం 24 ఘనపు అడుగులు. ఈ ప్రకారంగా టైమ్ ఎండ్ స్టేస్ కు పరిమితమైనది నాశము కాక తప్పదు. పుట్టినది చావక తప్పదు. అలాగే కంపోజ్ అయినది డికంపోట్ అవక తప్పదు. ఇది సత్యం అని తెలిసికూడా దీనిని అంగీకరించడానికి మన మనను ఒప్పుకోదు. మన కళ్లముందే మన తండ్రులు, తాతలు చనిపోయారు. వాళ్లను దహనం చేయడం మనం చూచాము. ఈ నిజం మనం కళ్లారాచూస్తున్నా మనం మాత్రం

అమరనాధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



కలకాలం బతకాలనీ భోగాలు అనుభవించాలనీ అనుకుంటాము ఎన్నో అకృత్యాలు చేస్తుంటాము. అదే అజ్ఞానము. ఈ దేహము నేను కాదు. నేను వేరు దేహము వేరు అని తెలుసుకోవడమే జ్ఞానము. ఈ విషయంలో పండితులు జ్ఞానులు ఏమి చెబుతున్నారంటే, ఆత్మ శాశ్వతము, నాశము లేనిది, అవ్యక్తము. కానీ ఈ ఆత్మ ఏ శరీరంలో ఉంటుంతో ఆ శరీరము మారపుచేందుతుంది, నాశనము అవుతుంది. కాబట్టి ఓ అర్జునా! మితాతలు, తండ్రులు, గురువులు అంతా ఆత్మస్వరూపులే, వారి శరీరములు పోయినా, ఆత్మస్వరూపులుగా ఉంటారు, ఈ విషయం తెలుసుకొని, లేచి యుద్ధం చెయ్యి, నీ కర్తవ్యం నెరవేర్చు అని అన్నాడు కృష్ణుడు.

య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్ |
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే || 19 ||

ఎవడు ఈ ఆత్మను చంపువానినిగ తలచునో, లేక ఎవడు చంపబడువానినిగ భావించునో, వారిరువురును వాస్తవము తెలిసిన వారు కారు.యథార్థమునకు ఈ యాత్మ దేనిని చంపుట లేదు, దేనిచేతను చంపబడుట లేదు.

ఆత్మ చంపువాడు కాదు అని చెప్పుట వలన కర్తృత్వాదులాత్మకు లేవని తెలియుచున్నది. ఆత్మ చేయువాడు కాని, చేయించువాడు కాని కాదు. కర్తృత్వాదులు బుద్ధికే గాని, బుద్ధికి సాక్షియగు ఆత్మకు గావు. ఆత్మకు కర్తృత్వమాపాదించుట వెఱ్ఱితనము. ఆత్మ చంపబడువాడు కాదు. ఆత్మ శాశ్వతుడు, నిర్వికారుడు. మరణము దేహమునకే గాని ఆత్మకు కాదు. ఆత్మ దేహసాక్షియై, నిత్యనిరంజనుడై వెలుగొందుచుండును.

న జాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః |
అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే || 20 ||

ఈ ఆత్మ ఎప్పుడును పుట్టుట లేదు, చచ్చుటనూ లేదు. ఇదివఱకు లేకపోయినది కాదు. ఇప్పుడు క్రొత్తగా వచ్చినది కాదు. ఇతడు జనన మరణములు లేనివాడు. శాశ్వతుడు, అనాదిగా నిలచియున్నవాడు. దేహము నశించినను ఇతడు నశించుట లేదు. మానవుడు ఎప్పుడైతే నశించిపోయే ఈ దేహాన్ని నేను కాదు, దీనికి వేఱుగా వున్న ఆత్మను నేను అన్న నిజాన్ని గ్రహించి తత్త్వదర్శి కాగలడో అప్పుడు అతడికి ధైర్యము, ఆనందము కలుగుతాయి. మరణభయాన్ని పొందడు.

జాయతే, అస్తి, వర్ధతే, పరిణమతే, అపక్షీయతే, నశ్యతి - ఈ షడ్భావ వికారాలు లేనిది ఆత్మ.

అమరనథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



**సంజయ ఉవాచ :**

వేదావినాశినం నిత్యం య ఏనమజమవ్యయమ్ |
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హంతి కమ్ || 21 ||

ఓ అర్జునా! ఈ యాత్మ నెవడు జననమరణములు లేనివానిగను, నాశరహితునిగను, నిత్యునిగను ఎఱుంగునో, అట్టివాడెట్లు ఒకనిని చంపించగలడు, చంపగలడు? భగవద్గీతలో పరమాత్మ గీతలో మాటిమాటికీ 'అహంకారవిమూఢాత్మా కర్తాహమితి మన్యతే' - అవిద్వాంసుడు నేను కర్తనని తలచుననియు, తత్త్వవేత్త 'నేను కర్తను కానని తలచుననియు, ఎవడు విరక్తుడో అట్టివాడు 'సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే సుఖం వశీ' సర్వకర్మలను మనస్సుచే త్యజించి సుఖముగ నుండునని చెప్పినాడు.

(చంపేదెవరు, సమసేదెవరు, సర్వము నీవే కదా?)

వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి |
తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ || 22 ||

మానవుడు ఏ విధముగా నైతే చిరిగిపోయిన పాత వస్త్రాలను విడచిపెట్టి కొత్త వస్త్రాలను ధరిస్తాడో, అదే విధంగా ఆత్మ పాత శరీరాలను వదలి కొత్త శరీరాలను ధరిస్తూవుంటుంది.

శరీరాణి అని బహువచన ప్రయోగం జరిగింది. (శరీరములను). జ్ఞానాగ్ని వలన కర్మసంచయం దగ్ధం కాకపోతే జీవునికి అనేక జన్మలు ఎత్తవలసి వుంటుంది. చిరిగిపోయిన వస్త్రాలను వదిలిపెట్టి అన్నారు. అంటే వార్ధక్యం వలన శిథిలమైన శరీరాలను అని కాదు. అందరూ వార్ధక్యం వచ్చిన తరువాతనే మరణించటల్లేదు కదా? బాల్యంలోను, యౌవనదశలోను కూడా తనువు చాలిస్తున్నారే?

ఇది వరకు మనం అనుకున్నట్టు ఈ శరీరం పంచభూతముల కలయికతో ఏర్పడింది. కొన్నాళ్లకు ఈ శరీరం ముసలదయిపోతుంది. దేహి ఆ దేహములో ఉండటానికి ఇష్టపడడు. అందుకని ఆ దేహమును వదిలిపెట్టి మరొక దేహములో ప్రవేశిస్తాడు. మన సంస్కృతిలో ఏమీ తెలియని వాడికి కూడా దేహము వేరు, లోపల ఉండే ఆత్మస్వరూపము వేరు అని తెలుసు. వచ్చినచిక్కల్లా దానిని ఆచరించం మరలా మోహంలో పడిపోతుంటాము. ఇంకొక విషయం ఈ దేహం లో నుండి జీవుడు బయటకు వెళ్లడానికి ఇష్టపడడు. చాలా యాతనపడతాడు. కాని బలవంతంగా బయటకు వెళతాడు. ఇంకా ఆ దేహాన్ని అంటిపెట్టుకొని దాని వెంటనే వెళతాడు. అంత్యక్రియలు జరిగేటప్పుడు అక్కడే ఉంటాడు. ఈ విషయాన్ని ఊహించిన మన ఋషులు ఒక కార్యక్రమం పెట్టారు. ఒకవేళ జీవుడు మరలా పొరపాటున తన

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



శరీరంలో దూరుతాడేమో అని దింపుడు కళ్లం అని మూడు సార్లు దింపుతారు. తరువాత అంత్యక్రియలప్పడు ఒక కుండలో నీరు పోసి దానిని తీసుకొని శరీరం చుట్టు తిరుగుతాడు. దానికి మూడు రంధ్రాలు చేస్తారు. తుదకు వెనక్కు విసిరేసి పగల గొడతాడు. దీని అర్థం ఏమిటంటే శరీరంలో నుండి బయటకు వచ్చిన జీవుడు ఆంతకాలం అంటిపెట్టుకున్న శరీరాన్ని వదలలేక అక్కడే తిరుగుతుంటాడు. ఈ చర్మ ద్వారా, బాబూ ఈ శరీరం ఒక కుండలాంటిది, అందులో ఉన్న నీరు ప్రాణాలు, అవి కుండలో నీరు మాదిరి చిల్లుల గుండా బయటకు వెళ్లిపోయాయి. కుండ పగిలిపోయింది. ఇంకదీనిని కాలుస్తాము. ఇంక ఈ శరీరం ఉండదు. నీవు వెళ్లిపో అని జీవాత్మకు మనం ఇచ్చే సంకేతము. ఇంకా కర్మ కాండ ఉందనుకోండి అది ప్రస్తుతం అనవసరం.

కాణట్టి మృత్యపు అంటే కేవలం దుస్తులు మార్చడం లాంటిదని అనుకోవాలి. దాని గురించి భయవడకూడదు. స్వేచ్ఛగా ప్రాణాలు వదలగలిగి ఉండాలి. విభూతి ముఖాన ధరించేకారణం ఇదే. విభూతి అంటే ఈశ్వరుడు ధరించే శ్మశాన బూడిద. తుదకు శరీరం బూడిద కావాల్సిందే ఈ శరీరం గురించి ఆవేదన చెందవద్దు అనే సంకేతం మనకు అనునిత్యం ఇస్తుంది విభుతి ధారణ (విభుతి అంటే ఐశ్వర్యం, పకృష్ణమైనది అని కుండా అర్థం.)

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః |
న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః || 23 ||

ఈ ఆత్మను శస్త్రములు ఛేదింపజాలవు. అగ్ని దహింపజాలదు. నీరు తడుపజాలదు. వాయువు ఆరిపోవునట్లు చేయజాలదు.

జీవునకు శరీరము, మనస్సు, ఆత్మ అను మూడు కలవు. వీనిలో ఒకదానికంటె మఱియొకటి అతిసూక్ష్మముగ నుండును. స్థూలపంచభూతములు (శస్త్ర జలాదులు) స్థూలమగు శరీరమునే బాధింపగలవు గాని సూక్ష్మమగు మనస్సును గాదు. అట్టిచో అతిసూక్ష్మమగు ఆత్మనెట్లు అవి బాధింపగలవు? అవయవములు గల వస్తువులనే శస్త్రములు ఛేదింపగలవు, అగ్ని దహింపగలదు, నీరు తడుపగలదు, వాయువు శోషింపగలదు. కాని అవయవములు లేని ఆత్మను ఏమియు జేయజాలవు. జరారోగాదులు, భౌతిక దైవికోపద్రవములు శరీరసంబంధములే కాని ఆత్మకు సంబంధించినవి కావు.

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవ చ |
నిత్యః సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః || 24 ||

ఈ ఆత్మ ఛేదించుటకును, దహించుటకును, తడుపుటకును, శోషింపజేయుటకును సాధ్యము కానిది. ఇది నిత్యము, సర్వవ్యాపి, చలింపనిది, స్థాణువు, సనాతనము. పంచభూతములు పాంచభౌతికమైన వస్తువునే బాధింపగలవు. ఆత్మ పంచభూతాత్మకము కాదు. కనుక ఆత్మపై వాని ప్రభావముండదు. 'నిత్యః - ఆత్మ కాలాతీతమైనది. సర్వగతః - దేశాతీతమైనది.

అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే |
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి || 25 ||

ఈ ఆత్మ ఇంద్రియములకు గోచరింపదు. మనస్సునకు అందదు. వికారములు లేనిది. దీనిని గురించి నీవు ఈ విధముగా తెలిసికొనుము. కనుక ఓ అర్జునా! నీవు దీనికై శోకించుట తగదు.

అత్మను గురించి బోధించడంలో ఇది చివరి శ్లోకం. కృష్ణుడు ఆత్మ తత్వమును గురించి అర్జునుడితో ఇలా అంటున్నాడు. అవ్యక్తము అంటే వ్యక్తము కానిది కనిపించనిది. కళ్లకు కనిపించదు. చెవులకు వినిపించదు. ఇంకా ఆత్మను గురించి మనసుతో ఆలోచించి తెలుసుకోలేము. ఆలోచించడం అనేపనిచి మనం మనసు బుద్ధి తోనే చేస్తాము. ఏదైనా ఒక విషయం గురించి తెలిస్తే దాని గురించి ఆలోచిస్తాము. అసలు ఆత్మ కనపడదు వినపడదు, తాక బడదు. అటువంటి దానిని గురించి ఏమి ఆలోచిస్తాము. కాబట్టి ఆలోచనలకు కూడా అందనిది ఆత్మ. ఇవి ఆత్మ లక్షణములు. శాశ్వతము, కనపడని ఆత్మగురించి, అశాశ్వతమైన కనపడే ఈ శరీరం గురించి శోకించడం వ్యర్థము. నువ్వు ఏమి చెప్పావు. నువ్వు నా శిష్యుడివి అని అన్నావు. అందుకే ఇంతదూరం చెబుతున్నాను నా మటవిని, ఈ అనవసరమైన శోకం మాని లేచి యుద్ధం చెయ్యి అని బోధించాడు కృష్ణుడు.

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ |
తథాపి త్వం మహాబాహో నైవం శోచితుమర్హసి || 26 ||

అర్జునా! నీకు నా మాట మీద నమ్మకం లేకపోతే, ఆత్మకు కూడా పుట్టుక, చావు ఉంటాయని నీవు నమ్ముతుంటే, ఆవిధంగా కూడా నీవు ఈ విధంగా ఏడవడానికి వీలు లేదు. నీవు అనుకుంటున్నట్టు ఈ శరీరమే ప్రధానము అనేది నిజమైతే కూడా నీవు శోకించడానికి అర్హుడవు కావు.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఈ శ్లోకంలో కృష్ణుడు ఒక ఊహాజనితమైన వాదన వినిపిస్తున్నాడు. ఒక వేళ ఇలా జరిగింది అని అనుకుంటే కూడా అది సరికాదు అని చెప్పడం అలాగే కృష్ణుడు కూడా అర్జునుడిని ఊహించమంటున్నాడు. ఎందుకంటే హిందూధర్మంలో అసలు విషయం అన్నికోణాల నుండి చెబుతారు. నమ్మడం నమ్మకపోవడం నీ ఇష్టం. ఇది నువ్వు నమ్మాలి అని ఖచ్చితంగా చెప్పదు. అందుకని కృష్ణుడు ఇన్ని విధాల అర్జునుడిని కన్విన్స్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడు .

కృష్ణుడు చెప్పినట్టు ఆత్మ నిత్యం సత్యం అవ్యక్తం అచింత్యం అవికారం, అని మనం నమ్మడంలేదనుకో. ఏం ఇబ్బంది లేదు. చాలా మంది దేవుడు ఉన్నాడని నమ్మరు. ఇంకా వేదములను నమ్మరు. వేదాంతం అంతా చెత్త అనేవాళ్లు ఉన్నారు. చార్వాకుడు ఒక మతాన్ని కనిపెట్టాడు. చార్వాకమతం. ఆత్మ కనిపించదు కాబట్టి ఆత్మ లేదు. దేవుడు కనిపించడు కాబట్టి దేవుడు లేడు. శరీరం కనిపిస్తుంది కాబట్టి శరీరం మాత్రనమే ఉంది. అని అంటారు చార్వాకులు. కాబట్టి కృష్ణుడు అంటున్నాడు "అర్జునా! నీవు శరీరమే అత్మ అనుకున్నప్పటికీ, ఆత్మ కూడా శరీరంతో పాటు పుడుతూ చస్తూ ఉంటుంది అని నీవు అనుకుంటే కూడా, నీవు ఈ విధంగా శోకించడానికి అర్హుడవు కావు నీవు యుద్ధం చెయ్యల్సిందే. తప్పదు." అని అన్నాడు. దానికి కారణం తరువాతి శ్లోకంలో వివరిస్తున్నాడు.

**జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ |**
**తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి || 27 ||**

అర్జునా నేను చెప్పిన ఆత్మజ్ఞానమును పక్కన పెట్టి భౌతికంగా ఆలోచించినా, నీవు నీ బుద్ధితో ఆలోచించినా, నీకు ఒక విషయం మనసులో తట్టి ఉండాలి. అదేమిటంటే. పుట్టిన ప్రతివాడూ చావడం తప్పదు కదా. నీవు చూస్తూనే ఉన్నావు కదా. పుట్టిన ప్రతి జీవి మరణించక తప్పదు అలాగే మరణించిన ప్రతిజీవి మరలా పుట్టక తప్పదు. అది పక్రుతి సహజం దీనిని ఎవరూ తప్పించలేరు. మార్చడానికి సాధ్యముకాని ప్రకృతి స్వభావమును మార్చడం ఎవరితరమూ కాదు. కాబట్టి వీళ్లంతా ఇప్పుడు యుద్ధంలో మరణించినా మరలా పుడతారు. పుట్టినప్పుడు సంతోషించాలి గానీ, వీరి గురించి శోకించడం వ్యర్ణం.

ఇకా వివరగా చెబుతున్నాడు కృష్ణుడు, ఈ శరీరంతో పుట్టినవాడు శాశ్వతంగా ఈ భూమి మీద ఉండడు కదా! అలా ఉండగలిగితే నీ తండ్రి పాండురాజు, నీ తాత విచిత్రవీర్యుడు, ముత్తాత శంతనుడు కూడా ఉండాలి. కాని వారు ఎవరూ లేరు కదా. అందుకని పుట్టిన ప్రతి వాడూ చావక తప్పదు.

అమరనధ్ అమర

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



మరణించిన వారికి మరలా పుట్టడం తప్పదు. మరణించిన వాడు అటే పాతే, పుట్టే వాళ్లు ఎలా పుడుతున్నారు. కాబట్టి చావడం, పుట్టడం, మరలాచావడం ప్రకృతి సహజం. దీనిని ఎవరూ మార్చలేరు. నివారించలేరు. నివారించలేని మరణాల గురించి నీవు శోకించడం తగదు కదా!

ఈ భీష్ముడు, దోణుడు, కృపుడు నీవు చంపకపోయినా, చావక తప్పదు. కాకపోతే ఇంట్లో ముసలితనంతో మరణించే బదులు యుద్ధంలో అనాయాసంగా మరణిస్తున్నారు. అంతే. మరణం తవ్వనప్పుడు, తప్పించుకోలేని మరణం కోసం చింతించడం, శోకించడం అవివేకము కదా!

ఈ విషయాన్ని మనకు అన్వయించుకుంటే పుట్టినవాడు చావక తప్పదు అన్న సూత్రాన్ని అందరికీ అన్వయిస్తాము కానీ మనకు మన భార్యాబిడ్డలకు, మనకు కావాల్సిన వాళ్లకు మాత్రం అన్వయించుకోము. అదే మాయ. ఇతరులను మాత్రం "వుట్టడం చావడం నహజం ఊరుకోండి ఏడవకండి. ఎల్లకాలం ఉంటాడా. కాలం తీరింది పోయాడు" అని ఓదారుస్తాము. ఇది ఈ నాటిది కాదు. మానవుడి పుట్టినప్పటి నుండి మొదలయింది. ఇదే మనకు యక్షప్రశ్నలలో కనపడుతుంది. యక్షుడు ధర్మరాజును ఒక ప్రశ్నవేసాడు. ఈ ప్రపంచంలో అత్యంత ఆశ్చర్యకరమైనది. ఏది అంటే ధర్మరాజు అంటాడు ప్రతిరోజూ తమ కళ్ల ఎదుట ఎంతో మంది చనిపోతున్నా, తాము మాత్రం శాశ్వతంగా ఉంటాము అని అనుకుంటూ ఉంటారు. అని. ఎందుకంటే ప్రతిమనిషీ తాను కలకాలం జీవించాలని అనుకుంటాడు అది అతని స్వభావము. దానికి విరుద్ధంగా మనిషి ఆలోచించలేడు, ప్రవర్తించలేడు.

కాబట్టి అర్జునా పుట్టిన ప్రతివాడూ చావక తప్పదు అది ప్రకృతి సహజం. అందుకిని ఈ భీష్ముడు ద్రోణుడు నీ చేతిలో మరణిస్తారు అని వారి కోసం శోకించడం అవివేకము. ఒకనాటికి నువ్వు నేను కూడా పొయ్యేవాళ్లమే! మనకు కూడా ఈ ధర్మం వర్తిస్తుంది

ఎవడికైనా ఒక ధర్మము, ఒక శాస్త్రము ఒకవిషయం అర్థం అయింది అంటే దాని అర్థం ఆ విషయాన్ని అందరి మాదిరి తనకూ అన్వయిస్తుంది అని అర్థం చేసుకున్న నాడే అతనికి పూర్తిగా అర్థం అయినట్టు. లేకపోతే అతడికి ఆ ధర్మం అర్థం కానట్టే. అర్థం అయినట్టు ఒక భ్రమలో ఉంటాడు. పుట్టడం చావడం ఎవరి చేతిలో లేదు. మానవుడు తన ఇష్టం వచ్చినట్లు, ఇష్టంవచ్చినవారి ఇంట్లో, ఇష్టం వచ్చిన రోజు పుట్టే అవకాశం లేదు. అలాగే ఇష్టం వచ్చిన మాదిరి, ఇష్టం వచ్చిన రోజున మరణించే అవకాశం లేదు. పుట్టడం చావడం మన చేతుల్లో లేదు కాబట్టి

అమరవర్ధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



జరిగినదానిని, జరుగుతున్నదానిని అంగీకలంచడమే మానవ లక్షణం ఇది తెలుసుకుంటే చాలు. కాని ఈ విషయాన్ని మనం అందరికీ చెబుతాము కానీ మనకు మాతరం అన్వయించుకోము. అదే మాయ .

కాబట్టి అర్జునా! నీవు చంపుతాను అన్నవాళ్లందరూ నీ చేతిలో మరణించినా మరలా పుడతారు. అది వాళ్ల ధర్మం. దానిని నీవు ఆపలేవు. మరలా పుట్టే వాళ్ల గురించి చింతించడం అవివేకము అని అన్నాడు కృష్ణుడు.

**అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత |**
**అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా || 28 ||**

ఓ అర్జునా! ఈ ప్రాణులన్నీ పుట్టక ముందు ఎవరికీ కనపడవు. మరణించిన తరువాత ఎవరకీ కనవడవు. శరీరంలో ఉన్నప్పుడు మాత్రమే కనవడతాయి. పుట్టుక, చావు ఈ మధ్యనే అదీ శరీరం ఉంది కాబట్టి శరీరాల ద్వారా మనంగరికళ్లకు కనపడుతున్నాయి. భీష్ముడు ద్రోణుడు వీళ్లను కూడా పుట్టక ముందు నువ్వు చూడలేదు. చనిపోయిన తరువాత చూడబోవు. ఇప్పటికే చీల్లు వృద్ధులు అయ్యారు. వీళ్లను రశిథిలమైన శరీరముల నుండి విముక్తి కలిగించకుండా, వీళ్లు మరణిస్తారే అని శోకించడం తెలివితక్కువ తనం కదా!

మనం ప్రతిరోజూ ఒక విషయం చూస్తుంటాము. లేబర్ రూములోకి గర్భవతిని తీసుకెళతారు. అక్కడ డాక్టర్ నర్సు ఉంటారు. మొత్తం ముగ్గురు. కాని కాసేపటికి కేర్ మనే కేక. నలుగురు బయటకు వస్తారు. అంటే ఆ నాలుగో జీవి అంతకు ముందు మన కళ్లకు కనపడ లేదు. ఇప్పుడు మనకళ్లకు కనపడింది. అలాగే శ్మశానానికి నలుగురు మోసే వాళ్లు ఒకడు కుండ పట్టుకొని ఒక శరీరాన్ని పాడెమీద తీసుకెళతారు.

అంటేమొత్తం ఆరుగురు. కాని తిరిగి అయిదుగురే వస్తారు. పాడెం మీదున్నవాడు రాడు. ఈ పాడె మీదున్న వాడు ఆంతకు ముందు కొన్ని సంవత్సరాల క్రితం ఒక రోజు ప్రసూతి గృహములో ప్రత్యక్షం అయిన వాడే అప్పుడు ప్రసూతి గృహములో ప్రత్యక్షం అయ్యాడు. ఇప్పడు శ్మశానంలో అంతర్ధానం అయ్యాడు. ఈ మధ్యలో తెల్లటి, నల్లటి చామన చాయతో, అందంగా లేక వికృతంగా, పొడుగ్గా పొట్టిగా, లావుగా, సన్నంగా, ఒక సుబ్బారావుగానో, వెంకట్రావుగానో, ఒక వ్యాపారవేత్తగానో, రాజకీయనాయకుడిగానో కొంతకాలం చలామణీ అయ్యాడు. తుదకు కనపడకుండా పోయాడు. అంతకు ముందు లేనిదీ, కొంతకాలం తరువాత ఉండనిది మధ్యలో మాత్రమే కనపడేది, దీనిని మిథ్య భ్రాంతి అని అనాలి. ఎలాగంటే మనం స్వప్నంలో

అమరనాథ్ అమర్

# భగవద్గీత

# రెండవ అధ్యాయము

## సాంఖ్యయోగము



ఎంతమందినో చూస్తుంటాము. కల ఉన్నంత సేపూ వాళ్లు ఉంటారు. మనం నిజం అని నమ్ముతాము. కల చెదిరిపోగానే వాళ్లు కనపడరు. కలలో కనపడ్డ వాళ్లు కలకు ముందులేరు, కల చెదిరిన తరువాత ఉండరు. అలాగే ఇంతకు ముందు లేని వాళ్లు, కొంత కాలం తరువాత ఉండని వాళ్లు కూడా కలలో కనపడ్డవాళ్ల మాదిరి భ్రాంతి కదా! కేవలం భ్రాంతి కొరకు ఏడవడం వృధా కదా! ఇదే విషయాన్ని కృష్ణుడు అర్జునుడికి చెప్పాడు.

ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన మాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః |
ఆశ్చర్యవచ్చైనమన్యః శృణోతి శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ || 29 ||

వేల సాధకులలో ఏ ఒకడో మాత్రమే ఈ ఆత్మను ఆశ్చర్యకరమైన దానినిగా చూచును. మరియొక మహాత్ముడు దీని తత్త్వమును ఆశ్చర్యకరముగా వర్ణించును. వేఱొక పురుషుడు దీనిని ఆశ్చర్యకరమైన దానినిగా వినును. అట్లు విన్నవారిలో ఎవరును ఈ యాత్మను గురించి తెలిసికొనలేరు. ఆత్మసాక్షాత్కారమన్నది అత్యంత దుస్సాధ్యం. సాధనచతుష్టయసంపత్తి బాగా కలిగిన వానికి మాత్రమే బ్రహ్మజ్ఞానం లభిస్తుంది. హృదయంలో రజస్తమో గుణాలు నశించాలి. సత్త్వగుణం మాత్రమే వుండాలి.
సాధనచతుష్టయము - 1. వివేకము. అహంకారం తొలగి, అజ్ఞానం నశించి, భ్రమలన్నీ తొలగినప్పుడు సాధకుడు వివేకవంతుడై సత్యమునకు, మిథ్యకు ఉన్న భేదమును తెలుసుకొన గలడు. వాస్తవానికి, భ్రమకు వున్న తేడాను గ్రహించగలడు.
2. వైరాగ్యము. వైరాగ్యం కలిగిన వానికే బ్రహ్మజ్ఞానం తెలుసుకునే అర్హత లభిస్తుంది.
3. షట్సంపత్తి. - 1. శమము = ఇంద్రియనిగ్రహము. 2.దమము = కర్మేంద్రియాలను, జ్ఞానేంద్రియాలను అదుపులో వుంచుకోవాలి. 3. ఉపరతి = అన్నింటి యందు సమదృష్టి కలిగి వుండాలి. 4. తితిక్ష = సుఖదుఃఖాలను సహనంతో భరించాలి.
5. శ్రద్ధ = గురువు యెడల, దైవం యెడల, తన మతము యెడల, వేదోపనిషత్తుల యెడల, తాను చేస్తున్న సాధన యెడల అమితమైన విశ్వాసము, నమ్మకము కలిగివుండాలి. 6. సమాధి = మనోనిగ్రహం కలిగివుండి యోగసమాధిలోనికి వెళ్ళగలగాలి.
4. ముముక్షత్వము = అహంకారం నశించాలి. అజ్ఞానతిమిరాలు తొలగిపోవాలి. భవబంధాల నుంచి విముక్తి పొందాలి. అప్పుడే మోక్షం లభిస్తుంది.

దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత |
తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి || 30 ||

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఆర్జునా! ప్రతి దేహములో ఆత్మ ఉంటుంది. దేహములో ఉండే ఆత్మ చంపడానికి వీలుకానిది. కాబట్టి నువ్వు ఎవరిని చంపడం లేదు. ఎవరూ చావడం లేదు. కాబట్టి నువ్వు ఎవరి గురించీ శోకించడానికి ఆర్హుడవు కావు .

అర్జునా! మరలా చెబుతున్నాను వినవయ్యా! కాస్త నా మాట చెవిలో వేసుకో! ఈ ఆత్మ ప్రతి దేహంలో ఉంటుందయ్యా! దేహాన్ని వధించవచ్చు కానీ, ఆత్మను వధించలేరు. కాబట్టి నీ తాత భీష్ముని గురించి కానీ, నీ గురువులు ద్రోణ, కృపాచార్యుల దురించి గానీ, నీసోదరుల గురించి గానీ, బంధుమిత్రుల గురించి గానీ, ఆమాటకొస్తే ఈ 18 అక్షౌహిణుల సైనికుల గురించిగానీ, నీవు శోకించనవసరం లేదు. ఎందుకంటే ఎవరి ఆత్మలూ చావవు. కేవలం శరీరాలు మాత్రమే నశిస్తాయి. ఈ ఆత్మలు మరలా శరీరాలు ధరిస్తాయి. శోకించడం నీ లక్షణం కాదు. నీవు అత్మస్వరుపుడవు. ఆనంద స్వరూపుడవు. శోకించడానికి నీకు అర్హత లేదు. కాబట్టి నీవు ఎవరికోసం దేని కోసం శోకించవద్దు. నీ కర్తవ్యమును, నీ క్షత్రియ ధర్మమును నీవు నిర్వర్తించు. అని బోధించాడు కృష్ణుడు.

స్వధర్మమపి చావేక్ష్య న వికమ్పితుమర్హసి |
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే || 31 ||

అంతేగాక స్వధర్మమును బట్టియు నీవు భయము నొందనక్కరలేదు. ఏలననగా క్షత్రియునకు ధర్మయుద్ధమునకు మించినట్టి శ్రేయస్కరమైన కర్తవ్యము మఱియొకటి ఏదియును లేదు.

అర్జునా! నీవు స్వధర్మాన్ని నిర్వర్తించబోతున్నావు. ధర్మయుద్ధమే చెయ్యబోతున్నావు. శ్రేయస్కరమైన కర్తవ్యాన్ని నిర్వర్తించబోతున్నావు. ఇంక సందేహించకు.

ధర్మము రెండు రకాలు సామాన్య ధర్మము, విశేష దర్మము. సామాన్య ధర్మము మానవులకు అందరికి ఒకటే. యూనివర్సల్. ఆడ, మగ, కుల, మత, జాతి, ప్రాతియ భేదం లేకుండా అందరికీ వర్తించేది సామాన్య ధర్మము. మనిషిగా పుట్టి, సమాజంలో జీవిస్తున్న ప్రతి వాడు సామాన్య ధర్మాన్ని పాటించాలి. ఈ సామాన్య ధర్మములను 10 గా విభజించారు. వాటిని యమ, నియమములు అని అంటారు. ఇవి ఏ దేశంలో ఉన్నా ఏకాలంలో ఉన్నా ప్రతి జీవి అనుసరించాలి. ఇవి కేవలం భారతీయులకు, హిందువులకు మాత్రమే అనుసరించనలసినవి కావు అందరూ ఆచరించవలసిన ధర్మములు. తరువాతది విశేష ధర్మము. అంటే వాడి వర్ణమును బట్టి చేసే పనిని బట్టి, ఉండే ప్రదేశాన్ని బట్టివాడి అర్హతను బట్టి, స్థితిని బట్టి, గుణమును బట్టి ఆచరించేది.

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అది ప్రతి మనిషికి వేరు వేరుగా ఉంటుంది. ఉదాహరణకు బ్రాహ్మణులు వేదములు శాస్త్రములు చదవాలి, అధ్యయనం చేయాలి, ఇతరుల చేత చదివిరచాలి. తాను చదివింది ఇతరులకు అర్ధం అయేటట్టు చెప్పాలి. అది బ్రాహ్మణుల ధర్మం. అంతే కాని యుద్ధం చేయడం, వ్యవసాయం చేయడం, వ్యాపారంచేయడం, ఉద్యోగం చేయడం బ్రాహ్మణ ధర్మం కాదు. అలాగే క్షత్రియులు రాజ్యపాలన చేయాలి, ప్రజలను కాపాడాలి. అవసరమైతే ధర్మయుద్ధం చేయాలి అంతే కానీ బాహ్మణ ధర్మంపాటించకూడదు. ఇదే విశేష ధర్మము. యమము, నియమము అనేవి పది ధర్మాలు. ఇది సామాన్య ధర్మాలు. అందరూ పాటించవలసినవి.

1. అహింస.. ఇతరులు నాకు ఏమి చేసే నా శరీరానికి, మనసుకు బాధ కలుగుతుందో అది నేను ఇతరుల వట్ల చేయకూడదు.
2. సత్యం..అంటే ఉన్నది ఉన్నట్టు చెప్పడం. పరమాత్మ ఒక్కడే సత్యం అని తెలుసుకోనడం
3. అస్తేయం.. ఒకరి వస్తువు తీసుకోకూడదు. తనకు ఉన్నదానితో తృప్తిపడటం.
4. బహ్మచర.. నిరంతరం ప్రవితమైన జీవితం గడపాలి. త్రికరణములు శుద్ధిగా ఉంచుకోవాలి.
5. అపరిగ్రహం ..ఎంత అవసరమో అంతే తీసుకోవడం.
6. శౌచం... శారీరక, మానసిక పరిశుభ్రత. పరిసరాల పరిశుభ్రతను పాటించడం, శరీరము మాదిరే మనసును కూడా ఎల్లప్పుడే నిర్మలంగా శుభ్రంగా ఉంచుకోవడం.
7. సంతోషము.. ఉన్నదానితో తృప్తిపడటం. అసూయ,ద్వేషము ఉండకూడదు.
8. తపస్సు - స్వీయ క్రమశిక్షణ. ప్రతి పనిని శ్రద్ధగా ఏకాగ్రతతో, నిష్కామబుద్ధితో, కర్తృత్వ భావన లేకుండా చేయడం.
9. స్వాధ్యాయము.... శాస్త్రములు చదవుతూఉండాలి. ఏదో ఒకటి చదవాలి.
10. ఈశ్వర ప్రణిధానము:... చేసే ప్రతి పనీ భగవంతుడికి సమర్పించుకోవాలి. తనను తాను పరమాత్మకు అర్పంచుకోవాలి. పరమాత్మకు శరణాగతుడు కావాలి.

విశేషధర్మములు. ఎవరి ధర్మం వారు చేయాలి.

ప్రతివాడికీ ఒక ధర్మం ఉంటుంది. అందరూ అన్ని పనులు చేస్తే ఏ పనీ కాదు. ఆ నాటికాలంలో వర్ణవ్యవస్థ ఉండేవి. దానికి ఒక ప్రత్యేకత ఉంది. దానికే స్వధర్మము వర్ణధర్మము అనిపేరు. నీకు కేటాయించిన ధర్మం నీవు చెయ్యాలి.

నీది క్షత్రియ ధర్మము. అదర్మం నుండి ప్రజలను రక్షించేవాడు క్షత్రియుడు. క్షత్రియుడు అహింస అంటే కుదరదు. సత్యం అయినా ప్రమాదం పరిస్థితులలో చెప్పకూడదు. హింసతో కూడినది అని నీ ధర్మము అయిన

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



యుద్ధం చేయకపోవడం తప్పు, నీవు క్షత్రియుడివి కాబట్టి నీ స్వధర్మం యుద్ధం కాబట్టి నీవుయుద్ధం చేయక తప్పదు. ఇది హింస కాదు. దీని వలన నీకు పాపం రాదు. ఇది ధర్మయుద్ధుల కాబట్టి ఇది నీకు శ్రేయస్కరమైన కార్యము.

**యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ |**
**సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధమీదృశమ్ || 32 ||**

ఓ అర్జునా! నీకో విషయం తెలుసా! ధర్మ రక్షణకోసం, సమాజం కోసం యుద్ధం చేసి, ఆ యుద్ధంలో ప్రాణులు అర్పించడం ఎంతో శ్రేయోగాయకము అటువంటి అనశాశము నీకు యాదృచ్ఛికంగా, అయాచితంగా అంటే నీవు కోరుకోకుండానే నీకు లభించింది. యుద్ధంలో మరణించడం అంటే స్వర్గద్వారములు తెరుచుకోవడమే. ధర్మయుద్ధంలో చావడం అందరికీ లభించేది కాదు. అది అద్నష్ట వంతులైన క్షత్రియులకే లభిస్తుంది. ఆ అదృష్టం ఇప్పుడు ఈ యుద్దంలో రూపలలో నీకు లభించింది. అసలు ధర్మ యుద్ధము అంటే స్వర్గమునకు తెరుపబడిన ద్వారం వంటిది. గెలిస్తే రాజ్యసుఖాలు, మరణిస్తే స్వర్లలోకసుఖాలు నీకు సిద్ధంగా ఉన్నాయి. అర్జునా! ధర్మం కొరకు చేయబడే యుద్ధంలో మరణిస్తే స్వర్గలోకం ద్వారాలు వాటంతట అవే తెరుచుకుంటాయి. యుద్ధంలో మరణించిన వారు సరాసరి స్వర్గనికి వెళతారు. ఎన్నోయజ్ఞాలు, యాగాలు, దానాలు,ధర్మాలు చేస్తే గానీ లభించని స్వర్గం యుద్ధంలో మరణించిన వారికి సునాయాసంగా ఏ ప్రయత్నం లేకుండానే లభిస్తుంది. యుద్ధంలో మరణించిన క్షత్రియులు ఎంతో అదృష్టవంతులు. యుద్ధమంటే స్వర్గానికి తెరిచిన ద్వారం వంటిది. నీవు యుద్ధం చేయడం మానేస్తే భీష్మద్రోణకృపాచార్యులు, నీ బంధుమిత్రులు ఈ సైనికులు స్వర్గసుఖాలు అనుభవించే అవకాశాన్ని జారవిడుచుకుంటారు. నీకోసం కాకపోయినా వాళ్ల కోసం అయినా నీవు యుద్ధం చేయాలి తప్పదు.

స్వధర్మం అనుసరిస్తూ ధర్మరక్షణ కొరకు యుద్ధంలో ప్రాణాలు అర్పంచడం క్షత్రియ దర్మం వాడికి స్వర్గంలోకాలు తెరిచిపెట్టి ఉంటాయి. నీవు చాలా అధృష్టవంతుడివి. ధర్మం కొరకు జరిగే యుద్ధంలో ప్రాణాలు అర్పించడం నీకు వచ్చిన గొప్ప అవకాశం. ఇటువంటి అవకాశం ఎంతో పుణ్యం చేసుకుంటేనే గానీ దొరకదు. నీకు స్వర్గం లభిస్తుంది అంటే నీ క్షత్రియ జీవితం సాఫల్యం చెందుతుంది. అనుకున్నది చేయడంలో ప్రతిమనిషికీ సంతోషం ఉంటుంది. అదే స్వర్ణం. ఈ యుద్ధం నీకు స్వర్గ ద్వారము తెరిచినట్టు కనిపిస్తూ ఉంది. యుద్ధం స్వర్గానికి ద్వారం లాంటిది.

అమరనాథ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అదీకాకుండా అపావృత స్వర్గ ద్వారము అంటే ఎల్లప్పుడూ తెరిచే ఉంటుంది. ఇటువంటి అవకాశం ఎంతోఅదృష్టం చేసిన క్షత్రుయుడికే దొరుకుతుంది. ఇటువంటి అవకాశం అపూరూపంగా లభిస్తుంది కాబట్టి ఈ అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకోకు అని కృష్ణుడు అర్జునుడికి బోధించాడు.

**అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి |**
**తతః స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి || 33 ||**

ఓ అర్జునా! ఇది ధర్మయుద్ధము. ధర్మరక్షణ కోసం చేయబడుతున్న యుధ్ధము. నీ స్వధర్మము యుద్ధం చేయడం. నీవు ఈ యుద్ధం చేయకపోతే, నీవు నీ స్వధర్మము నుండి పారిపోయినవాడవు అవుతావు. దాని వలన నీవు ఇప్పటి దాకా సంపాదించుకున్న కీర్తి అంతా పోయి, అంతులేని అపకీర్తి వస్తుంది. పైగా మహాపాపం చుట్టుకుంటుంది.

కృష్ణుడికి మానవుల గురించి బాగా తెలుసు. ఆయనే సృష్టికర్త కాబట్టి మన మనసు గురించి బుద్ధి గురించి బాగా తెలుసు. ఇంత చెప్పినా అర్జునుడు ఇంతా ఏదో సందేహం లేవదీసేటట్టు ఉన్నాడు. ఎలాగంటే "ధర్మయుద్ధం చేస్తే స్వర్గం వస్తుంది అన్నావు కదా. ఇందాకనే చెప్పాను. నాకు స్వర్గం వద్దు, త్రిలోకాధి పత్యము వద్దు అని అన్నాను కదా. ఇంకా ఈ స్వర్గం టాపిక్ ఎందుకు" అని అర్జునుడు అడిగే అవకాశం ఉంది. పైగా ఆర్జునుడు స్వర్గానికి నరకానికి భయపడేవాడుకాదు, పైగా నాకు స్వర్గం, స్వర్గం సుఖాలు వద్దు అవంటే నాకు ఇష్టం లేదు అని కుండబద్ధలు కొట్టినట్లు ఇదివరరే చెప్పాడు కాబట్టి ఇక్కడి నుండి భగవానుడు కొంచెం లౌకిక దృష్టితో అర్జునుడికి బోధ చేస్తున్నాడు. అంటే కొంత భయపెడుతున్నాడు. అందుకని స్వధర్మం ఆచరించక పోతే ఈ ధర్మ యుద్ధం చేయక పోతే, ధర్మం రక్షించకపోతే ఏం జరుగుతుందో కూడా వెంటనే చెప్పేసాడు.

శాస్త్రంలో రెండు రకాల దోషాలు చెప్పారు. అవేమిటంటే చెయ్యవలసిన దానిని చెయ్యకపోవడం, చేయకూడని పని చేయడం. ఈరెండూ పాపాలే. నీవు యుద్ధం చేయకపోతే చెయ్యవలసిన పని చేయని వాడివి అవుతావు. నీ స్వధర్మాన్నివదిలివేసిన వాడివి అవుతావు. అప్పుడు నీకుపాపం పస్తుంది. నువ్వు నరకానికి పావాల్సి పస్తుంది. నరకం అంటే సుఖంగా లేకపోవడం. అంటే నీ శేష జీవితం తీరని దు:ఖంతో గడపడం అని కూడా చెప్పవచ్చు. ఇప్పటి దాకా నీవు సంపాదించుకున్న కీర్తి పోతుంది. ఇప్పటి దాకా నిన్ను అత్తుత్తమ ధనుర్ధారి అంటున్నారు. విజయుడు అంటున్నారు. ఈ కీర్తి అంతా గంగలో కలుస్తుంది.

అమదినద్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



పిరికివాడు అనే అపకీర్తి మూటకట్టుకుంటావు. అని హెచ్చరిస్తున్నాడు కృష్ణుడు.

**అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్ |**
**సంభావితస్య చాకీర్తిర్మరణాదతిరిచ్యతే || 34 ||**

అర్జునా! నీకు ఇంకో విషయం తెలుసో లేదో. నీకు వచ్చిన అపకీర్తి గురించి, నీ పిరికితనం గురించి నీవు చనిపోయిన తరువాత కూడా, లోకంలో ఉన్న వారందరూ చాలా కాలం దాకా చిలవలు పలవలుగా కల్పించి చెప్పుకుంటారు. నీవంటి వీరుడు, పరాక్రమవంతుడు, అత్యుత్తమ ధనుర్ధరుడు, విజయుడు అని పేరుగాంచిన వాడు, ఈ పకారంగా ఆపకీర్తితో బాధపడటం కన్నా యుద్ధంలో చావడం మేలు కదా! ఆలోచించు.

అర్జునుడు తన మూర్ఖత్వం విడువడు అన్న ఉద్దేశ్యంతో కృష్ణుడు ఇలా అంటున్నాడు. అర్జునా! నీకు చెప్పాల్సింది అంతా చెప్పాను. నీవు యుద్ధం చేస్తే చెయ్యి లేకపోతే మానెయ్యి, కాని ఇకాక విషయం మాత్రం చెప్పక తప్పదు. నా శిష్యుడివి అన్నావు కాబట్టి చెబుతున్నాను. ఏంటటే...ఈ లోకంలో ఈ సమాజంలో నీకు ఉన్న పరువు, ప్రతిష్ఠ విరుడు, విజయుడు, విఖ్యాన ధనుర్ధగుడు అనే కీర్తి, పేరు, ప్రతిష్ట అన్నీ సర్వనాశనం అయిపోతాయి. లోకులంతా నిన్ను ఒట్టి పెరికివాడు అంటారు. నీ ఇష్టం ఆలోచించుకో అని హెచ్చరించాడు కృష్ణుడు.

అర్జునా నీవు యుద్ధానికి రాకపోతే బాధ లేదు. యుద్ధం చేస్తానని పగల్బాలు పలికి యుద్ధ రంగం దాకా వచ్చి ఇప్పుడు శత్రుసైన్యాన్ని చూచి భయపడి, పిరికితనంతో ప్రాణం మీద తీపితో పారి పోతే లోకులు నీ గురించి పిరికిపింద అనుకుంటారు. నీ పిరికితనం గురించి కథలు కథలుగా చెప్పుకుంటారు. ఉత్తమ క్షత్రియుడవైన నీకు ఇది ఎంతటి అప్రతిష్ట కలిగిస్తుందో ఆలోచించు. అంటూ కృష్ణుడు అర్జునుడి అహం మీద కొట్టాడు.

మనకు రెండు శరీరాలు ఉన్నాయి. ఒకటి భౌతిక కాయము అంటే పది ఇంద్రియములతో కూడిన శరీరము. రెలడవది కీర్తి కాయము. మనల సంవాదించుకున్నమంచి పేరు అనే శరీరము. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఈ భౌతిక కాయము మరణిస్తుంది. తప్పదు. కాని కీర్తి అనే శరీరానికి మరణం లేదు. ఆది ఆచంద్రార్యము అంటే సూర్యుడు చంద్రుడు ఉన్నంత వరకు నిలిచి ఉంటుంది. అందరూ అయన మంచి తనం గురించి గొప్పగా చెప్పుకుంటారు. చని పోయిన వారిని కీర్తిశేషులు అంటారు. కీర్తి మాత్రమే మిగిలిన వారు. ఆనాడు కానీ

అమరనాధ అమర

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఈ నాడు కానీ ప్రతి వాడూ తన కోసరం బతకడం లేదు. ఇతరుల కోసరం బతుకుతున్నాడు. పేరు పతిష్టల కోసం పాకులాడుతున్నాడు. చాలా మంది ఇతరులు మునగురించి ఏమనుకుంటారో అని మధన పడుతుంటారు. ఇతరుల దృష్టిలో మంచి వాడు అనిపించుకోవాలని తపన పడుతుంటాడు. అందుకే కృష్ణుడు అంటున్నాడు. అర్జునా! సాధారణంగా గొప్ప గొప్ప వనులు చేసిన వారికి ఈ శరీరం పోయినా వారి కీర్తి శరీరం కలకాలం నిలిచి ఉంటుంది. అలాగే నీ కీర్తి కలకాలం నిలిచి ఉండాలంటే లేచి యుద్ధం చెయ్యి. యుద్ధం చేయకుండా పారిపోతే, ఆ అపకీర్తి ఈ జన్మతో పోయేది కాదు. రాబోయే తరాల వారుకూడా నీకు వచ్చిన అపతిష్టగురించి రకరకాలుగా చెప్పుకుంటారు. సాక్షాత్తు ఇంద్రుడు అర్ధ సింహాసనం మీద కూర్చున్న నీవు ఇంతటి అవమానాన్ని భరించగలవా ఆయినా నీ వంటి వాడు ప్రాణం పోయినా తట్టుకోగలడుకానీ మానం పోతే తట్టుకోలేడు కదా ఆలోచించు ఇటువంటి అపకీర్తిని మూటకట్టుకోవడం మరణం కంటే హీనమైనది. అంటూ అర్జునుడిలోని అహాన్ని మరింత రెచ్చగొట్టాడు.

అర్జునుడి అపకీర్తి ఎలా ఏ విధంగా వ్యాప్తిచెందుతుందో తరువాతి శ్లోకంలో చెప్పబోతున్నాడు కృష్ణుడు.

**భయాద్రణాదుపరతం మంస్యన్తే త్వాం మహారథాః |**
**యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ || 35 ||**

ఈ మహారథుల దృష్టిలో ఇప్పుడు నీవు మిక్కిలి మాన్యుడవు. యుద్ధవిముఖుడవైనచో వీరి దృష్టిలో నీవు ఎంతో చులకన అయ్యెదవు. అంతేగాక నీవు పిరికివాడవై యుధ్ధమునుండి పారిపోయినట్లు వీరు భావింతురు.

'భయద్రాణాదుపరతాం' = అర్జునా! నీవు పరమ దయార్ద్రహృదయుడగుట వలన యుధ్ధము నుండి వైదొలగితివని అందరూ నిన్ను స్తుతింతురని అనుకొనుచుంటివేమో, అది భ్రమ. అర్జునుడు కర్ణాదుల వలన జడిసి యుధ్ధమునుండి పాఱిపోయిన పిరికిపంద అని నిన్ను నిందింతురు సుమా!

**అవాచ్యవాదాంశ్చ బహూన్వదిష్యంతి తవాహితాః |**
**నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ || 36 ||**

అర్జునా! నీ శత్రువులు నీ పరాక్రమాన్ని నీ సామర్థ్యాన్ని కించపరుస్తూ నీ గురించి అనేక అపవాదులు, అనరాని మాటలు అంటూ లోకమంతా ప్రచారం చేస్తుంటే, అంతకంటే ఘోరమైన దు:ఖతరమైన విషయం ఇంకోటి ఏముంటుంది చెప్పు. కృష్ణుడికి ఎలాగైనా అర్జునుడిని యుద్ధం వైపుకు మళ్లించాలని కోరిక. అందుకని

అమరనాధ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



మరలా ఇలా అంటున్నాడు. అర్జునా! నీ శత్రువులు నీపు అంటే గిట్టని వాళ్లు, నీ ఉన్నతని చుచి ఓర్వలేని వాళ్లు, అసూయాపరులు నీ మీద లేని పోలి పుకార్లు పుట్టిస్తారు. అవకూడని మాటలు అంటారు. అలా ఒకసారి అని ఊరుకోరు. నీవు జీవించి ఉన్నంత కాలం అలా అంటూనే ఉంటారు. కనిపించిన ప్రతివాడికీ చేబుతారు. లోకం అంతా నీ గురించి దుష్టచారం చేస్తారు నీ కీర్తిని గొప్పతనాన్ని అవమానిస్తారు. అది నీవు తట్టుకోగలవా! ఆలోచించు! అని అనునయంగా చెప్పాడు కృష్ణుడు.

**హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ |**
**తస్మాదుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః || 37 ||**

అర్జునా! నీవు ఈ యుద్ధంలో గలిస్తే రాజ్యసుఖాలు ఆనుభవిస్తావు. యుద్ధులో మరణిస్తే స్వర్గసుఖాలు అనుభవిస్తావు. రెండూ నీరు లాభదాయకమే. కాబట్టి వెంటనే లేచి యుద్ధమునకు సిద్ధంగా! యుద్ధం చేయడానికి నిశ్చయం చేసుకో!

కృష్ణుడు ఇప్పటి దాకా చెప్పిందంతా ఒక ముక్కలో వివరించాడు. అర్జునా! ఇన్ని మాటలెందుకు యుద్ధంలో జరిగే పరిణామాలు రెండు. గెలుపు, ఓటమి నీవు చావడం. లేదా వాళ్లు నీచేతిలో చావడం. యుద్ధంలో నీవు చస్తే నీకు వీరస్వర్గం వస్తుంది. నీవు గెలిస్తే నీవు రాజ్యభోగాలు అనుభవిస్తావు. రెండూ నీకు అనుకూలమైనవే కాబట్టి నీ శోకము, విషాదము మాని, పైకి లే. లేచి యుద్ధు చెయ్యి శత్రువులతో పోరాడు. నీఈ క్షత్రియ ధర్మం నిలబెట్టు అని ప్రబోధించాడు కృష్ముడు

ఇక్కడితో లౌక్యంగా కూడా చెప్పడం అయి పోయింది. కాని అర్జునుడిలో ఎలాంటి చలనము లేదు. అర్జునుడు కదలలేదు. మెదల లేదు. సబ్దుగా కూర్చున్నాడు. ఈ పాచికా పారలేదని గ్రహించిన కృష్ణుడు, ఇక్కడి నుండి కర్మ గురించి ఎలా కర్మచేయాలో అర్జునుడికి చెబుతున్నాడు కృష్ణుడు.




అమరనధ్ అమర్



అని హెచ్చరించినట్లయింది.

యుద్ధమునందు మరణించిన వానికే స్వర్గప్రాప్తి శ్రూయమాణ మగుట జేసి జయించి జీవించియున్న వానికి స్వర్గాదులు లేవను శంకను 'హతో వా' అను శ్లోకముచే తొలగించుచున్నాడు. యుద్ధమునందు మృతునకు స్వారాజ్యము (స్వర్గలోకపు దొరతనము), జీవించియున్న వానికి సామ్రాజ్యము ప్రాప్తించును. కాన నుభయథా ఫలప్రాప్తి యగునని అర్థము.

ఈ శ్లోకంలోని అంతరార్థాన్ని పరిశీలిద్దాము. అవిద్యతో (మాయతో) చేసే యుద్ధంలో, ఆత్మానాత్మ సంగ్రామంలో సాధకుడు విజయాన్ని పొందినట్లయితే మోక్షాన్ని పొందగలడు. అట్లా కాక, ఆధ్యాత్మిక సాధన పూర్తి కాకముందే ముముక్షువుకు ఒకవేళ మరణం సంభవించినట్లయితె, ఉత్తమగతిని పొంది, సుఖాలను అనుభవించి, తిరిగి భూలోకంలో ఉత్తమమైన జన్మను పొంది, తాను ఇదివరకు అసంపూర్తిగా వదిలివేసిన సాధనను తిరిగి కొనసాగించగలడు. అందువలన ముముక్షువు కృతనిశ్చయంతో తన సాధనను కొనసాగించాలి.

**సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ |**
**తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి || 38 ||**

జయాపజయములను, లాభనష్టములను, సుఖదుఃఖములను సమానముగా భావించి, యుద్ధసన్నద్ధుడవు కమ్ము. అప్పుడు నీకు పాపములు అంటనే అంటవు.

సమబుద్ధితో కర్మలనాచరించినట్లయితే వాటి తాలూకు పుణ్యపాపాలు అంటవు. తతో యుద్ధాయ యుజ్యస్వ అని పరమాత్మ సెలవిచ్చారు. అంటే ఆ తర్వాత యుద్ధము చేయుము అని. అంటే సుఖదుఃఖాదులందు సమదృష్టిని అలవర్చుకున్న తర్వాత అని అర్థం.

'అర్జునా! సుఖమునందును, తత్కారణమగు లాభమునందును, తత్కారణమగు జయమునందును రాగమును చేయక, అదే విధమున దుఃఖమునందును, తత్కారణమగు అలాభమునందును, తద్ధేతువగు పరాజయము నందును ద్వేషమును చేయక యుద్ధము కొఱకు సన్నద్ధుడవగుము. ఈ విధమున సుఖకామనను, దుఃఖనివృత్తి కామనను విడచి, స్వధర్మము అనెడి బుద్ధిచే యుద్ధము చేయు నీవు గురుబ్రాహ్మణాది వధ నిమిత్తమగు పాపమును, నిత్యకర్మను చేయకపోవుట వలన ప్రాప్తించెడి పాపమును పొందవు. ఎవడు యుద్ధమును ఫలకామనచే నాచరించునో వాడు గురుబ్రాహ్మణవధ వలన పాపమును పొందును.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



యుద్ధము, ప్రజాపాలనము, దానము - వీనిని కోరికతో ఆచరించినట్లయితే అవి స్వర్గాదిఫలాలను ఇస్తాయి. కోరికలు లేకుండా ఆచరించినట్లయితే చిత్తశుద్ధిని కలిగిస్తాయి. అందువలన అర్జునా! నీవు మనసులో ఏ కోరికలు లేకుండా, ఈశ్వరార్పణబుద్ధితో ఈ యుద్ధాన్ని చెయ్యి.'

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు |
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి || 39 ||

అర్జునా! ఈ సమత్వభావనను ఇప్టి వరకు నీకు సాంఖ్యయోగము ఆధారంగా అంటే జ్ఞానము అధారంగా చెప్పాను. యోగము అంటే కర్మను కేవలం యాంత్రికంగా ఒక కర్మగా కాకుండా ఒక యోగంగా ఆచరిస్తే అదే కర్మయోగము అవుతుంది. ఆ కర్మయోగము ఆధారంగా ఈ నమత్యభావనను ఎలా ఆచరించవచ్చొ చెబుతాను విను ఈది తెలుసుకుంటే నీవు నీ కర్మబంధనములను దూరంగా నెట్టివేయగలవు. దాని వలన నీకు జ్ఞానం కలుగుతుంది. అని చెప్పాడు కృష్ణుడు.

అర్జునా! ఇప్పటి దాకా నీకు జ్ఞానయోగము గురించి, ఆత్మ జ్ఞానము గురించి చెప్పాను. అంటే సాంఖ్యము గురించి చెప్పాను. ఇక్కడి నుండి కర్మయోగము గురించి క్లుప్తగా చెబుతాను అని అన్నాడు. ఇక్కడ మీకు ఒకసందేహము రావచ్చు. అన్నీ జ్ఞానముతోనే సంక్రమిస్తాయి; జ్ఞానమే ముఖ్యము: జ్ఞానముతోనే ఆత్మతత్వము బోధపడుతుంది అని తెలుసుకున్నాము కదా! ఇప్పుడు ఈ కర్మయోగం ఎందుకు అని సందేహం వస్తుంది. ఎందుకంటే అదరూ ఒకే విధంగా ఉండరు. కొందరికి పరిమిత జ్ఞానము ఉంటుంది. మరి కొందరికి విశేష జ్ఞానము ఉంటుంది. కొంత మంది కర్మలను కేవలం యాంత్రికంగా చేస్తుంటారు. మరి కొంత మంది అపరిమీతమైన ఆసక్తితో చేస్తుంటారు. మరి కొంత మంది నిష్కామంగా, కర్మలను ఒక యోగంగా ఆచరిస్తారు. ఎవరైనా సరే ముందు కర్మయోగము ఆవలంబించిన తరువాత జ్ఞానయోగానికి వెళ్లాలి. పరిమిత జ్ఞానము కలవారు మొదట కర్మయోగము అవలంబించి కొంత జ్ఞానముసంపాదించి తరువాత మెట్టు ఎక్కవలసి ఉంటుంది. కాబట్టి కర్మయోగము మొదటి మెట్టు అయితే జ్ఞానయోగము రెండవ మెట్టు అని అనుకోవచ్చు.

కలియుగంలో జ్ఞాన సముపార్జన కష్టం. కానీ మోక్షము జ్ఞానముతోనే కలుగుతుంది. జ్ఞానం కలగాలంటే మొదట కర్మయోగం అభ్యసించి తరువాత జ్ఞానయోగము అనే మెట్టు ఎక్కాలి. కాని మనకు ఒక అపోహ ఉంది. కలియుగంలో కేవలం రామనామ స్మరణకానీ పరమాత్మ నామ స్మరణ కానీ చేస్తే మోక్షం వస్తుంది అని. మనన్సును శుద పరచుకోడానికీ, గతజన్మపఫలముల నుండి విముక్తి పొందడానికీ, కొత్తగా

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము



## సాంఖ్యయోగము

కర్మలు చేసి ఆ ఫలములు మూటకట్టుకోకుండా ఉండటానికి పరమాత్మ నామ స్మరణ ఉపయోగపడుతుంది కానీ కేవలం నామ స్మరణతో మోక్షం రావడానికి అవకాశం లేదు. అందుకే కృష్ణుడు అర్జునుడితో ఇలా అన్నాడు.

అర్జునా! నీకు అన్ని విషయాలను సమంగా చూడాలని ఉపదేచించను కదా, ఆ సమత్వం జ్ఞాన పరం గానే కాక కర్మ పరంగా కూడా చేయవచ్చు అది ఎలాగో నీకు వివరిస్తాను. ఆ కర్మయోగ సారాంశమును నీవు బాగా వంటబట్టించుకొని ఆ కర్మబంధనముల నుండి విముక్తుడివి కా. అంటూ తరువాతి శ్లోకంలో ఇప్పుడు చెప్పిన దానిని విపులీకరించి చెప్పాడు కృష్ణుడు.

నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే |
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ || 40 ||

ఈ (నిష్కామ) కర్మయోగమును ప్రారంభించినచో దీనికి ఎన్నటికిని బీజనాశము లేదు. దీనికి విపరీత ఫలితములే యుండవు. పైగా ఈ (నిష్కామ) కర్మయోగమును ఏ కొంచెము సాధన చేసినను అది జన్మమృత్యురూప మహాభయము నుండి కాపాడును. ఈ కర్మయోగము ప్రారంభింపబడినది నిష్ఫలమెన్నటికిని కానేరదు. పూర్తి యగుటకు ముందుగా ఏ కారణము చేతనైనను మధ్యలో నిలచిపోయినను దోషము లేదు.

ఈ కర్మయోగానుష్ఠానమను ధర్మము ఒకింతైనను గొప్పదైన (జననమరణ ప్రవాహరూపమైన) సంసారభయమునుండి రక్షించుచున్నది.

'త్రాయతే మహతో భయాత్' వివేకముతో కూడిన ఈ నిష్కామకర్మయోగము కొద్దిగా ఆచరించినను జననమరణరూప సంసారభయము నుండి రక్షించును. కర్మయోగము వలన జ్ఞానము, జ్ఞానము వలన మోక్షము ప్రాప్తించును.

వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునందన |
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ || 41 ||

ఓ అర్జునా! ఈ (నిష్కామ) కర్మయోగమునందు నిశ్చయాత్మకబుద్ధి ఒకటియే యుండును. కాని భోగాసక్తులైన వివేకహీనుల బుద్ధులు చంచలములై, ఒక దారీ తెన్నూ లేక కోరికల వెంట నలువైపులా పరుగులు తీయుచూ అనంతములుగా నుండును.

దైవమందు (ఆత్మయందు) నిశ్చయము గల్గియున్న బుద్ధి ఒక్కటియే అయియున్నది. ఏలననిన, అది ఆ దైవమును తప్ప అన్యమును కాంక్షింపదు. అది శాఖోపశాఖలుగ విస్తరించదు. దైవమను లక్ష్యమందే ఏకాగ్రముగ నుండును.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అట్టి నిశ్చయాత్మకమగు బుద్ధి గలవారు చేయు ప్రతి కార్యమున్ను, ప్రతి భావనయు దైవోన్ముఖముగ నుండును. ఫలాపేక్ష లేక ఈశ్వరార్పణముగ వారు కార్యములను జేయుచుందురు. అట్టి దైవలక్ష్యము లేనివారు అనేక ప్రాపంచిక వస్తువులను ఆశ్రయించి , దృశ్యపదార్థముల వైపు పరుగిడుచు, వాని ప్రాప్తియే తమ గమ్యముగ భావించి చంచల బుద్ధి గలిగియుందురు. అట్టివారి బుద్ధి ఏకోన్ముఖముగ నుండదు. డొంకపై తీగ వలె బహుశాఖలుగ విస్తరించి, ప్రపంచవస్తువులపై బడి, ఫలములను గోరుచు, భోగములను కాంక్షించుచు, అనేక కర్మకాండలలో చిక్కుకొని తత్ఫలితముగ ఏకాగ్రత లేనిదై వర్తించును. భిన్నభిన్నములగు సూర్యకిరణములు భూతద్దము ద్వారా ఏకోన్ముఖములు కాగా క్రిందనున్న కాగితమును గూడ భస్మము చేసివేయగల్గును. అవియే వేఱువేఱుగ నున్నపుడు అట్టి శక్తిని గలిగియుండవు. అవ్విధముగనే నిశ్చయాత్మకమగు ఏకాగ్రబుద్ధి యందును అఖండశక్తి విరాజిల్లును. ప్రాపంచిక మానవుడు అనేక దృశ్యవిషయములందు ప్రసరించిన మనస్సు గలవాడై కోరికలను తీర్చుకొనుట యందే తన శక్తినంతను ధారబోయుచుండును. అట్టివాని చిత్తము చంచలముగను, బహుశాఖాయుతముగను నుండుటచే శాంతి లేక తల్లడిల్లుచుండును. కావున వివేకవంతుడై దైవమందు (మోక్షమందు) నిశ్చయము గల్గియున్నట్టి బుద్ధినే అవలంబించి, బహుశాఖాత్మకమగు అనిశ్చయాత్మక బుద్ధిని విడువవలెను. సాంఖ్యబుద్ధియు, యోగబుద్ధియు నొక శ్రేయస్సే ఫలముగ కలవగుటచే నొక్కటియే యగును. అట్టి నిశ్చయాత్మికము, ఆత్మతత్త్వవిషయికము నగు బుద్ధి నిర్దోషమగు వేదవాక్యము వలన జనించుటచే నితరమగు సర్వ విపరీతబుద్ధులును నశింపజేయును. నిష్కామకర్మ స్వల్పముగా అనుష్ఠించినను అది సంసారరూప మహాభయము నుండి రక్షించును. కోరికలతో చేసెడి కర్మకాండమునందు కోరికలనేకములగుటచే ననేకవిధములును, కర్మఫలగుణ పలాదిప్రకారమగు నుపశాఖాభేదముచే ననంతములు నగు విపరీత బుద్ధులు తత్తత్పలముల యందు కోరిక కలవారలకు సంభవించును. ఇచట 'హి' అను శబ్దముచే నట్టి బుద్ధుల యానంత్యము యొక్క ప్రసిద్ధి యగుపించుచున్నది. కాన శుద్ధ్యర్థకర్మలకు కామ్యకర్మల కంటె గొప్ప వైలక్షణ్యము కలదని భావము.

'మనో హి ద్వివిధం ప్రోక్తం చా శుద్ధమే వ చ | అశుద్ధం కామసంకల్పం శుద్ధం కామవివర్జితం || మనస్సు శుధమనియు, అశుద్ధమనియు రెండు విధములు. అందు కామసంకల్పములతో గూడిన మనస్సు అశుద్ధమనియు,

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



చెప్పబడును. పై శ్లోకము ననుసరించి, కామసంకల్పాది కషాయరహితమగుట వలన శుద్ధమగుటచే ఈశ్వరుడే మనలకు పరమగతి అను నిశ్చయము కలిగినట్టియు, వస్తుతత్త్వనిశ్చయము కలదియు, నీశ్వరాశ్రయమునగు బుద్ధి మోక్షప్రయోజనమగు కర్మయోగమునందు ప్రవృత్తుడు, వ్యవసాయి, ముముక్షువు నగువానికి వెలుపలను, లోపలను ఏకైవ, ఏకరూపమే యగుచున్నది.
ఆత్మస్వరూపమును తెలిసికొని హోమము చేయువాని యొక్కయు, యాగము చేయువాని యొక్కయు, తపము నాచరించు వానియొక్కయు నిశ్చయాత్మకబుద్ధి ఏకరూపముగనే యుండును. కాని ఎన్నడును భేదమును పొందజాలదు. ఇట్టి వ్యవసాయాత్మక బుద్ధిరహితులు, వ్యవస్థాశూన్యులు అగు కాముకుల బుద్ధులనేకవిధములు. కనుకనే కామ్యములనన్తమగుటచే నాబుద్ధులనన్తమగును. ఈవిధమున బుద్ధులనంతమగుచో నట్టి బుద్ధులు కలవారలకు సంసారమనంతమే యగును. ఎన్నడును సంసారముపశమించదని యర్థము.

యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్యవిపశ్చితః |
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతి వాదినః || 42 ||
కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్ |
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి || 43 ||
భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసామ్ |
వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే || 44 ||

ఓ అర్జునా! వేదమునందు ఫలమును దెలుపు భాగములందు ఇష్టము కలవారును, అందు జెప్పబడిన స్వర్గాది ఫలితముల కంటె అధికమైనది వేఱొక్కటి ఏదియు లేదని వాదించువారును, విషయవాంఛలతో నిండిన చిత్తము కలవారును, స్వర్గాభిలాషులు నగు అల్పజ్ఞులు, జన్మము, కర్మము, తత్ఫలము నొసంగునదియు, భోగైశ్వర్య సంపాదనకై వివిధ కార్యకలాపములతో గూడినదియు, ఫలశూన్యమైనదియు నగు ఏ వాక్యమును చెప్పుచున్నారో, అద్దానిచే నపహరింప బడిన చిత్తము కలవారును (ఆ వాక్యమును నమ్మి దృశ్యవ్యామోహమందు పడువారును), భోగైశ్వర్యప్రియులు నగు జనులకు దైవధ్యానమందు (సమాధినిష్ఠ యందు) ఏకాగ్రమైన బుద్ధి కలుగనే కలుగదు.
పుష్పితాం వాచమ్ = ఉపయోగము లేని వాక్యములు - ఫలదీకరణము చెందని మోదుగ, బంతి మున్నగు పూవుల వంటి వాక్యములు, పైకి సొగసుగా గన్పించి,



లోన సత్తువ లేనివి. మోక్షమను ఫలమును ఇవ్వనట్టి కామ్యకర్మాదులం గూర్చిన వాక్యములు.
'వదన్తి' అని చెప్పక 'ప్రవదన్తి' అని చెప్పుటచే సారహీనములగు తమ వాక్యములను వారు అధికముగ పలుకుచుందురని భావము.
'అవిపశ్చితః' - అవివేకులు, అల్పజ్ఞులు - కామ్యకర్మాదులను చేయువారు, స్వర్గాది భోగముల నభిలషించువారు, తెలివితక్కువ వారు. స్వర్గభోగముల నాశించి కర్మలనాచరింపరాదు. నిష్కామబుధ్ధితో ఈశ్వరార్పణము చేయుచు కర్మలనాచరించు వారు మోక్షమును పొందెదరు.
వేదమునందు మూడు విభాగములు కలవు. *(1)* కర్మకాండ *(2)* ఉపాసనాకాండ *(3)* జ్ఞానకాండ. వేదవాదరతాః - వేదములలో ఫలమును దెలిపెడి అర్థవాదములను పట్టుకొని వ్రేలాడుచు అవివేకులు మొదటి కర్మకాండనే పట్టుకొని, అందును స్వర్గాదిఫలములను గూర్చి చెప్పు భాగమునే స్వీకరించి, తక్కిని రెండింటిని వదిలివేయుదురు. అది సరియైన పధ్ధతి కాదు.
కామాత్మనః - కోరికలే స్వరూపముగ గలవారు, ఒంటినిండ కోరికలు కలవారు. దారేషణ, ధనేషణ, పుత్రేషణలతో గూడి కోరికలకు తమ హృదయమున స్థానమిచ్చువారు అవివేకులు. హృదయమున భగవంతునకు తావీయవలెనే కాని కామాది దుష్టప్రవృత్తులకు గాదు.
స్వర్గపరాః = వారు మోక్షపరులు కారు. స్వర్గపరులు. స్వర్గసుఖములను సైతము తృణీకరించిన వారికే మోక్షము లభించును.
జన్మకర్మఫలప్రదామ్ = కోరికలతో చేసెడి కర్మలు జీవుని సంసారచక్రమునుండి వేఱుపరచలేవు.
తయాపహృతచేతసామ్ - కామ్యకర్మనిరతులు చెప్పు తియ్యని మాటలచే జనులాకర్షింపబడి మోసపోవుచున్నారు. కావున అట్టివారి సహవాసము చేయరాదు. సత్పురుషుల యొక్క, సాధుపుంగవుల యొక్క, విరాగుల యొక్క సాంగత్యము వలన చిత్తము దైవోన్ముఖముగ ప్రవర్తించును.
వ్యవసాయాత్మికాబుధ్ధిః సమాధౌ న విధీయతే - అట్టి భోగైశ్వర్యప్రసక్తి వలన కలుగు నష్టమేమి యనిన, అది కలవారికి ధ్యానమందు, దైవచింతన యందు మనస్సు నిలుకడను బొందదు. చిత్తము బహిర్గతమగును. అట్టివారికి సమాధిస్థితి ఎప్పటికిని సిధ్ధింపదు. చిత్తము చలించును. దానివలన అశాంతి కలుగును. అశాంతి వలన సుఖవియోగము కలుగును. ఆవిధముగ వారు మోక్షమునకు దూరులగుదురు.

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



**త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున |**
**నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ || 45 ||**

వేదముల యొక్క పూర్వభాగములో కర్మకాండలు, స్తోత్రములు వీటి గురించి చెప్పబడ్డాయి. సత్వ,రజస్తమోగుణములు, వాటి కలియిక వలన చేయబడే కర్మలు, వాటి వలన లభించే భోగములు, సుఖములు, ఆ భోగములు సుఖములు పొందడానికి కావలసిన సాధనములు, వీటి గురించి వివరంగా వేదములలో చెప్పబడ్డాయి. ఓ అర్జునా! వేదములలో చెప్పబడ్డ కర్మకాండలు, కేవలము మూడు గుణములలో అనునిత్యము వర్తించేవారికే గానీ నీకు కాదు నీవు మాత్రం వాటి గురించి పట్టించుకోకు. వాటిని విడిచిపెట్టు. సుఖదుఃఖాలకు, జయావజయాలకు అతీతంగాఉండు. నీ మనస్సును పరమాత్మయందు లగ్నం చెయ్యి. నీ యోగక్షమముల గురించి ఆరాట పడవద్దు. నీ కర్తవ్యమును నీవు నిర్వర్తించు.

పైన చెప్పబడినమూడు శ్లోకములలో కేవలము కర్మల గురించి వేదములలో చెప్పబడినట్టు తెలుసుకున్నాము. రజస్తమోగుణముల వారికి మాత్రమే అవి వర్తిస్తాయి. వేదములలో జ్ఞాన కాండ గురించి కూడా చెప్పబడింది. కాని దాని గురించి ఎవరూ పట్టించుకోరు. స్వర్గసుఖాలకు సంబంధించిన కర్మకాండల గురించే అందరూ చెబుతారు. అదే వేదము అనుకుంటారు. కాబట్టి ఓ అర్జునా! నీవు ఈ రజోగుణము తమోగుణము వదిలిపెట్టు. సత్వమును ఆశ్రయించు. ఆత్మ తత్వము గురించి తెలుసుకో. నీ గురించి నీ యోగక్షేమముల గురించి ఆలోచించవద్దు. నీకర్తవ్యకర్మలను నిర్వర్తించు. అని జ్ఞానబోధ చేసాడు కృష్ణుడు.

కర్మలు అందరూ చేస్తారు. కాని కర్మలను ఒక యోగంగా చేసే వాడిని కర్మయోగి అంటారు. వేదములలో కూడా ఈ సత్వరజన్,తమో గుణముల గురించి వాటితో చేయబడే కర్మల గురించి చెప్పాయి. మూడు గుణములతో చేసే కర్మలు అన్నీ పాకృతిక కర్మలు. అంటే ఏవేవో కోరికలు తీరడానికి చేయబడే కర్తలు. ఈ లోకంలో భోగభాగ్యములను, పరలోకంలో స్వర్గసుఖాలను కోరి చేసే కర్మలు. అవేయజ్ఞయాగములు వాటి గురించి కూడా వేదములలో చెప్పబడ్డాయి. ఎందుకు చెప్పబడ్డాయి అంటే వేదములు కేవలం మేధావులకు జ్ఞాన వంతులకు మాత్రమే చెప్పబడలేదు. సామాన్య మానవుని కూడా దృష్టిలో పెట్టుకొని చెప్పబడింది. సామాన్య మానవునికీ, ఈ కర్మకు ఈ ఫలం వస్తుంది అని చెబతే కానీ చెయ్యడు. అందుకే స్వర్గ సుఖములు, భోగభాగ్భములు, కోరిన కోరికలు తీరడం ఇలాంటి తాయిలాలు

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ప్రకటించింది. కాని, మానవులు అక్కడే ఆగి పోతున్నారు వేదములలో చెప్పబడిన యజ్ఞయాగములు చేయడం, కోరికలు తీర్చుకోవడం, స్వర్గ సుఖములు అనుభవించడం, మరలా జన్మ ఎత్తడం, జనన మరణ చక్రంలో తిరగడం, దీనితోనే జీవితాలు గడిచిపోతున్నాయి.

మరి కర్మలు ఎలా చేయాలి అనే ప్రశ్న వస్తుంది. అదే కర్మయోగము. వేదములలో చెప్పబడిన యజ్ఞయాగములను, కర్మలను ఆసక్తి లేకుండా చేయడం నేర్చుకోవాలి. ఎటువంటి హర్షము, శోకము లేకుండా కర్మలు చేయాలి. ఈ కర్మ ఫలించింది అని సంతోషము ఫలించలేదని దు.ఖము చెందకూడదు. కర్మలను ఒక యోగంగా చేయాలి. ముఖ్యంగా వేదములలో చెప్పబడిన కర్మలను, ప్రాపంచిక కర్మలను అన్నిటిని కూడా వాటి మీద ఎటువంటి ఆసక్తిలేకుండా చెయ్యాలి. ఏదో ఒక ఫలమును ఆశించి చేయకూడదు. ధనం సంపాదించడం జీవితంలో అవసరమే కానీ ధన సంపాదనే జీవితం కాకూడదు. అ లాగే స్త్రీపురుషులు జీవిత భాగస్వాములు అంతే కానీ వారే జీవితం అనుకుంటే తుదకు దుఖం మిగులుతుంది. అలాగే సుఖములు అనుభవించడం జీవితంలో అవసరమే కానీ ఎప్పుడూ సుఖాలు కావాలని కోరుకుంటే తుదకు దుఃఖమే మిగులుతుంది. కాబట్టి దేని మీద కూడా ఎక్కువ ఆసక్తి ఉండకూడదు. ద్వంద్వములను సహించే ఓర్పు ఉండాలి .

మనకు వచ్చే కష్టాలు, మన ప్రాగబ్ద కర్మచేత వస్తాయి అని తెలిసినా దానిని అంగీకరించము. ఎందు కంటే మనకు కష్టాలు అంటే ఇష్టం లేదు. ఎల్లప్పుడూ జీవితంలో సుఖాలే రావాలి. ధనం రావాలి. లాభాలు రావాలి. ఇవే కోరుకుంటాము. కాని అలా జరగదు కదా. సుఖాలతో పాటు కష్టాలుకూడా వస్తుంటాయి. సుఖాలు వచ్చినపుడు ఆనందంగా అనుభవించిన వాడు. జీవితంలో ఏ చిన్న సమస్య వచ్చినా మనను అల్లకల్లోలం చేసుకుంటాడు. ముందు జ్యోతిష్కుడు, తరువాత వాస్తు, ఆ తరువాత స్వామీజిలు ఎవరినో ఒకరిని ఆశ్రయిస్తాడు. మరింత దుఖాన్ని కొని తెచ్చుకుంటాడు. అంతేకానీ ఇది నా పూర్వజన్మ ఫలం వల్ల వచ్చింది. తొందరలోనే పోతుంది, సుఖం తరువాత దుఖం రావడం సహజం అని ఎవరూ అనుకోడు. పైగా, దానికి సవాలక్ష కారణాలు వెతుకుతాడు.

అలా కాకుండా ఉండాలంటే నిత్య సత్వస్థ: అంటే ఎల్లప్పుడూ సత్వగుణ సంపన్నుడవై ఉండాలి. మానసిక ప్రశాంత కలిగి ఉండాలి. ప్రతి చిన్న విషయానికీ కుంగి పోకూడదు. ధైర్యంగా ఎదుర్కోవాలి. ఓర్పుకలిగి ఉండాలి. సత్వగుణము ఎక్కువగా ఉంటే బుద్ధి చురుకుగా పని చేస్తుంది.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



మంచి చెడు వివేచన ఉంటుంది. ఆలోచనా శక్తిపెరుగుతుంది. మనసు చంచలంగా ఉండదు. కోపం, అలసత్వము ఉండవు. ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటాడు. యోగ క్షేమముల మీద ఎక్కువ ఆసక్తి ఉండకూడదు. యోగము అంటే లేనిది మనకు రావడం, క్షేమము అంటే వచ్చిన దాన్ని భద్రంగా దాచుకోవడం కాపాడుకోవడం. ఈ రెండింటి యందు ఎక్కువ ఆసక్తి ఉండకూడదు. వస్తుంటాయి పోతుంటాయి. అనే దృష్టితో ఉండాలి.

తరువాత ఆత్మవాన్ భవ అంటే ఎల్లప్పుడూ అప్రమత్తుడుగా ఉడాలి. జీవితం యాత్రికంగా కాకుండా అప్రమత్తంగా జీవిచు. బతకడు వేరు. జీవించడం వేరు. తిండి నిద్ర ఉంటే ఎవడైనా బతక గలడు, జీవించడం అంటే జీవితాన్ని ఆస్వాదించడం ఆస్తమత్తంగా ఉండటం. ఎవరైనా ఒక అందమైన గులాబీని చూపించి చూడండి ఎంత అందంగా ఉందో అంటే దానిని సరిగా చూడకుండానే మెకానికల్ గా అవునండి ఆందంగా ఉంది అంటాడు కానీ ఆ అందాన్ని ఆస్వాదించి అనడు. ప్రతిరోజూ సూర్యోదయం ఎంతో ఆనందంగా ఉంటుంది. కాని ఎంతమంది అ అనందాన్ని అనుభవిస్తున్నారు. నేర్చుతోవలచుకుంటే ప్రకృతి నేర్చే పాఠాలు ఎవరూ నేర్చలేరు అని దత్తాత్రేయ అవధూత అంటారు. కాబట్టి మనం జీవించడం నేర్చుకోవాలి కాని బతకడం కాదు. జీవించడానికి మన అంతకరణ పరిశుద్ధగా ఉండాలి. అప్పుడే ప్రకృతిని అన్వాదించగలం, చిన్న పిల్లనాడు ఎల్లప్పడూ సంతోషంగా ఉండగలడు ఎందుకంటే వాడు మెకాలికల్ కాదు, మనం మేకానికల్, దీనినీ ఆస్వాదించలేని పరిస్థితి.

కాబట్టి అర్జునా నీవు నిశ్చయాత్మక బుద్ధి కలిగి ఉండాలి. మెకానికల్ గా ఉండకూడదు. ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ద్వంద్వాలకు అతీతంగా ఉండాలి. అన్ని కర్మలు ఒక యోగంగా చేయాలి. వాటి మీద ఎక్కువ ఆనక్తి పెంచుకోకూడదు. యోగక్షేమాల మీద ఎక్కువ ఆసక్తి ఉండకూడదు. అని భగవానుడు చెప్పాడు.

**యావానర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే |**
**తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః || 46 ||**

అన్నివైపులా జలములతో నిండియున్న మహాజలాశయము అందుబాటులో నున్నవానికి చిన్న చిన్న జలాశయముల వలన ఎంత ప్రయోజనమో, పరమాత్మ ప్రాప్తినంది పరమానందమును అనుభవించు బ్రహ్మజ్ఞానికి వేదముల వలన అంతియే ప్రయోజనము.

అమరనాథ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఆత్మానుభవము గల జ్ఞాని వేదోక్తములగు స్వర్గాది కామ్యకర్మల ఫలములకై దేవులాడడు జావతః అని పేర్కొనక విజావతః అని నుడివినందు వలన పైపై జ్ఞానము చాలదనియు, అనుభవజ్ఞానము వుండవలెననియు స్పష్టమగుచున్నది.
వేదోక్తములగు కర్మల నాచరించినచో తత్ఫలము వలన శబ్దస్పర్శరూపరసగంధాత్మకములగు విషయసంబంధము వలన సుఖవిశేషములు జనించుచుండును. అట్టి సుఖవిశేషములన్నియు పరిచ్ఛిన్నానందములు. కావున పరిచ్ఛిన్నానందములు అపరిచ్ఛిన్నానందము నందు అంతర్భవించును గాన జ్ఞాని యొక్క స్వరూపంబగు సుఖమునందు అంతర్భవించుచున్నది. ఈ విషయమునే 'ఏతస్యై వానంద సాన్యాని భూతాని మాత్రా ముపజీవన్తి' అను శ్రుతి గూడ బోధించుచున్నది. కాన పరిచ్ఛిన్నానందప్రాప్తికి సాధనమగు కర్మయోగమునకు మోక్షఫలము లభింపదు. కర్మఫలమంతయు జ్ఞానఫలము నందంతర్భవించును. 'సర్వం కర్మాఖిలం పార్థ! జ్ఞానే పరిసమాప్యతే' అని ఒక చోట శ్రీకృష్ణుడు చెప్పినాడు.
అటులైన జ్ఞాననిష్ఠయే యాచరింపదగినది, దానివలననే కర్మఫలము ప్రాప్తించుచుండ కర్మనిష్ఠ వ్యర్థమేనా యని శంకింపవలదు.
ఎంతవరకు జ్ఞాననిష్ఠాధికారము ప్రాప్తింపదో, అంతవరకు కర్మలయందు అధికారము గలవాడు కూపతటాకాద్యర్థస్థానీయమగు కర్మను తప్పక యాచరింపవలయును. అట్టి కర్మయోగము సత్త్వశుద్ధద్వారమున జ్ఞాననిష్ఠాయోగ్యతకు సాధనమగుటం జేసి కర్మయోగము నిష్ఫలము కాదు.

**కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన |**
**మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోఽస్త్వకర్మణి || 47 ||**

(అర్జునా!) నీకు కర్మను చేయుట యందే అధికారము కలదు. కర్మఫలముల నాశించుట యందేనాడును నీకు అధికారము లేదు. కర్మఫలములకు నీవు కారణభూతుడవు కాకుము. మఱియు కర్మలు మానుట యందును నీకాసక్తి కలుగకుండును గాక!

ఫలాపేక్ష లేకుండగ, ఈశ్వరార్పణబుద్ధితో, కర్తృత్వరహితముగ కర్మల నాచరింప వలెను. కదాచన - ఏ కాలమునందును అట్టి ఫలమును వాంఛింపరాదు. ఫలమును గోరి చేయు కర్మలచే చిత్తశుద్ధి కలుగదు. చిత్తశుద్ధి కలుగనిచో ఆత్మజ్ఞానము అంకురింపదు. ఆత్మజ్ఞానము లేనిచో మోక్షము చేకూరదు. కావున మోక్షప్రాప్తికి నిష్కామకర్మ అత్యంతావశ్యకమై యున్నది.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



మాతేసఙ్గోఽ స్త్వకర్మణి = కర్మల యొక్క ఫలమును కోరవలదు అని చెప్పిరి గదా యని అసలు కర్మలే మానరాదు. అది సోమరితనము క్రిందకు వచ్చును. అది తమోగుణము. తమోగుణజన్యమగు అకర్మణ్యత్వము పనికిరాదు.

'పరంపరయా పురుషార్థసాధనము కర్మయోగము. సాక్షాత్తుగ మోక్షసాధన మాత్మజ్ఞానము. నా మనస్సు మోక్షమును కోరుచున్నది. కాన సాక్షాత్తు మోక్షసాధకమగు నాత్మజ్ఞానమునే యుపదేశింపుమని యనెదవా? నీకు గర్మయందే అధికారము గలదు. కాని జ్ఞాననిష్ఠ యందు లేదు. అట్లయినచో ఫలమును కూడ గోరెదనందువా? అట్లు కాదు. కర్మానుష్ఠానమునకు ప్రాక్కాలము నందును, ఉత్తరకాలము నందును కర్మానుష్ఠాన కాలము నందును నీకు కర్మఫలము నందు తృష్ణ వలదు. అనగా ఏ కాలమునందును నీకు కర్మఫలము పై ఆశ వుండరాదు. నీకు కర్మఫలమునందు ఎప్పుడు ఆశ కలుగునో, అప్పుడే నీవు కర్మఫలప్రాప్తికి హేతుభూతుడవగుదువు. కావున ఈ విధమున నీవు కర్మఫలప్రాప్తికి హేతుభూతుడవు కాకుము. ఎప్పుడు నీవు ఫలము నాశించి కర్మలను చేయుదువో, అప్పుడే కర్మఫలమగు జన్మకు కారణభూతుడవగుదువు. ఆవిధముగ జననమరణచక్రమందు బంధింపబడెదవు. నిష్కామముగ భగవదర్పణబుద్ధితో చేయు కర్మ వలన కలుగు ఫలము నీకు అంటదు.

అంతఃకరణ శుద్ధి లేని కారణమున నీకు జ్ఞాననిష్ఠ యందు అధికారము లేదు. కర్మమునందే కలదు. అందుకూడ చిత్తశుద్ధిహేతువగు ఫలాభిసంధిరహిత కర్మముల యందే అధికారము కలదు. బంధమునకు హేతువగు కామ్యకర్మములందు అధికారము లేదని 'మా ఫలేషు కదాచన' అను వాక్యముచే చెప్పబడినది. ఏ యవస్థ యందును నీకు కర్మఫలతృష్ణ లేకుండు గాక.

తృష్ణ లేకున్నను భోజనము వలన తృప్తి కలుగునట్లు కర్మము వలన ఫలము సంభవించునను శంకను 'మా కర్మఫలహేతుర్భూః' అను వాక్యముచే తొలగింపబడినది.

**యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ |**
**సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే || 48 ||**

ఈ శ్లోకంలో యోగస్థః కురు కర్మాణి అని అన్నారు. అంటే కర్మలను ఒక యోగంగా చేయాలి. ఇక్కడ యోగం అంటే ఫలితం ఆశించకుండా కర్మచేయడం, కర్మలు మంచి ఫలితాలను ఇచ్చినా విపరీత ఫలితాలను ఇచ్చనా సమంగా చూడటం. ఇదే

అమరనాధ అమర

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



యోగము. ఇది ఎలా సమకూరుతుంది అంటే మనో విరహం ఉన్నప్పుడు కలుగుతుంది. మనో నిగ్రహం కలిగినపుడు మనసు ప్రాపంచిక విషయములలో కాకుండా ఆత్మవైపు చూస్తుంది. మనసు ఆత్మలో లీనమైనపుడు అంతులేని ప్రపంచితత కలుగుతుంది. ఏ పని చేస్తున్నాము దాని ఫలితం ఏమిటి అనే దాని మీద ఆసక్తి ఉండదు. చేసే పని శ్రద్ధగా చేస్తాడు. ఫలితం పరమాత్మ పరం చేస్తాడు. ఫలితం గురించి ఆందోళన పడకుండా నిర్వికారంగా ఉండటమే సమత్వం అనే యోగము.దీనికి మూలం ఏ పని చేసినా శ్రద్ధతో ఒక యోగం లాగా చేయడం ముఖ్యంగా విద్యార్థులకు, వ్యాపారస్థులకు ఇది ముఖ్యం. బాగా చదివి పరీక్ష రాస్తే మంచి ఫలితాలు తప్పకుండా వస్తాయి. వ్యాపార మెళుకువలు తెలిసి ధర్మంగా వ్యాపారం చేస్తే తగిన లాభాలు వస్తాయి. అంతే కానీ ఈ పరీక్ష రాస్తానా లేదా, పాసవుతానా లేదా, లాభాలు వస్తాయా లేదా అనే వ్యాకుల చిత్తంతో పరీక్ష రాసినా, వ్యాపారం చేసినా, విపరీత ఫలితాలువస్తాయి. అంతే కాకుండా అపరిమితమైన ఆశకుపోతే కన్నీళ్లే మిగులుతాయి. కాబట్టి ఒక పని అవుతుందా కాదా అనే అనుమానం వదిలిపెట్టి, శ్రద్ధతో పని చేయాలి లాభ నష్టా ల మీద సమత్వ బుద్ధి కలిగి ఉండాలి. అదే నిష్కామ కర్మ.

ఒక పని చేసినప్పుడు అది సిద్ధిస్తుంది. లేక సిద్ధించదు. చేసిన పని వృథా అవుతుంది. ఒక్కోసారి గెలుస్తాము.మరొసారి ఓడిపోతాము. లాభం వస్తుంది నష్టం వస్తుంది. పంటకోసి కుప్ప వేయంగానే భోరున నాలుగు రోజులు వాన. పంట నాశనం అవుతుంది. ఇలాంటివి జరుగుతాయి. మరి పంట నాశనం అయితే, నష్టం వస్తే ఏడవకుండా ఎలా ఉండటం అని ఎదురు ప్రశ్నవేయవచ్చు. ఏడిస్తే పోయిన పంట తిరిగి వస్తుందా! వచ్చిన నష్టం లాభంగా మారుతుందా! అలా అయితే నష్టం వచ్చిన ప్రతి వాడూ భోరున ఏడుస్తాడు. కాని అలా జరగడం లేదు. నష్టం ఎందుకు వచ్చిందో తెలుసుకొని అలా రాకుండా చూసుకోవడం బుద్ధి మంతుల లక్షణం. ఏడవడం అవివేకుల లక్షణం. బుద్ధిమంతుడు అయిన వాడు లాభం వస్తేపొంగి పోవడం నష్టం వస్తే కుంగి పోవడం పనికిరాదు. డిప్రెషనోలోకి జారిపోకూడదు. కిందపడ్డా పైకి లేవడానికి పయత్నం చేయాలి. ఇదివరకే ఈ సమత్వ బుద్ధి గురించి చెప్పాము మరలా చెబుతున్నాడు భగవానుడు. కాబట్టి మనం చెయ్యవలసిన కర్మ కర్తవ్యము చేయడమే మనపని. ఫలితం మనది కాదు. ఫలితం గురించి ఆలోచించకూడదు ఫలితం మీద ఆసక్తి లేకుండా చెయ్యల్సిన పనిని శ్రద్ధతో చెయ్యి, మంచి ఫలితం దానంతట అదే వస్తుంది. సమత్వబుద్ధితో చేసేది కర్మయోగు.

అమరనాధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము



## సాంఖ్యయోగము

**దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ |**
**బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః || 49 ||**

ధనంజయా! నీకు అన్నిటా సమత్వం పాటించాలని చెప్పానుకదా! సమత్వబుద్ధితో చేసే కర్మల కన్నా, ఏవేవో కోరికలు తీరాలని కర్మలు చేయడం అంటే సకామ కర్మలు చేయడం చాలా తక్కువ స్థాయికి చెందినవి. ఈ యుద్ధంలో జయం వస్తుందా లేక అపజయం కలుగుతుందా లేక ఈ యుద్ధం చేస్తే పాపం వస్తుందా, పుణ్యం వస్తుందా అనే ఆలోచనలను పక్కన బెట్టి సమభావంతో యుద్ధం చెయ్యి, ఎందుకంటే ఏదో ఒక కోరికతో కర్మలు చేసే వాళ్లు కృపణులు, దీనులు, ఆశావహులు. అటువంటి వారికి దుఃఖమే మిగులుతుంది.

కర్తన మామూలుగా చేయడం అంటే మంచి ఫలితంనస్తే ఎగిరి గంతులేయడం, చెడు ఫలితం వస్తే భోరుమని ఏడవడం. కర్మను ఒక యోగంగా చేయడం అంటే కర్మ ఫలితాన్ని ఆశించకకుండా కర్మలు చేయడం. మంచి ఫలితం వచ్చినా చెడుఫలితం వచ్చినా సమానంగా చూడటం. ఇది కర్మయోగం,

ఇక్కడ బుద్ధి యోగం అని మరొక కాన్సెప్ట్ వచ్చింది. అంటే కర్మను సమత్వబుద్ధితో చేయడం బుద్ధి యోగము అని అర్థం. సమత్వ బుద్ధితో చేసే కర్మతో పోలిస్తే, కోరికలతో కూడిన కర్మ, ఫలితాన్ని ఆశించి చేసే కర్మ, చాలా చిన్నది. సమత్వబుదితో చేసే కర్మలో ఉన్న ఉన్నతి దీనిలో లేదు. నువ్వు గొప్పవాడివి. క్షత్రియుడివి అన్నీ తెలిసినవాడివి. నీకు అల్పమైన ఆ సకామ కర్మలు పనికిరావు, నీకు సమత్వదుద్ధతో చేసే కర్మయోగమే తగినది. కాబట్టి ఈ యుద్ధం కూడా ఫలితమును ఆచించకుండా ఎవరుగెలుస్తారు ఎవరు ఓడతారు అని ఫలితాన్ని ఉహించకుండా, ఎవరు చస్తారు ఎవరు బతుకుతారు అని అనుకోకుండా, విల్లు పోతే నా గతిఏమిటి అని కుంగి పోకుండా, వీళ్లంతా నావాళ్లు అనే మమత మమకారం విడిచిపెట్టి నీ క్షత్రియ ధర్మం ప్రతారం యుద్ధం చెయ్యి. నేను ఇంత చెప్పినా నేను యుద్ధం చేయను అని నీవు చతికిలబడితే, నీ వంటి అదృష్ట హీనుడు మరొకడు ఉండదు. నీ వంటి వారిని కృపణులు, దీనులు, దౌర్బాగ్యులు అని అంటారు. నీవు ధీరుడవు అనిపించుకుంటావో కృరుణుడు అని పించుకుంటావో నీ ఇష్టం. అని అన్నాడు కృష్ణుడు.

**బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే |**
**తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ || 50 ||**

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



సమత్వబుద్ధి గలవాడు పుణ్యపాపములను రెండింటిని ఈ జన్మయందే తొలగించుకొనుచున్నాడు. కావున నట్టి సమత్వబుద్ధియుక్తమగు నిష్కామకర్మయోగము కొఱకు యత్నింపుము. కర్మల యందలి నేర్పరితనమే యోగమనబడును.
కోరికలను విడచి కర్మలనాచరించు వానికి పుణ్యము గాని, పాపము గాని అంటదు.
ఇలా చెప్పబడింది కనుక నిష్కామబుద్ధితో పాపకర్మల నాచరింపకూడదు.
అనాసక్తముగ పుణ్యకార్యముల జేయుచుండవలెను.
కౌశలమ్ = సమత్వబుద్ధితో కామ్యకర్మల నుండి మనస్సును తొలగించుకొను నేర్పరితనమే యోగము.
సమత్వబుద్ధి కలవాడై స్వధర్మమగు కర్మల నాచరించినచో దానివలన నంతఃకరణము సత్త్వప్రధానమై, తద్ద్వారమున జ్ఞానమును బొంది, తద్ద్వారమున నీ లోకమునందే పుణ్యపాపముల రెండింటిని పరిత్యజించును.
పరమేశ్వరుని యందు అర్పింపబడిన చిత్తము కలవాడగుటచే స్వధర్మములగు గర్మలయందు బ్రవర్తించు వానియొక్క యే సిద్ధ్యసిద్ధుల యందు సమత్వబుద్ధి గలదో అదియే కర్మలయందు కౌశలము. అట్టి కౌశలమెట్టిదనిన, కర్మలు బంధస్వభావము కలవి. అట్టివైనను సమత్వబుద్ధిచే నట్టి బంధస్వభావము నుండి మరలి జ్ఞానమును గలుగజేయును. ఇదియే సమత్వబుద్ధియందు గల కౌశలము.
ముముక్షువునకు జన్మాదిహేతువులగు సర్వకర్మముల యొక్క నిశ్శేషనివృత్తి జ్ఞానబలము చేతనే సిద్ధించును. కాన నీవు జ్ఞానయోగనిష్ఠనే చేయుమని 'బుద్ధియుక్తః' అను శ్లోకముచే బోధించుచుండెను.
జ్ఞానయోగముతో గూడిన యారూఢుడగు బ్రహ్మవిత్తు కూటస్థాసంగ చిద్రూపాత్మ తత్త్వవిజ్ఞానబలముచే జన్మాంతర శతసహస్రముల యందును, వర్తమాన కాలమందును, జ్ఞానోత్పత్తికి పూర్వమందును, ఊర్ధ్వమునందును నాచారింపబడిన నానాయోని సహస్రప్రాపకమగు తన సంబంధమైన సుకృతదుష్కృతములను విడచుచుండెను. జ్ఞానాగ్నిచే పుణ్యపాపములను నిర్మూలించి యీ లోకమందు జీవించియుండగనే ముక్తుడగును. కావున జ్ఞానయోగము కొఱకు ప్రయత్నింపవలెను.
చెప్పబడిన ప్రాయశ్చిత్తాదులు ఏ పాపములు నివర్తించవలెనను నుద్దేశముతో చేయబడునో, ఆ పాపములే ఆ యా ప్రాయశ్చిత్తాదులచే నివర్తించును.
ఇతరపాపములు నివర్తించవు. 'తరతి బ్రహ్మహత్యాం యోஉశ్వమేధేన యజతే' - అశ్వమేధయాగముచే బ్రహ్మహత్య వలన జనించిన పాపమును దాటును, అను శ్రుతియందు బ్రహ్మహత్యావ్యతిరిక్త పాపతరణము శ్రూయమాణము కానందున

అమరవద్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



నిఖిలపాపనివృత్తి కలుగదు. కాని శతకోటిజన్మహేతువగు పుణ్యమునకు నివర్తకము జ్ఞానమును విడిచి వేరొండు సంభవింపదు. 'తదావిద్వాన్పుణ్యపాపే విధూయ', 'స ఏవం విద్వా నాత్మానగ్ స్పృణుతే' అను శ్రుతులయందును, ఈ గీతావాక్యమునందు గల 'ఉభే సుకృతదుష్కృతే' అను వాక్యమునందును పుణ్యపాపోభయనివర్తకము జ్ఞానయోగమనియే చెప్పబడెను.

**కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః |**
**జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛన్త్యనామయమ్ || 51 ||**

సమత్వ బుద్ధి కల వారు, తాము కర్మలుచేసినా ఆ కర్మఫలములను విడిచి పెడతారు. అటువంటి వారు జనన మరణ చక్రము నుండి విడిపడతారు. శాశ్వతసుఖమును ఇచ్చే మోక్షమును పొందుతారు.

ఈ శ్లోకంలో మనీషి అని వాడారు. మనిషి వేరు మనీషి వేరు. వివేకము, జ్ఞానము, కౌశలము, అసాధారణ ప్రజ్ఞ, సమత్వబుద్ధికలవారిని మనీషి అంటారు. ఇటువంటి వారు కర్మఫలముల మీద ఆసక్తిచూపరు. వాటిని విడిచిపెడతారు. కాబట్టి ఏ పని చేయాలన్నావివేకంతో కౌశలంతో చేయాలి గానీ ఏదోచేసామంటే చేసాము అని చేయకూడదు. సకామ కర్మ, నిష్కామ కర్మ, వీటిలో భేదము, ఇవి ఆచరించినందువలన కలిగే సుఖదు:ఖములు ఆలోచించి కర్మలనుచేయాలి. సంగమంతో పనులు చేస్తే ఎటువంటి ఫలితములు వస్తాయి. సంగమం లేకుండా చేస్తే ఎలా ఉంటుంది అని ఆలోచించి కర్మచేయాలి. అటువంటి కుశలురు, వివేకవంతులు, సమబుద్ధికలవారు మాత్రమే కర్మఫలములను వదిలిపెట్టగలరు. నిష్కామ కర్మలు చేస్తే చిత్తము శుద్ధి అవుతుంది. నిర్మలమైన చిత్తములో జ్ఞానం కలుగుతుంది. జ్ఞానం కలిగితే బంధనములనుండి విముక్తి లభిస్తుంది. తరువాత మోక్షము లభిస్తుంది. కాబట్టి కర్మయోగము అవలంబించినా మోక్షము పొందవచ్చు అని ఇక్కడ నిరూపించాడు పరమాత్మ చాలా మందికి ఈ కర్మ బంధనములు ఎలా తొలగిపోతాయా అని సందేహము. దానికి ఇక్కడ ఒక అద్భుతమైన మార్గము సూచించారు. కర్మలను నిష్కామంగా, సంగమం లేకుండా నేర్పుతో ఆచరించడం. ఆ కర్మల ఫలితములను పరమాత్మకు అర్పించడం. ఇంతే! ఈ రెండూ చేస్తే కర్మబంధనములు అంటనే అంటవు.

ఎవరు పరమ శాంతిని పొందుతారు అనే విషయంలో పరమాత్మ ఇక్కడ కొంత మందిని గురించి చెప్పాడు. బుద్ధియుక్తులు అంటే సమ బుద్ధి కలవారు. జ్ఞానులు వివేకులు. మానసిక ఎదుగుదలను సాధించిన వారు,

అమరనద్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



కుశలత్వంతో కర్మలనుచేసేవారు. కర్మలను శ్రద్ధతో చేసేవారు. ఎటువంటి ఆసక్తితో చేయని వారు. కర్మఫలముల మీద ఆసక్తి లేని వారు. అటువంటి వారు ఎల్లప్పుడు శాంతితో ఉంటారు. వారికి సుఖము దుఃఖము ఉండవు. అటుపంటి వారికి జనన మరణ బంధనములు కూడా ఉండవు. కర్మఫలముల వలన బంధనములు. వాటి వలన వాసనలు, వాసనల వలన పునర్జన్మ కలుగుతాయి. ఆసలు కర్మ బంధనములు లేని వాడికి ఇవన్నీ ఉండదు. పరమాత్మలో ఐక్యం అవుతాడు.

యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి |
తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ || 52 ||

అర్జునా! నీ బుధ్ధి యెపుడు అజ్ఞానమను మాలిన్యమును దాటివేయునో, అపుడిక వినవలసిన దానిని గూర్చియు, వినిన దానిని గూర్చియు నీవు విరక్తిని కలిగియుందువు.

ఇది సాధ్యవస్తువును, అనగా ఆత్మజ్ఞానాన్ని పొందిన వారిని గురించి చెప్పినది. వారికి శ్రవణాదులందు ఆసక్తి వుండదు. కాని సాధకులు మాత్రం శాస్త్రశ్రవణాదులను తప్పక చేయాలి.

యోగానుష్ఠాన జనిత సత్త్వశుద్ధిజా బుధ్ధిః కదా ప్రాప్యత అత్యుచ్యతే - యదేతి | యదాయస్మిన్కాలే తే తవ మోహకలిలం మోహాత్మక మవివేకరూపం కాలుష్యం యే నాత్మానాత్మ వివేకబోధం కలుషీకృత్య విషయం ప్రత్యంతఃకరణం ప్రవర్తతే, తే తవ బుధ్ధిర్వ్యతి తరిష్యతి వ్యతిక్రమిష్యతి శుధ్ధిభావ మాపత్స్యత ఇత్యర్థః | తదా తస్మిన్కాలే గన్తాసి ప్రాప్స్యసి నిర్వేదం వైరాగ్యం శ్రోతవ్యస్య శ్రుతస్య చ తదా శ్రోతవ్యం శ్రుతం చ నిష్ఫలం ప్రతిపద్యత ఇత్యభిప్రాయః ||

యోగానుష్ఠానము వలన నంతఃకరణశుధ్ధి జనించును. అట్టి యంతఃకరణ శుధ్ధివలన జనించు బుధ్ధి (జ్ఞానము) యెపుడు ప్రాప్తమగుననిన దేనిచే నాత్మానాత్మ వివేకజ్ఞానమును కలుషముగ చేసికొని శబ్దస్పర్శరూపరసగంధము లనెడి విషయములను గూర్చి యంతఃకరణము ప్రవర్తించునో అట్టి నీ సంబంధమగు మోహాత్మకమును, నవివేకరూపమునగు కాలుష్యము నెపుడు నీసంబంధమగు బుధ్ధి యతిక్రమించునో, అనగా నీబుధ్ధి శుధ్ధిభావము నెప్పుడు బొందునో ఆ కాలమునందే యాధ్యాత్మికశాస్త్రము కన్న వేరగునదియు, వినదగినదియు, వినినదియు నగు శాస్త్రముల యొక్క వైరాగ్యమును బొందెదవు. ఆధ్యాత్మికశాస్త్రవ్యతిరిక్తమగు శ్రోతవ్యము శ్రుతమునగున దెల్ల నిష్ఫలమగునని అర్థము. ఇంతకాలమునకు సత్త్వశుధ్ధి కలుగునను కాలనియమము లేదు. ఏ కాలమునందు నీ యంతఃకరణము

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అహమిదం మమేదం' ఇత్యాద్యజ్ఞానవిలసితము, అతిగహనము, అవివేకాత్మకము నగు కాలుష్యము నతిక్రమించునో, (అనగా రజస్తమోరూపములను విడచి శుద్ధభావమును పొందునో) అట్టి కాలమునందే శ్రోతవ్యము, శ్రుతము నగు కర్మఫలము యొక్క నిర్వేదమును (కర్మఫలమునందు తృష్ణ లేకపోవుట) పొందెదవు.
యోగానుష్ఠానజనిత సత్త్వశుద్ధిజన్యము, వైరాగ్యము మొదలగు సాధనములతో గూడినదియు, నిత్యానిత్యవస్తువివేకరూపము, జ్ఞానాధికారసంపాదకము అగు బుద్ధిని నీవెప్పుడు బొందెదవో అట్టి సమయమున నీ బుద్ధి చిత్తశుద్ధి వలన యవివేకరూపమగు కాలుష్యము నతిక్రమింప గలదు. ఆ సమయమున శ్రోతవ్యము, శ్రుతమునగు కర్మఫలము యొక్క వైరాగ్యమును పొందెదవు.

**శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా |**
**సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి || 53 ||**

అనేకములైన విషయములు, తత్వములు వినడం వలన బుద్ధి చలించి పోతుంది. బుద్ధి నిశ్చలంగా ఉన్నప్పుడే పరమాత్మ యందు నిలపగలరు. అప్పుడే సమత్వబుద్ధి అనే యోగము సిద్ధిస్తుంది. సమత్వ బుద్ధి యోగము సిద్ధించిన నాడు ఆత్మ పరమాత్మలో లీనం అవుతుంది. అదే మోక్షము.

వేదములలో, శాస్త్రములలో ఈ లోకంలో కానీ, వరలోకంలో గానీ, సుఖాలు అనుభవించడానికి, పరమాత్మను చేరుకోడానికి వివిధములైన మార్గముల గురించి చెప్పబడ్డాయి. ఈ కర్మచేస్తే ఈ ఫలం వస్తుంది అని చెప్పబడింది. ఇవన్నీ చదివి, విని, అర్థం చేసుకొన్న మానవుడు, ఏది ఆచరించాలో తెలియక అయోమయంలో పడిపోతుంటాడు. అటువంటి వాడి బుద్ధి స్థిరంగా ఉండదు. ఏవేవో సందేహాలతో సతమతమౌతుంటాడు. తుదకు ఏదీ చేయకుండా ఉండి పోతాడు. కాబట్టి ఆత్మతత్వ విచారణను మించిన యోగము మరొకటి లేదు. మనలో ఉన్న అజ్ఞానం పోవాలంటే ముందు ఫలాపేక్ష వదిలిపెట్టాలి. ఈ యాగం చేస్తే ఈ ఫలం వస్తుంది, ఆ వ్రతం చేస్తే ఆ ఫలం వస్తుంది అనే విషయాల నుండి మనసును నిష్కామ కర్మ వైపు మళ్లించాలి. పరమాత్మను ధ్యానించడంలోనే మనసు లగ్నం చేయలి. అప్పుడు స్థిరమైన బుద్ధి కలుగుతుంది. అత్మసిక్షాత్కారము కలుగుతుంది. మోక్ష ప్రాప్తి కలుగుతుంది. ప్రాపంచిక విషయములలో లీనం అయిన జీవుడు, తన అసలు స్వరూపము అయిన ఆత్మస్వవరూపమును గురించి తెలుసుకొని, పరమాత్మలో లీనం లీనం కావడమే యోగము. అనవసరమైన బోధనలు చదవడం, వినడం, వాదించడం మాని, సందేహాలను విడిచిపెట్టి ఈ యోగము గురించి తెలుసుకోవాలి.

అమరనధ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



వేదములు శాస్త్రములు చదివి. విని, బుద్ధిని వివిధమార్గములలో పోనీయకూడదు. స్థిరంగా ఉంచుకోవాలి. ఆత్మ సాక్షాత్కారము ఎప్పుడు కలుగుతుంది అంటే దానికి కాలపరిమితి లేదు. బుద్ధి చలించకుండా, పరమాత్మ ధ్యానంలో లీనం అయితే, ఆత్మసాక్షాత్కారము అనే యోగం సిద్ధిస్తుంది. అది నిరంతర అభ్యాసము వలననే సాధ్యం అవుతుంది. అప్పుడే మానవుడు జీవన్ముక్తుడు అవుతాడు. అనగా జీవించి ఉండగానే మోక్షం సిద్ధిస్తుంది.

ఇదంతా విన్న తరువాత ప్రతి వ్యక్తికీ ఒక నందేహం వస్తుంది. వేదములలో శాస్త్రములలో చెప్పినవి తప్పా! ఆచరించకూడదా! అనే సందేహం తలెత్తుతుంది. వేదములను సరిగా, లోతుగా అర్ధం చేసుకుంటే ఈ సందేహం రాదు. వేదములలో అన్ని విషయాలు చెప్పారు. సగుణో పాసన గురించి చెప్పారు. నిర్గుణోపాసన గురించి చెప్పారు. యజ్ఞయాగముల గురించి చెప్పారు. ఆత్మజ్ఞానం గురించి చెప్పారు. అందరూ మానవులు ఒకే విధమైన బుద్ధి జ్ఞానము వివేకము కలిగి ఉండరు కాబట్టి, వారిని ఆత్మజ్ఞానం వైపు మళ్లించడానికి వివిధములైన మార్గముల గురించి చెప్పారు. ముందు సగుణో పాసన తరువాత నిర్గుణో పాసన. భగవంతుని గురించి తెలుసుకోడానికి, భగవంతుని తత్వము వైపు బుద్ధి మళ్లించడానికి, యజ్ఞయాగములు చేయమని చెప్పారు. యజ్ఞయాగములు చేస్తే స్వర్గసుఖాలు కలుగుతాయి అని ఆశచూపించారు. కానీ అక్కడే ఉండిపొమ్మని చెప్పలేదు. తరువాత ఆత్మజ్ఞానం తెలుసుకోవడం గురించి కూడా చెప్పారు. ఈ మాదిరి ఒకదాని తరువాత ఒకటి ఆచరిస్తూ తుదకు పరమాత్మలో ఐక్యం కమ్మని బోధించారు. కాని మానవులు స్వర్గనుఖాలకోసం మాత్రమే యజ్ఞయాగములు చేస్తూ ఆత్మతత్వాన్ని తెలుసుకోవడం గురించి మరిచిపోతున్నారు. దాని గురించే ఇక్కడ చెప్పాడు పరమాత్మ. ఇహలోక భోగాలు, స్వర్గసుఖాలు అనే మోహం లో పడి పోయి బుద్ధిని చలింపచేయవద్దు. బుద్ధిని స్థిరపరచుకొని, పరమాత్మవైపు మళ్లించాలి, బుద్ధి స్థిరుగా ఉన్నప్పుడే అత్మతత్వము అర్థం అవుతుంది అని బోధించాడు కృష్ణుడు.

అర్జున ఉవాచ -

స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ |
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్ || 54 ||

ఓ కృష్ణా! సమాధి యందున్న స్థితప్రజ్ఞుడగు జీవన్ముక్తుని యొక్క లక్షణమేమి? అతడెట్లు మాట్లాడును? ఏ రీతిగ నుండును? ఎట్లు సంచరించును? ఆహా! పరమాత్మ యొక్క లీలను గమనించండి. మనం ఏమి చెయ్యాలో, ఎలా

అమరనాథ అమర

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



చెయ్యాలో, ఎలా వుండాలో, ఎలా వుండకూడదో తెలియక, అనేక రకాల సందేహాలతో కొట్టుమిట్టాడుతూ అయోమయమైన స్థితిలో వుంటాము. అందుకని మన సందేహాలను నరుని ద్వారా అడిగిస్తున్నాడు. తిరిగి చీకటిని చీల్చుకుని వెలుగు వచ్చేరీతిలో ఆ సందేహాలకు నివృత్తిని బోధిస్తున్నాడు.

కొందఱు వేషధారులు పైకి డాంబికంగా సమాధినిష్ఠలో వున్నట్లు నటిస్తూవుంటారు. మరి నిజంగా సమాధినిష్ఠలో వున్నవారెవరో మనకు ఎలా తెలుస్తుంది?

ఒక వ్యక్తి నిజమైన యోగి అవునో కాదో తెలియడానికి మూడు గుర్తులు పరిశీలించాలి. *(1)* అతడి వాక్కు. *(2)* అతడి నివాసం. *(3)* అతడి నడవడి. ప్రతి వ్యక్తి యొక్క గుణం అతడి క్రియలలో ప్రతిబింబిస్తూనే వుంటుంది. అజ్ఞాని యొక్క ప్రతి కార్యంలోను తమోగుణం, రజోగుణం, అపవిత్రత కనిపిస్తూ వుంటాయి. బ్రహ్మజ్ఞాని యొక్క నిత్యవ్యవహారంలో దైవత్వం, శాంతి, పవిత్రత కనిపిస్తూ వుంటాయి.

స్థితా నిశ్చలాఽ నాం బ్రహ్మాస్మీతి ప్రజ్ఞా యస్య సః స్థితప్రజ్ఞః - నేను బ్రహ్మస్వరూపుడను అనెడి నిశ్చలమగు ప్రజ్ఞ కలవాడు స్థితప్రజ్ఞుడన బడును. అట్టి స్థితప్రజ్ఞుడెటుల భాషణమును సలుపును? *(1)* అట్టి స్థితప్రజ్ఞుడెట నుండును?

*(2)* అట్టి స్థితప్రజ్ఞుడెటుల ప్రవర్తించును?

శ్రీభగవానువాచ –

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్పార్థ మనోగతాన్ |
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే || 55 ||

ఓ అర్జునా! మనస్సునందలి కోరికలన్నియు పూర్తిగా తొలగిపోయి, ఆత్మద్వారా ఆత్మయందు సంతుష్టుడైన వానిని, అనగా పరమాత్మసంయోగము వలన ఆత్మానందమును పొందినవానిని స్థితప్రజ్ఞుడని యందురు.

తమకింకను శాంతి కలుగలేదే, దుఃఖము శమించలేదే యని చింతించిన ఉపయోగము లేదు. సాధకుడు తాను చేయవలసిన సాధన సక్రమముగ జేయవలెను. ముందుగా తన మనస్సులోని కోర్కెలన్నింటిని వదలివేయవలెను. (జహాతి - విడచుచున్నాడు) అని చెప్పక, 'ప్రజహాతి' అని చెప్పుట వలన నిశ్శేషముగ వదలవలెనని చెప్పబడుచున్నది. 'సర్వాన్' అని ప్రయోగించుట వలన ఏ ఒక్కటియు మిగులకుండ అన్ని కోరికలను విడనాడవలెనని బోధింపబడుచున్నది.

వాసన, అగ్ని, ఋణము, రోగము, శత్రువు, రాగము, వైరము, విషము మున్నగు వస్తువులు ఒకింత శేషించియున్నను మహోపద్రవము కలుగును. (శత్రుశేషము, ఋణశేషము వుండకూడదని సామెత వున్నది కదా!).

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అందువలన వానిని నిశ్శేషముగ తొలగించి వేయవలెను. కోరికలు మనస్సు యొక్క మారుమూలలందు దాగుకొని యుండును. వాసనారూపమున అవి లోన జితించియుండును. కనుకనే 'మనోగతాన్' అని చెప్పబడినది. దోషము గాని, బంధము గాని బయట లేదు. మనస్సునందే వున్నది. ఈ విషయవాంఛలే జీవునకు జననమరణములను కలుగజేయుచున్నవి.

'ఆత్మనేవాऽ త్మనాతుష్టః' - తన ఆత్మయందే తాను సంతుష్టుడై వుండుట. - ఆనందము బయట లేదు. దృశ్యములో లేదు. శబ్దస్పర్శాది విషయములలో లేదు. భూనభోంతరాళములను గాలించినను ఆనందము బయట దొరకదు. మనస్సునందు గల ఇఛ్ఛాది మాలిన్యమెపుడు రహితమగునో, అపుడు ఆత్మానందము ప్రాప్తించును. మనస్సునందే గల యానందము విషయవాసనలను కాలుష్యముచే కప్పబడియున్నది. ఆ కాలుష్యమును తొలగించిన నాడు ఆనందము ద్యోతకమగును.
ఎప్పుడు సమస్త కామనలను విడనాడి ఎల్లపుడు ఆత్మయందే సంతుష్టి జీవుడు పొందగలడో, అప్పుడే స్థితప్రజ్ఞుడు కాగలడు.

అర్జునుడు స్థితప్రజ్ఞుని లక్షణమేది, అతడెట్లు మాట్లాడును? స్థితప్రజ్ఞుడెటుల కూర్చుండును? స్థితప్రజ్ఞుడెటుల నడుచును అని ప్రశ్నించినాడు. ఆ ప్రశ్నలకు క్రమముగ సమాధానమును శ్రీకృష్ణపరమాత్మ 'ప్రజహాతి' అను శ్లోకము మొదలు అధ్యాయ పరిసమాప్తి వరకు చెప్పబోవుచున్నాడు.

సర్వవృత్తిశూన్యుడెన్నడగునో అపుడు సమాధిస్థుడు, స్థితప్రజ్ఞుడు కాగలడు. కామనాదులనాత్మధర్మములగుటచే బరిత్యజించుటకు యోగ్యమైనవని 'మనోగతాన్' అను పదముచే చెప్పుచుండెను. ఈ విషయమునే 'యదా సర్వే ప్రముచ్యన్తే కామాయేऽ స్య హృది శ్రితాః | అథ మర్త్యోऽ మృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే || అని శ్రుతియు జెప్పుచున్నది. ఈ మర్త్యుని హృదయము నందుండు సర్వకామములెపుడు విడువబడునో అట్టి సమయమున మర్త్యుడు ముక్తుడగును. జీవించి యుండగనే బ్రహ్మాభావము ననుభవించును.

'కామ! జానామి తే మూలం సంకల్పాత్కిల జాయసే' అను స్మృత్యనుసారము కామము సంకల్పము వలన జనించును. సంకల్పము వాసన వలన జనించును. వాసన లేనిదే వస్తువునందు సమీచీనత్వబుద్ధి కలుగదు. వస్తువు మంచిదను బుద్ధి లేనిదే కామముదయించదు. కాన కామోత్పత్తికి కారణము స్రక్చందనవనితాదులందు భోగ్యత్వవాసనయే. వాసన యనగా భోగమువలన జనించెడి పూర్వసంస్కారము. విషయములయందు భోగ్యత్వవాసనాబలము చేతనే జీవులకు విషయములయందు

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



కామము, ప్రవృత్తియు కలుగును. నిత్యము, నిరంతరము సమాధినిష్ఠయందే యుండునట్టియు, ఎల్లపుడంతటను బ్రహ్మమునే జూచునట్టి విద్వాంసునకు స్రక్చందనవనితాది విషయగ్రహణమే సంభవించదు.

**దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః |**
**వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే || 56 ||**

దుఃఖములకు క్రుంగిపోనివాడును, సుఖములకు పొంగిపోనివాడును రాగభయక్రోధములను వీడినవాడును అగు ముని స్థితప్రజ్ఞుడనబడును. జ్వరము, శిరోరోగాదికము మొదలగు వానిచే ప్రాప్తమగు దుఃఖములు ఆధ్యాత్మికములు. వ్యాఘ్రసర్పాదుల వలన ప్రాప్తించెడి దుఃఖములు ఆధిభౌతికములు. అతివాయువు, అతివర్షము, అశనిపాతము మొదలగు వాటివలన కలుగు దుఃఖములు ఆధిదైవికములు. ధాతుసామ్యాదుల వలన గలిగెడి సుఖమాధ్యాత్మికము. మందవాయువు, నియతవర్షాదుల వలన గలిగెడు సుఖము ఆధిదైవికము. స్రక్చందనవనితాదులు, గోమహిష్యాదుల వలన గలిగెడి సుఖము ఆధిభౌతికము. అట్టి సుఖదుఃఖముల వలన వికారము నొందనివాడు స్థితప్రజ్ఞుడు. 'కిం ప్రభాషేత' (స్థితప్రజ్ఞుడు సమాధివ్యుత్థితుడై యెటుల మాట్లాడును?) అను ప్రశ్నమునకు 'దుఃఖేష్వనుద్విగ్నమనాః' అను శ్లోకము మొదలు రెండు శ్లోకములచె సమాధానమును చెప్పుచుండెను. రజఃపరిణామ సంతాపాత్మక చిత్తవృత్తి విశేషములు, ప్రారబ్ధకర్మ ప్రాపితములు అగునట్టి దుఃఖముల యందు దుఃఖపరిహారమునకు సమర్థుడు కాకపోవుటచే వ్యాకులమగు నంతఃకరణము కలవాడు 'ఉద్విగ్నమనస్కుడు' అనిపించుకొనును. దుఃఖేషు - సమాధినిష్ఠచే నాధ్యాత్మికాధిభౌతికాధిదైవికము వలన క్షోభించని మనస్సు కలవాడై, అట్లే 'సుఖేషు' సుఖప్రాపకములగు ఇష్టాన్న రసాదులు ప్రాప్తించునపుడు రసనాది ఇంద్రియలోలత్వము లేనివాడై యుండవలెను. 'వీతరాగభయక్రోధః' ఉపకారమునందు ప్రీతియు, అపకారమునందు అప్రీతియు, ఆసన్నమగు మరణహేతువునందు భయము అనెడి యీ మూడును స్వాత్మనిష్ఠచే నెవనికి దొలగునో వాడు వీతరాగభయక్రోధుడనిపించుకొనును. ప్రీత్యప్రీతి భయహేతువులకు, ప్రీత్యాద్యులకు, తత్కార్యములకును, అవిషయుడైనట్టియు, శ్రుతమును, దృష్టమును, స్పష్టమును, సర్వమును ప్రత్యగ్దృష్టిచే బ్రహ్మముగనే తెలిసికొనెడివాడు ముని యనబడును. ఆకారమును దాల్చుటచే ముని కాడు. పై లక్షణములు కల ముని 'స్థితప్రజ్ఞః' సిద్ధుడని చెప్పబడును.

అమరనధ్ అమర్

# భగవద్గీత

# రెండవ అధ్యాయము

## సాంఖ్యయోగము



**యః సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్ |**
**నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా || 57 ||**

దేనిమీదా, ఎవరిమీదా ఎక్కువగా మమతానురాగములు లేని వాడు, శుభమును, అశుభమును సమానంగా చూచేవాడు, ఒకరిని అభనందించడం, మరొకరిని ద్వేషించడం చేయనవాడు, అటువంటి వానిలో ప్రజ్ఞ అంటే బుద్ధి చెక్కగా పతష్ఠితమై ఉంటుంది.

ఈ శ్లోకంలో య: అని వాడారు. య: అంటి ఎవరైతే అని అర్థం. అంటే స్థితప్రజ్ఞుడు లక్షణాలు ఒకరి సొత్తుకావు. అడవారు, మగవారు, ఉన్నత కులస్థులు, నీచరులన్థులు ఎవరైనా స్థిత ప్రజ్ఞుని లక్షణములు కలిగి ఉండవచ్చు అని పరమాత్మ ఉద్దేశ్యము. కిందటి శ్లోకంలో చెప్పినట్లు, అతడు ఈ జన్మలో జ్ఞానం కలిగి ఉండవచ్చు. కాని ఇంతకు ముందు జన్మల వాసనలు అతనిని అంటిపెట్టుకొని ఉంటాయి. వాటి ప్రభావం చేతఅతనిలో ప్రాపంచిక విషయముల మీద అభిమానము, స్నేహము, సంగము కలిగే అవకాశం ఉంది. కాని ఈ జన్మలో అతని బుద్ధ స్థిరంగా ఉండటం వలన, అటువంటి ప్రలోభాలకు లోను కాడు. స్థిరంగా, నిశ్చలంగా ఉంటాడు. శుభం కలిగినా అశుభం కలిగినా అతడు చలించడు. అతడు ఎవరినీ ద్వేషించడు అలాగని ఎవరినీ పూజించడు. సర్కులయందు సమత్వభావము కలిగి ఉంటాడు. ఎందు కంటే అతని బుద్ధి, ప్రజ్ఞ ఈ జన్మలో నిశ్చలంగా ఉంటుంది. ఎటువంటి ప్రలోభాలకు లోను కాదు.

(వివేకవంతుడగు వివిదిషువునకు వివేకము వలన జనించెడి ప్రజ్ఞ యెటుల ప్రతిష్ఠితమగుననిన ఏ ముని దేహజీవితాదుల యందు కోరిక లేనివాడై ఆయా శుభము ప్రాప్తించినపుడు సంతసింపక, ఆయా అశుభము ప్రాప్తించినపుడు ద్వేషింపకుండునో హర్షవిషాదరహితుడగు నట్టివానికి ప్రజ్ఞ సుప్రతిష్ఠితమగును. అనగా దేహజీవితాదుల యందు స్పృహ లేకుండుట, శుభాశుభములు బ్రాప్తించినపుడు హర్షవిషాదరహితుడగుట - ఇవియే స్థితప్రజ్ఞుని లక్షణములు. ఇవియే సాధకునకు అనుసరింపదగినవి.)

**యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః |**
**ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా || 58 ||**

తనకు ఏదైనా ఆపద సంభవిస్తుంది అని తెలిసినపుడు, ఎలుగైతే తాబేలు తన తలను, నాలుగు కాళ్లను తన డిప్పలోపలకు లాక్కుంటుందో అదే ప్రకారంగా జ్ఞాని అయిన వాడు బయట ప్రపంచములో ఉన్న శబ్ద,స్పర్శ,రస,రూప,

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



గంధముల ప్రభావం నుండి తన ఐదు జ్ఞానేంద్రియములను బయట ప్రపంచంలో ఉన్న విషయముల నుండి వెనక్కులాక్కుంటాడు. అటువంటి వాడి ప్రజ్ఞ స్థిరంగా ఉంటుంది.

ఈ శ్లోకంలో వ్యాసుల వారు చక్కటి ఉపమానము ఒకటి చెప్పారు. తాబేలు తనను తాను రక్షించుకోడానికీ దాని మీద ఒక దృఢమైన కవచం లాంటి డిప్ప ఒకటి సహజంగా అమర్చబడీ ఉంది. తాబేలు తనకు బయట నుండి ఏదైనా ఆపద సంభవిస్తుంది అని తెలిసినపుడు తన తలను మిగిలిన అంగములను ఆ డిప్పలోకి లాక్కుంటుంది. అప్పుడు దానికి రక్షణ కలుగుతుంది. అలాగే స్థితప్రజ్ఞుడు బయట ప్రపంచంలో ఉన్న విషయవాంఛల నుండి తనను తాను రక్షించుకోడానికి తన ఇంద్రియములను వెనక్కు లాక్కుంటాడు. ఇది అర్థం కావాలంటే మనము ఆచరించ వలసిన సాధనల గురించి ముందు తెలుసుకుందాము.

1. ఇందియ నిగ్రహము అంటే ఇంద్రియములను అదుపులో ఉంచుకోవడం, నిగ్రహము అంటే ఇంద్రియములను అణగతొక్కడం అని అర్థం తీసుకోకూడదు. విపరీతంగా ఇంద్రియములతో స్పందించకుడదు. దేహమును అంటే ఇలద్రియములను నియంత్రించాలి. సాధకుడికి ఇదిముఖ్యం. దీనినే దమము అని అంటారు. ఎందుకంటే ప్రాపంచిక విషయములకు ఇందియములు విపరీతంగా స్టందిస్తుంటే నిరంతరం వాటి ప్రభావానికి లోనవుతాడు కానీ అతడికి ఉన్నతస్థితి లభించే అవకాశమే లేదు. ఇంద్రియములనే ఎందుకు నియంత్రించాలి ముందు మనసును నియంత్రించవచ్చు కదా అంటే ముందు బయటకు కనపడే ఇంద్రియములను నియంత్రించ గలిగితే మననును నియంత్రించడం సులభం అవుతుంది. అందుకే ముందు ఇంద్రియ నిగ్రహముతో మొదలు పెట్టాలి. సాధారణంగా ఇళ్లకు తలుపులు పెట్టుకుంటాము. ఎందుకు. అనవసరమైన వాళ్లు ఇంట్లోకి రాకుండా ముందు జాగత్త, ఇంకా కొంత మంది. అనుమతి లేనిదే లోపలకు రాకూడదు అని బోర్డుకూడా పెడతారు. మన ఇంటికే ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము కదా. మన శరీరంలోకి ఇంద్రియముల ద్వారా ఎన్ని ఆనవసరవిషయాలు వేశిస్తాయో తెలుసుకోవదా! వాటిని నిరోభించడానికి తలుపులు పెట్టుకోవాలి కదా!. కాని వాళ్లు వదిలిన తాలూకు వాసనలు అక్కడే ఉంటాయి. అలాగే మన శరీరం తలుపులు తెరిచిపెడితే, బయట ప్రపంచంలో ఉన్న శబ్ద,స్పర్శ,రస,రూప, గంధములు అన్నీ యదేచ్ఛగా లోపలకు ప్రవేశిస్తాయి. వెళ్లిపోతాయి. కాని వాటి వాసనలు మాత్రం మనలను వదలవు. కాబట్టి ఇంద్రియ నిగ్రహము అనే తలుపులు మనం అమర్చుకోవాలి.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



2. మనోనిగ్రహము. శమము. మనసును అనవసరంగా ఆలోచనలతో నింపెయ్యడం. ఎవడన్నా ఒకడు మరొకడిని ఏదో ఒక మాట అన్నాడు అనుకుందాము. రెండవ వాడు "వీడు నన్ను తిట్టాడు అనే నిర్ణయానికి వస్తాడు. దాంతో వదిలిపెట్టడు. ఏమేమి పదాలతో తిట్టాడు? ఎలా తిట్టాడు దానికి నేనేం ప్రతీకారం చెయ్యాలి? ఇలా ఆలోచిస్తుంటాడు. పొరపాటున వాడు ఎక్కడన్నా కనపడితే మెంటల్లీ అప్సెట్ అవుతాడు. ఇలా కాకుండా ఎక్కడిదక్కడ వదిలేస్తే హాయిగా ఉండవచ్చు. కొంత మంది చిన్న చిన్న విషయాలను కూడా సంవత్సరాల తరబడి మనసులో పెట్టుకొని బాధపడుతుంటారు. మరి కొంతమందిలో కక్షలు తరతరాలు ఉండటం మనం చూస్తున్నాము. ఇదంతా మనసులో నిగ్రహించుకోలేకపోవడమే. మనను మన అధినంలో లేకపోవడమే. ఉదాహరణకు ఎవరన్నా నీకేం తెలియదు నోరుమూసుకో అన్నాడనుకోండి. వెంటనే విపరీతంగా స్పందించకుండా కాసేపు మనసును నిగ్రహించాలి. నిజాయితీగా ఆలోచించాలి. వాడు నన్ను "నీకేం తెలియదు" అన్నాడు. ఈ విషయం నిజంగానే నాకు తెలియదు కదా. ఆ మాటే వాడు అన్నాడు. దానికి నేనెందుకు కోప్పడాలి అని అనుకుంటే సరిపోతుంది. ఒక వేళ మీకు బాగా తెలిసిన విషయాన్ని ఎవడో "నీకేం తెలియదు" అన్నాడనుకోండి "పాపం. నాకు ఆ విషయం తెలుసు అన్న విషయం వాడికి తెలియదు. ఏం చేస్తాం. అది వాడి అజ్ఞానం" అని అనుకుంటే సరిపోతుంది అలా కాకుండా ఆహా"! నాకు తెలియదాటావా" అంటూ వాడి మీదికి ఎతే మాటల యుద్ధం మొదలపుతుంది. ఇదే మనోనిగ్రహం. జ్ఞానేంద్రియములు ఎప్పుడూ బయట ప్రపంచంలో విహరిస్తుంటాయి.అప్పుడు ప్రాపంచిక విషయముల ప్రభావము వాటి మీద పడే అవకాశము ఎక్కువగా ఉంది. మీటి యొక్క తీవ్రమైన ప్రభావము తమ మీద పడినప్పుడు, బుద్ధిమలతుడు తన జ్ఞానేంద్రియములు వాటి పల్ల ప్రభావితం కాకుండా తనలోకిలాక్కోవాలి. తాబేలును ఉదాహరణగా చెప్పారు. తాబేలు చిన్నగా నడుస్తుంది. ఆపద వచ్చినపుడు పరుగెత్తలేదు. ఎవరినీ పొడవడానికి పొడుగాటి ముక్కులేదు. కరవడానికి పళ్లులేవు. అందుకని దీనికి రక్షణగా దాని శరీరం మీద ఒక ధృడమైన డిప్పను ఏర్పాటు చేసాడు పరమాత్మ. తనకు ఏదైనా ఆపద సంభవిస్తుంది అనే భావన రాగానే తాబేలు తన నాలుగు కాళ్లు, తల తన డిప్పలోకి లాక్కుంటుంది. సురక్షితంగా ఉంటుంది. అలాగే బయట నుండి ఏదైనా అననవరమైన విషయం లోపలకు వస్తుంది అని తెలియగానే మనం కూడా మన ఐదు. ఇంద్రియములను తాబేలు మాదిరి లోపలకు లాక్కోవాలి. (తాబేలు తనకు ఉన్న ఒక తల నాలుగు కళ్లు లోపలకు లాక్కుంటుంది. అలాగే మనం కూడా



మన ఐదు ఇంద్రియములను లోపలకు లాక్కోవాలి అని తాబేలును ఉదాహరణగా చెప్పారు.) ఇక్కడ సర్వశం అంటే అన్ని ఇంద్రియములను అని అర్థం. ఏదో ఒక ఇంద్రియము అంటే కళ్లు ముసుకోవడమో, చెవులు మూసుకోడమో కాదు. గాంధీలగా మూడు కోతుల కథ మీకు తెలుసు. అవి కళ్ళు. చెవులు, నోరు మూసుకొని ఉంటాయి. చర్మము మూసుకోలేదు. ముక్కు మూసుకుంటే ఊపిరాడక చనిపోతాడు. అందుకనీ కళ్లు చెవులు నోరు మూసుకుంటే బయట విషయాలు లోపలకు వచ్చే అవకాశం లేదు అని మూడుకోతుల కథ మనకు బోధిస్తుంది. అదే ఇక్కడ తాబేల ఉదాహరణతో చెప్పారు. అలా చేసిన వాడి జ్ఞానం ధృఢంగా ఉంటుంది. చలించదు, ప్రాపంచిక విషయాల వెంట పరుగెత్తదు. తనకు ఏం కావాలో అంతవరకే తీసుకుంటుంది. అనవసర విషయాల జోలికి పోదు.

**విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః |**
**రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే || 59 ||**

నాధసలో తొంత పురోభివృద్ధి సాధించిన వారు తమ తమ ఇంద్రియముల ద్వారా ప్రాపంచిక విషయములను లోపలకు స్వకరించరు కాబట్టి వారి నుండి ఇంద్రియార్థములు అంటే శబ్ద,స్పర్శ,రస,రూప,గంధముల వలన కలిగిన వాసనలు తొలగిపోతాయి. కాని లోపల ఉన్న మనస్సుకు మాత్రం వాటి మీద ఆసక్తి పోదు. కాని స్థితప్రజ్ఞుడు అయిన వాడి మనస్సు పరమాత్మలో లీనం అవుతుంది కాబట్టి, అటువంటి ఆసక్తి కూడా ఉండదు.

మనకు ఇంద్రియములు ఉన్నాయి. వాటికి ఆహారము బయట ఉన్న ప్రాపంచిక విషయములు. ప్రతిరోజూ ఇంద్రియములు వాటిని ఆస్వాదిస్తూ ఉంటాయి. ఒకడికి ఆఫీసుకుపోకపోతే తోచదు. ఆదివారం రోజు ఆఫీసు ఉండదు. వాడికి ఏదోగాఉంటుంది నిద్రపట్టదు. ఇంద్రియములు, వాటి శబ్ద,స్పర్శ,రస, రూప,గంధముల అర్థములు బయట విషయాలను స్వీకరిస్తూ ఉంటాయి. ఎవరైనా బలవంతాన మనసును నిగ్రహించుకొని. ఇంద్రియములను కట్టడిచేసి ఒక చోట కూర్చున్నాడు అనుకుందాము. కాని వాడిలోని వాసనలు అటువేపు లాగుతుంటాయి. కొన్నాళ్లు ఇడకపోయినా, నాడిలో న్నపనము అనే నాసన నాడిని విడిచి పోదు. యుధిష్ఠిరుడు చేసిన పని అదే కదా! జూదం మీద ఉన్న వ్యామోహము, వాసన పాండవులను అడవులపాలు చేసింది. కాని స్థితప్రజ్ఞుడు అయిన వాడికి ఈ వాసనలు కూడా ఉండవు. పూర్తిగా నశించిపోతాయి. కేవలం ఇంద్రియములను, మనస్సును నిగ్రహించడమే కాకుండా, వాసనలు కూడా లేకుండా పూర్తిగా నిర్మూలిస్తేగానీ

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



స్థితప్రజ్ఞుడు కాలేడు అని కూడా చెప్పవచ్చు.

ఇక్కడ సాధకుడి మానసిక పరిస్థితిని గురించి వివరించాడు. పట్టుదల పట్టి. విషయముల నుండి ఇంద్రియములను నిగ్రహించ వచ్చును కానీ మానసికంగా వాటి నుండి దూరం కాలేము. ఆసక్తిని వదులుకోలేము. ఎప్పుడూ మనస్సు వాటి గురించి ఆలోచిస్తూనే ఉంటుంది. ఈ అలోచనల నుండి దూరం కావడానికి శాస్త్ర పఠనం. సత్సంగము నిరంతరం చేయాలి. వీటి వలన ప్రాపంచికసుఖాల మీద ఆసక్తి పోతుంది. ప్రాపంచిక సుఖములు కేవలం పరిమిత సుఖాన్ని ఇస్తాయి. కాని స్థితప్రజ్ఞుడు తన మనసును ఆత్మలో నిలిపి పరామనందాన్ని పొందుతాడు. అటువంటి వాడు ఈ తాత్కాలిక సుఖాల కొరకు ఆశించడు. కిందటి శ్లోకంలో చెప్పినట్టు తాబేలు ఆపద వచ్చినపుడు తన అంగములను డిప్పలోకి లాక్కున్నట్టు, మానవుడు ప్రాపంచిక విషయముల నుండి ఇంద్రియములను వెనక్కు లాక్కోవడమే కాకుండా, మనసులో కూడా ప్రాపంచికవిషయముల గురించి వాసనలను పూర్తిగా తుడిచి వేయాలి. అప్పుడే అతడు స్థితప్రజ్ఞుడు కాగలడు. కాబట్టి స్థితప్రరజ్ఞుడు కావాలంటే ఇంద్రియ నిగ్రహము, మనో నిగ్రహము మాత్రమే కాకుండా వాటి తాలూకు ఆసక్తి, వాసనలు నాశనం కావడం ముఖ్యము అని చెప్పాడు పరమాత్మ

**యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః |**
**ఇంద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః || 60 ||**

ఓ అర్జునా! ఇంద్రియములు మహాశక్తివంతములైనవి. ఏలననిన, ఆత్మావలోకనము కొఱకు యత్నించుచున్నట్టి విద్వాంసుడగు మనుజుని యొక్క మనస్సును గూడ అవి బలాత్కారముగ విషయముల పైకి లాగుకొనిపోవుచున్నవి. బలవానింద్రియ గ్రామో విద్వాంస మసి కర్షతి" ఇంద్రియసమూహము బలవత్తరమైనది. అది విద్వాంసుని గూడ ఊపివేయును అని వ్యాసభగవానులు తెలిపియే యున్నారు.

ఎవడు ప్రజ్ఞాస్థైర్యమును పొందగోరునో అట్టివాడు చర్మము, కన్నులు, చెవులు, నాలుక, ముక్కులనెడి యింద్రియములను అదుపులో వుంచుకొనవలెను. బాహ్యేంద్రియనిగ్రహము, మనోనిగ్రహము లేనియెడల ప్రజ్ఞ నశించుచున్నది. కౌన్తేయ అను సంబోధనచేత ఇంద్రియాపేక్షచే పురుషునకు దౌర్బల్యము సూచింపబడెను.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



నిద్రించినవాని యింద్రియములు శ్రాంతిచే, జాగ్రత్తునందలసటచే స్వయముగనే లయమును పొందును. సమాహితుడగు మునిచే నా యింద్రియములు కూర్మముచే నంగములు వలె తన ఇచ్ఛ చేతనే ఉపసంహరింపబడును. ఈ విధముగా ఇంద్రియములను ఉపసంహరించుట అత్యంతాయాససాధ్యమని యతతః అను శ్లోకముచే తెలుపబడినది.

**తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః |**
**వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా || 61 ||**

ఇంద్రియములను తన వశంలో ఉంచుకున్న సాధకుడు తన మనస్సును అత్మయందు నిలిపి ఉంచాలి. పరమాత్మయందే ఆసక్తి కలిగి ఉండాలి. ఇంద్రియములు, మనస్సు స్వాధీనంలో ఉన్న వాడి జ్ఞానం స్థిరంగా ఉంటుంది.

ఈ శ్లోకంలో రెండు విషయాలు చెప్పారు. ఒకటి ఇంద్రియ నిగ్రహము. రెండవది మనస్సును ఆత్మయందు లగ్నం చేయడం. మొదటిది బాహ్యంగా చేయవలసినది. రెండవది. అంతర్గతంగా చేయాల్సిన పని ముందు ఇంద్రియములను అదుపులో ఉంచుకుంటే బుద్ధి కూడా స్థిరంగా ఉంటుంది. బయట ఇంద్రియములను నిగ్రహిస్తే సరిపోదు లోపల మనసును కూడా ఆత్మయందు లగ్నం చేస్తేనే గానీ, బుద్ధి స్థిరంగా ఉండదు అని అర్థము. కాబట్టి ఇంద్రియములు అదుపులో ఉండాలి, వాసనలు పోవాలి, బుద్ధిస్థిరంగా ఉండాలి, మనస్సు ఆత్మయందు లగ్నం కానాలి. అప్పుడే నాడు స్థితప్రజ్ఞుడు అవుతాడు. ఇంద్రియ నిగ్రహము నిరంతర సధన, శాస్త్రజ్ఞానము, సత్సంగము వీటితో వస్తుంది. ఇవి సాధిస్తే బుద్ధి స్థిరంగా ఉంటుంది. మనస్సు ఆత్మలో లీనం అవుతుంది. అప్పుడే పరమానందం కలుగుతుంది. కాబట్టి అన్నింటికంటే ఇంద్రియ నిగ్రహము ముఖ్యము అని చెబుతున్నాడు పరమాత్మ ఎందుకంటే, ఈ ఇంద్రియములు బాగా శాస్త్రజ్ఞానము, బుద్ధికల వాడిని కూడా పడగొడతాయి. ఇంద్రియములు రథానికి కట్టిన గుర్రాల వంటివి. గుర్రాల తమ దారిన తము రథాన్ని లాక్కుపోతుంటే రథం గోతుల్లో ప్రయాణం చేస్తుంది. ప్రమాదానికి గురి అనుతుంది. అలాగే ఇంద్రియాలు బుద్ధి చెప్పినట్టు వినకుండా తమ దారిన తాము పోతుంటే, వాడు ఎన్నటికీ పరమాత్మను తెలుసుకోలేదు. ఇంద్రియములను వశంతో ఉంచుకుంటే వాడి ప్రజ్ఞా స్థిరంగా ఉంటుంది. కాబట్టి సాధకుడు ఇంద్రియములను తన వశంలో ఉంచుకోవాలి. అవి తాను చెప్పినట్టు నడుచురునేలా చేయాలి.

ఇది సాభించడానికి ఏమి చెయ్యాలి. ధ్యానం చేయాలి. ముందు మనస్సు పరమాత్మ యందు ఉంచాలి. పరమాత్మ గురించి ఆలోచించాలి, ముందు సగుణారాధనతో

అమరనాథ అమర



మొదలుపెట్టి నిర్గుణ ఆరాధన చెయ్యాలి. ఏదో ఒక రూపంలో ఉన్న విగ్రహమును పూజించి దానిని ధ్యానం అంటారు. ధ్యానంలో కూర్చున్నప్పుడు మనసును పరమాత్మయందు లగ్నం చేయాలి. అప్పుడు మోక్షప్రాప్తి కలుగుతుంది. అని బోధించాడు పరమాత్మ

ధ్యాయతో విషయాన్పుంసః సంగస్తేషూపజాయతే |
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే || 62 ||
క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః |
స్మృతిభ్రంశాద్ బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి || 63 ||

విషయచింతన చేయు పురుషునకు ఆ విషయముల యందు ఆసక్తి ఏర్పడును. ఆసక్తి వలన ఆ విషయములను పొందుటకై కోరికలు కలుగును. ఆ కోరికలు తీరనప్పుడు క్రోధము ఏర్పడును. కోపము వలన అవివేకము, అవివేకము వలన మఱపు, మఱపు వలన బుద్ధినాశము క్రమముగ సంభవించుచున్నవి. బుద్ధినాశముచే తుదకు పూర్తిగ చెడినవాడగుచున్నాడు.

విషయవాసనల మీద ఆసక్తి ఎంత చెఱుపు చేస్తుందో ఈ రెండు శ్లోకములలో వివరింపబడింది. మనసులో విషయభావన ప్రవేశించనే కూడదు. ప్రవేశిస్తే అది పెరిగి పెరిగి మానవుడిని అధోగతి పాలు చేస్తుంది. ఒక వస్తువు కనిపిస్తుంది. దాని గురించిన చింతన మొదలవుతుంది. దానితో ఆ వస్తువుతో మనస్సుకి సంబంధం ఏర్పడుతుంది. ఆ సంబంధమే ముదిరి ఆ వస్తువును
అనుభవించాలనే కోరిక (కామము) కలుగుతుంది. ఈ కామము తీరనినాడు క్రోధము ఉద్భవిస్తుంది. కోపం వలన మనిషి వివేకాన్ని కోల్పోతాడు. వివేకం కోల్పోయినప్పుడు మతిమరుపు వస్తుంది. దాని వలన బుద్ధి నశిస్తుంది. చివరికి భ్రష్టుడైపోతాడు.

'ధ్యాయతో విషయాన్' - అవివేకులు విషయవాంఛలనే తలుచుకుంటూ వాటిపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఆ ఏకాగ్రతను, ధ్యానాన్ని భగవంతుని వైపు మరల్చుకోవాలి. బాహ్యేంద్రియాలను నిగ్రహించుకుంటే సరిపోదు. మనసును నిగ్రహించుకోవాలి.

లోక ఏష విషయానురంజనం దుఃఖగర్భ మపి మన్యతే సుఖమ్ | అమిషం బడిశగర్భ మ ప్యహో! మోహతో గ్రసతి యద్వ దండజః ||

గేలానికి వున్న మాంసఖండాన్ని ఆశించి చేప దానిని మింగడానికి వెళ్ళి ఎలా మృత్యువు వాత పడుతోందో, అదే విధంగా జీవుడు విషయవాసనలయందు

అనురాధ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అనురక్తుడై, వాటిని అనుభవించాలనే కోరికతో తన నాశనాన్ని తనే కోరి తెచ్చుకుంటున్నాడు.

శ్రీమత్కృష్ణ పదారవింద సురభౌ వృత్తిం వహ ద్భ్రామరీం శ్రద్ధాభక్తియుతం మనోఽ నవరతం యావత్ప్రవిష్టం నహి | తావత్ క్షోభక శీలతాం ప్రతిపదం నాద్ధా జహాతి స్వికాం చాంచల్యం ప్రజహాతి తత్ర నిరతం చేత స్స్వయం త్వాధిదం ||
శ్రీమత్కృష్ణ పదారవింద సౌరభమునందు భ్రామరీవృత్తి నాశ్రయించి, శ్రద్ధాభక్తియుతమైన మనస్సెంతవరకు ప్రవేశింపదో, అంతవరకు ఆ చిత్తము ప్రతిపదమునందు స్వీయమగు క్షోభకశీలత్వమును విడువదు. చాంచల్యమును విడువదు. ఎల్లపుడాధులను కలుగజేయుచుండును.

'యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ | బుద్ధిశ్చ న విచేష్టత తా మాహుః పరమాంగతిమ్' అను శ్రుతియందు ఇంద్రియ మనోబుద్ధుల నిగ్రహము వలన పరమపద ప్రాప్తి యగునని చెప్పబడెను.

చిత్తము భగవంతుని యందు లయము కావాలి. కామవాంఛలనుంచి బాహ్యేంద్రియాలనే కాక మనస్సును కూడ నిగ్రహించుకోవాలి.

**రాగద్వేషవిముక్తైస్తు విషయానింద్రియైశ్చరన్ |**
**ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి || 64 ||**

అంతఃకరణమును వశమునందుంచుకొనిన సాధకుడు రాగద్వేషరహితుడై ఇంద్రియముల ద్వారా విషయములను గ్రహించుచున్నను మనశ్శాంతిని పొందును. రాగద్వేషాలు లేనివాడు, ఇంద్రియాలను, మనస్సును తన అదుపులో వుంచుకున్నవాడు మనశ్శాంతిని తప్పక పొందగలడు. దేహరక్షణార్థం అన్నపానాది విషయములను అనుభవిస్తున్నప్పటికీ అతడి మనశ్శాంతికి ఏవిధమైన భంగం కలుగదు. 'ఆత్మవశ్యైః, విధేయాత్మా' అన్న రెండు పదాలను ప్రయోగించినందు వలన, ఇంద్రియాలు, మనస్సు తనకు విధేయులుగా వుండాలే కాని, తాను వాటికి లొంగకూడదని స్పష్టమవుతోంది.

మనోనిగ్రహం వుంటే బాహ్యేంద్రియ నిగ్రహం లేకున్నా దోషం కలగదని చెబుతూ, 'కిం వ్రజేద' అన్న ప్రశ్నకు 'రాగద్వేషవియుక్తైః' అన్న శ్లోకం నుంచి ఎనిమిది శ్లోకాలవరకు సమాధానం ఇవ్వబడుతోంది. మనస్సును ఎప్పుడైతే అదుపులో వుంచుకుంటాడో అప్పుడు బాహ్యేంద్రియాలు సద్విషయాలనే అనుభవిస్తాయి.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



**ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే |**
**ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే || 65 ||**

చిత్తము పరిశుద్ధమై, మనస్సు నిర్మలంగా అయినప్పుడు జీవునికి సమస్త దుఃఖాలు ఉపశమించిపోతాయి. అతడి బుద్ధి కూడా వెంటనే స్థిరత్వాన్ని పొంది, పరమాత్మ యందే ధ్యాస మఱలుతుంది.

ప్రతిజీవి కోరుకునేవి దుఃఖాలు లేకుండా వుండడం, ఆనందంగా వుండడం. మనస్సులో భోగవాసనలు లేకుండా నిర్మలంగా వున్నప్పుడే ఈ రెండూ లభిస్తాయి. విషయవాసనల నుండి దూరంగా వుండాలి. అప్పుడే 'సర్వదుఃఖానాం' - ఏ ఒకటో, రెండో కాదు, అన్ని దుఃఖలూ నశిస్తాయని, అంటే ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికాది సమస్త దుఃఖాలు ఉపశమిస్తాయని పరమాత్మ స్పష్టపరుస్తున్నాడు.

ఇక జీవి కోరుకునే రెండవది ఆనందంగా వుండడం. 'బుద్ధిః పర్యవతిష్ఠతి' - మనస్సు నిర్మలమైనప్పుడు అది ఆత్మయందు స్థిరత్వాన్ని పొందుతుంది. ఆత్మ అంటే సచ్చిదానందస్వరూపం. బ్రహ్మానందదాయకం.

ఏ విధమైన సందేహానికి తావులేని విధంగా పరమాత్మ సామాన్యుడికి కూడా బోధపడేలా విషయాలను వివరిస్తున్నాడు. కాని జీవుడు ఆ దారిని నడవకుండా, భోగలాలసుడై, కోరికలకు బానిస అయి, స్వదేహం మీద మమకారం పెంచుకుని, తనవారిపై అభిమానం పెంచుకుని భవబంధాలలో చిక్కిపోయి, బ్రహ్మజ్ఞానానికి, శాశ్వతానందానికి దూరమవుతున్నాడు.

(చిత్తమునకు స్వచ్ఛతారూపప్రసాదము సంభవించినచో నజ్ఞానవిలసితాధ్యాత్మికాది సర్వదుఃఖ వినాశనమగును. ప్రసన్నచిత్తునకు సంశయాఽ సంభావనావిపరీతభావనారూపప్రతిబంధము లేమింజేసి శీఘ్రముగ బ్రహ్మాత్మైక్యాకారబుద్ధియంతటను స్థిరమగును. దానివలన చిత్తప్రసాదము, చిత్తప్రసాదము వలన బుద్ధిపర్యవస్థానము, దానివలన జ్ఞాననిరోధ్యజ్ఞాననివృత్తియు, దానివలన నజ్ఞానకార్యములగు సకలదుఃఖములయొక్క హానియు సంభవించును. నిత్యము సమాధినిష్ఠచే నింద్రియములకును మనస్సునకును ప్రసాదమును సంపాదించిన విద్వాంసుని ప్రసాదసిద్ధి యొక్క ఫలమును 'ప్రసాదే' అను శ్లోకముచే చెప్పుచుండెను.)

**నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా |**
**న చాభావయతః శాంతిరశాంతస్య కుతః సుఖమ్ || 66 ||**

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఇంద్రియాలను, మనస్సును అదుపులో వుంచుకొన లేనివానికి వివేకము, ఆత్మచింతన వుండవు. ఆత్మచింతన లేనివానికి శాంతి లభించదు. శాంతి లేనివానికి సుఖమేముంటుంది?

దృశ్యపదార్థాలయందు, విషయభోగాలయందు దొరికే సుఖం నిజమైన సుఖం కాదు. అది ప్రతిబింబసుఖం. క్షణికమైనది. అది సుఖదుఃఖాలను కలిగించేది. అలాకాక నిజమైన, శాశ్వతమైన, పరిపూర్ణమైన సుఖం లభించాలంటే చిత్తంలో శాంతి ఏర్పడాలి. అటువంటి శాంతి లభించాలంటే శాశ్వతమైన ఆత్మను, దైవాన్ని ధ్యానించాలి. ఐహికసుఖాలనుంచి మనస్సును మఱలించుకుని, మనస్సును నిర్మలంగా వుంచుకున్నప్పుడే భగవంతుని వైపు దృష్టి మరలుతుంది.

ముముక్షువులకు సమ్యగ్జ్ఞానము లేనిదే ముక్తి లభించదు. సమాధి లేనిదే సమ్యగ్జ్ఞానము లభించదు. ఇంద్రియనిగ్రహము లేనిదే సమాధి సిద్ధించదు. నిశ్శేషంగా రాగాన్ని విడిచిపెట్టనిదే ఇంద్రియనిగ్రహం కలుగదు.

'యతతో హ్యపి కౌన్తేయ!' అనునది మొదలగు గ్రంథముచే రాగద్వేషపరిత్యాగమును, ఇంద్రియనిగ్రహమును, సమాధ్యనుష్ఠానమును చెప్పి, 'ధ్యాయతో విషయాన్పుంసః' అనుదానిచే బహిర్ముఖుడగు జ్ఞానికి జ్ఞాననాశాద్యనర్థము ప్రాప్తించునని ప్రతిపాదించి యిపుడనేక విధముల వేదాంతములను వినియు, శిష్యులకు చెప్పియు, పఠనసాధనమాత్రము చేతనే తనను కృతార్థునిగ తలచునట్టియు, దుర్బుద్ధి చేతను, ఆలస్యము చేతను ధ్యానాదులయందప్రవృత్తుడగు ముముక్షువవశ్యము సమాధి నాచరింపవలెనని సూచించుటకు సమాధినాచరింపని వానికనర్థమును 'నాస్తి బుద్ధిరయుక్తస్య' అను శ్లోకముచే చెప్పుచుండెను.

'నచాభావయతశ్శాంతిః' - శ్రుతము, దృష్టము, స్పృష్టము, మతము, విజ్ఞానము, తాను సర్వము చిద్రూపమగు బ్రహ్మమే' యని సర్వమునకు చిన్మాత్రత్వమును నిత్యము నిరంతరము చిదాత్మకవృత్తిచే భావింపని యవిద్వాంసునకు చిదానందైక రసబ్రహ్మస్వరూపముచే నవస్థానమనెడి శాంతి సంభవింపదు. ఇట్లు విదేహముక్తిని పొందనివానికి విదేహకైవల్యసుఖము ప్రాప్తింపదు.

**ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే |**
**తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి || 67 ||**

నీటిలో వున్న ఓడను ఏవిధంగానైతే ఎదురుగాలి పెడదారికి లాక్కుని పోతుందో, అదే విధంగా ఏ ఇంద్రియమైతే విషయవాంఛలలో చిక్కుకుని వుందో, ఆ ఇంద్రియము మానవుని యొక్క వివేకాన్ని హరించివేసి పెడదారి పట్టిస్తుంది.

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము



## సాంఖ్యయోగము

ఏ ఒక్క ఇంద్రియమైనా ఐహికమైన విషయవాంఛలలో చిక్కుకున్నట్లయితే అది మానవుడిని పెడదారి పట్టిస్తుంది. అటువంటప్పుడు ఇంద్రియాలన్నీ శబ్దస్పర్శాది విషయాలలో చిక్కుకున్నట్లయితే ఇంక ఎంత చేటు వాటిల్లుతుందో చెప్పడానికి వీలుకాదు. అందువలన ఇంద్రియాలను విషయవాంఛల వైపు పోకుండా నిరోధించాలి. అలాగే మనస్సును కూడా నిగ్రహించుకోవాలి. అందువల్ల శ్రోత్రాది జ్ఞానేంద్రియాలను, వాగాది కర్మేంద్రియాలను తమతమ విషయములయందు ప్రవర్తించనీయకుండా నిరోధిస్తూ, మనసును కూడా నిశ్చలంగా వుంచుకుని సాధన చేస్తేనే బ్రహ్మజ్ఞానం లభిస్తుంది.

**తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః |**
**ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా || 68 ||**

ఓ అర్జునా! ఇంద్రియములను ఇంద్రియవిషయముల నుండి అన్ని విధములుగ పూర్తిగా నిగ్రహించిన పురుషుని యొక్క బుద్ధి స్థిరముగా నుండును. 'సర్వశః' అని చెప్పటం వలన ఇంద్రియములను కొంచెం నిగ్రహిస్తే సరిపోదని, పరిపూర్ణంగా నిగ్రహించాలని, అన్ని విధాల ప్రయత్నం చేసి సర్వేంద్రియాలను లొంగదీసుకోవాలని స్పష్టపరచడం జరిగింది.

'మహాబాహో' అని సంబోధించడం వలన, నీవు శత్రువులందరను జయించగల శక్తిసామర్థ్యాలు కలవాడివి. అలాగే ఇంద్రియాలనే శత్రువులను (అరిషడ్వర్గాలను) కూడా జయించగల సమర్థత నీకుంది సుమా అని చెప్పడం జరిగింది.

రాగద్వేషలోభమోహాది దోషాల వల్లనే ఇంద్రియాలకు విషయప్రవృత్తి సంభవిస్తుంది. అటువంటి ప్రవృత్తి వున్నప్పుడు సమాధి ఏర్పడదు. సమాధి లేకపోతే జ్ఞానం కలగదు. అందువల్ల బ్రహ్మరూపమైన స్వాత్మయందు అహంభావము కలగదు. అట్టి అహంభావం లేకపోతే ముక్తి దుర్లభమవుతుంది. ముక్తి లభించకపోతే సుఖం సంప్రాప్తించదు. అందుచేత ఇంద్రియలోలునికి సర్వానర్థాలు సంభవిస్తాయి. ఇంద్రియసముదాయానికి రాగద్వేషాదులు లేకుండా చేసి సమాధిననుష్ఠించాలని తెలియజేయడానికి 'తస్మాత్' అని చెప్పడం జరిగింది.

**యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ |**
**యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః || 69 ||**

అందరూ నిద్రపోతున్న సమయంలో, ద్వంద్వాలను సమానంగా చూచేవాడు

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అయిన సంయమీంద్రుడు అంటే స్థితప్రజ్ఞుడు, మేల్కొని ఉంటాడు. అలాగే అందరూ మేలుకొని ఉన్నసమయంలో ముని అయిన వాడు నిద్రపోతాడు.

ఇక్కడి నుండి పరమాత్మ మరొక విషయం గురించి చెప్పడం మొదలు పెట్టాడు అదే బ్రాహ్మీస్థితి. అలౌకిక స్థితి. సిద్ధపురుషుడి స్థితి. ఈ శ్లోకాలను చిక్కుముడి శ్లోకాలు అని అంటారు. ఓ పట్టాన అర్థం కావు. నిశితంగా పరిశీలిస్తే గానీ బోధపడవు. ఇందులో చెప్పింది ఏమిటంటే అజ్ఞానులకు ఏది రాత్రి అయితే అది జ్ఞానులకు పగలు. జ్ఞానులకు రాత్రి అజ్ఞానులకు పగలు. ఇదికూడా అర్థం చేసుకోవడం కొంచెం కష్టంగానే ఉంటుంది. వివరంగా చెప్పాలంటే, ఎల్లప్పుడూ ప్రాపంచిక విషయాలలో మునిగి తేలేవాడికి పరమాత్మగురించి గానీ, ఆత్మజ్ఞానము గురించి గానీ తెలియదు. దాని గురించి ఎప్పుడు కూడా ఆలోచించడు. ఎప్పుడూ ధనం సంపాదించడం కోరికలు తిర్చుకోవడం, భార్య పిల్లలు బంధువులు, మిత్రులు, సంసారము, ఆస్తిపాస్తులు వీటి గురించే ఆలోచిస్తుంటాడు. ఆత్మతత్వము గురించి తెలుసుకోవాలనే కోరిక కూడా ఉండదు. ప్రయత్నం కూడా చేయడు. అటువంటి వారి దృష్టికి ఆత్మజ్ఞానము అనేది కనిపించదు. రాత్రి పూట మనకు వస్తువులు కనిపించనట్టే, సంసారంలో మునిగిన వాడికి ఆధ్యాత్మికత , ఆత్మజ్ఞానము కనిపించవు ఆధ్యాత్మికత, ఆత్మజ్ఞానము పరంగా వారు చీకట్లో ఉన్నట్టే లెక్క, అంటే వారికి అది రాత్రి ఆధ్యాత్మికత ఆత్మజ్ఞానము విషయంలో వారు నిద్రపోతుంటారు.

ఆజ్ఞాని చూచేది ఆనుభవించేది జ్ఞానికి కనిపించదు. జ్ఞానికి ప్రాపంచిక విషయాల మీద ఆసక్తి ఉండదు. కాబట్టి జ్ఞాని, అజ్ఞాని, వేరు వేరు దారులలో ప్రయాణం చేస్తుంటారు. దానిని వర్ణించడానికి వ్యాసుల వారు అజ్ఞానికి పగలు జ్ఞానికి రాత్రి అనీ, జ్ఞానికి పగలు, అజ్ఞానికి రాత్రి అని నిర్వచించాడు.

సత్యం కనుక్కోడానికి జ్ఞాని మేలుకొని ఉంటాడు. ప్రాపంచిక విషయాలను అనుభవించడానికి అజ్ఞాని మేలుకొని ఉంటాడు. ప్రపంచం నిద్రపోయినపుడు అజ్ఞాని నిద్రపోతాడ జ్ఞాని నిశ్చలంగా ఆత్మానందాన్ని అనుభవిస్తుంటాడు. ఇంకా విపులంగా చెప్పాలంటే సాదారణంగామానవులు అజ్ఞానంలో ఉంటారు. అజ్ఞానము అంటే చీకటి. వెలుగు కనపడదు. అందుకే అజ్ఞానాంధకారము అని వాడుతుంటారు. ఆ చీకట్లో వారు ఆత్మను చూడలేరు. ఆత్మఅంటే ఏమిటో తెలుసుకోవడానికి ప్రయత్నించరు. చీకటి జీవితం అంటే ప్రాపంచిక విషయములలోమునిగి తేలుతుంటారు. అదే వెలుగు అనుకుంటారు.

అమరనథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అంటే ఆత్మ విద్య పరంగా వారు నిద్రపోతుంటారు ప్రాపంచిక విషయముల గురించి మేలుకొని ఉంటారు.
చిన్నఉదాహరణ, టీచరు పాఠాలు చెబుతుంటే అంటే జ్ఞానబోధ చేస్తుంటే విద్యార్థులు తూలుతుంటారు. అదే సినిమా కథ చెబుతుంటే ఉత్సాహంగా వింటారు. జ్ఞానం వారికి చీకటి ప్రాపంచిక విషయాలు వెలుగు. అదే జ్ఞానికి ఆత్మజ్ఞానం వెలుగు, ప్రాపంచిక విషయములు చికిటి ప్రాపంచిక విషయములు వచ్చినపుడు జ్ఞాని నిద్రలోకి జారుకుంటాడు. మానవుడు మెలుకువగా వాటిని అనుభవిస్తుంటాడు. జ్ఞాని అజ్ఞాని పరస్పర విరుద్ధమైన పరిస్థితులతో ఉంటారు.

ఆపూర్యమాణమచలప్రతిష్ఠం సముద్రమాపః ప్రవిశంతి యద్వత్ |
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వే స శాంతిమాప్నోతి న కామకామీ || 70 ||

నదీజలములన్నీ సంపూర్ణంగా నిండివున్న, స్థిరంగా వున్న సముద్రం లోనికి ప్రవేశించి అణగిపోతాయి. అదేవిధంగా స్థితప్రజ్ఞుని మనసులోనికి విషయవాసనలన్నీ ప్రవేశించినా అతడి మనసును వికలం చేయలేక అణగిపోతాయి. కాని విషయాసక్తుని మనసులో ప్రవేశించి అతడిని ఇంద్రియలోలునిగా చేస్తాయి. ఈ విధంగా బ్రహ్మనిష్ఠుడు శాంతిని పొందుతున్నాడు కాని సామాన్యుడు పొందలేకపోతున్నాడు.

నకామకామీ - కోరికలను కోరనివాడు, విషయాసక్తి లేనివాడు, కామమును జయించినవాడు మాత్రమే శాంతిని పొందగలడు. సూర్యతాపము వలన తనలోని కొంత జలము ఆవిరైపోతున్నా, నదీజలములన్నీ తనలోనికి వచ్చి చేరుతున్నా సముద్రము కొంచెమైన తరగదు, పెరగదు. అలాగే స్థితప్రజ్ఞునికి తన ఇంద్రియాలకు శబ్ధాదివిషయాలు గోచరించినా, గోచరింపకున్నా కూడా ఎప్పుడూ నిర్వికారుడుగానే వుంటాడు. ఏమాత్రము చలించడు.

జ్ఞాతజ్ఞేయస్య మనసో నూనమేతద్ధి లక్షణమ్ | న స్వదన్తే సమగ్రాణి భోగవృన్దాని యత్నునః || - అని వశిష్ఠమునీంద్రులవారు సెలవిచ్చినట్లు, భోగాలయెడల ఆసక్తి లేకపోవడమే ఆత్మజ్ఞానియొక్క గుర్తు.

జ్ఞానికే ఫలభూతమగు విద్వత్సంన్యాసము, సర్వవిక్షేపనివృత్తిరూపమగు జీవన్ముక్తియు సంభవించును. అట్టివానికే దైవాధీనవిషయభోగము ప్రాప్తించినను నిర్వికారత్వము సంభవించును.

గోచరించినా, గోచరింపకున్నా కూడా ఎప్పుడూ నిర్వికారుడుగానే వుంటాడు. ఏమాత్రము చలించడు.

అమరనధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



జ్ఞాతజ్ఞేయస్య మనసో నూనమేతద్ధి లక్షణమ్ | న స్వదన్తే సమగ్రాణి భోగవృన్దాని యత్నునః || - అని వశిష్ఠమునీంద్రులవారు సెలవిచ్చినట్లు, భోగాలయెడల ఆసక్తి లేకపోవడమే ఆత్మజ్ఞానియొక్క గుర్తు.

జ్ఞానికే ఫలభూతమగు విద్వత్సంన్యాసము, సర్వవిక్షేపనివృత్తిరూపమగు జీవన్ముక్తియు సంభవించును. అట్టివానికే దైవాధీనవిషయభోగము ప్రాప్తించినను నిర్వికారత్వము సంభవించును.

**విహాయ కామాన్యః సర్వాన్పుమాంశ్చరతి నిఃస్పృహః |**
**నిర్మమో నిరహంకారః స శాంతిమధిగచ్ఛతి || 71 ||**

కోరికలను వదిలిపెట్టి మమత అహంకారము ప్రాపంచిక విషయముల మీద ఆసక్తి వదిలిపెట్టి, తిరిగే వాడు నిరంతర శాంతిని పొందుతాడు.

శాంతిని సుఖాన్ని పొందాలంటే కింద చెప్పబడిన నాలుగు సూత్రములను పాటించాలి .1 సమస్త కోరికలను, వాటి మీద ఆసక్తి నీ వదిలిపెట్టాలి. 2 శబ్దస్పర్శ, రసరూప,గంధాలను మనసులోకి రానీయకూడదు. 3 నేను నాది అనే అహంకారము వదిలిపెట్టాలి. 4. నా వాళ్లు, నా ధనం, నా ఆస్తి అనే మమకారములు వదిలిపెట్టాలి. అంటే దీని అర్థం ఏ కోరికా లేకుండా మనసు నిర్మలంగా ఉంచుకోవాలి. ఏ ఒక్క కోరిక ఉన్నా అది మనసును అల్లకల్లోలం చేస్తుంది. నేను అత్యస్వరూపుడను నేను ఈ శరీరం కాదు అనే భావనతో ఉండాలి. ఈ శరీరమే తనది కానపుడు శరీర సంబంధమైన కోరికలకు ఎందుకు బానిస కావాలి అనే భావన కలిగి ఉండాలి. అటువంటి వాడిని ఏ సమస్యబాధించదు. నిశ్చలంగా ఉంటాడు.

స్థితప్రజ్ఞుడు ఎన్ని భోగముల మధ్య ఉన్నప్పటికి నీ, ఆ భోగములు ప్రాపంచిక విషయములు విషయభోగములు ఆయన మీద ఎటువంటి ప్రభావమును చూపలేవు. పైగా ఆవిషయము లన్నీ నదులు సముద్రములో కలిసినట్టు ఆయనలో లీనం అయిపోతాయి. తమ అస్తిత్వాన్ని కోల్పోతాయి.. ఆయన మాత్రము నిశ్చలంగా ఉంటాడు. పరమ శాంతిని పొందుతాడుకాని భోగముల మీద, ప్రాపంచిక విషయముల మీద విపరీతమైన ఆసక్తి కలవారు అటువంటి శాంతిని పొందలేరు. నిరంతరము అశాంతిలో సతమతమౌతుంటారు. దు:ఖములో మునిగితేలుతుంటారు అని తెలుసుకున్నాము. ఈ శ్లోకంలో కూడా అదే విషయాన్ని మరలా చెబుతున్నాడు. శాంతి పొందాలంటే కావాల్సిన అర్హతలను మరలా చెబుతున్నాడు. కోరికలను వదిలిపెట్టడం, ప్రాపంచికవిషయముల మీద ఆసక్తిలేకుండా ఉండటం, మమత అహంకారము వదిలిపెట్టడం. అహంకారము అంటే ఈ దేహమే నేను అనే భావన.

అమరనాధ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఈ దేహముతో నేనుసుఖాలు అనుభవిస్తాను. అనుభవించడానికి నాకు సుఖాలు కావాలి. అనే భావన కలిగి ఉండటం. ఆ భావనే అహంకారము. దానిని వదిలిపెట్టాలి. ప్రాపంచిక విషయముల మీద ఆసక్తి లేకపోవడం. ఇటువంటి గుణములు కలిగిన పురుషుడు పరమ శాంతిని పొందుతాడు అని మరలా ఘంటా పథంగా చెప్పాడు భగవానుడు.

మనం సాధారణంగా మోక్షం అనే పదాన్ని వింటూ ఉంటాము. మోక్షము అంటే వదిలివేయడం. అంతేకానీ మరణించిన తరువాత దేవదూతలు వచ్చి విమానంలో మనలను మోక్షానికి తిసుకుపోతారనీ, మోక్షంఅంటే అది ఒక ప్రదేశము అని అనుకోకూడదు. మోక్షము అంటే మనం జీవించి ఉండగానే ప్రాపంచిక విషయముల మీద ఆసక్తిని వదిలిపెట్టి, ఇంద్రియ నిగ్రమము, మనోనిగ్రహముసాధించి, రాగద్వేషములను వదిలిపెట్టి, ప్రశాంతంగా జీవించడం ఇదేమోక్షము. మోక్షము అంటే ఒకరు ఇచ్చేది కాదు. తనకు తానుగా సంపాదించుకోతగ్గది. ఎవరైనా నేను మీకు మోక్షము ఇస్తాను" అని అంటే అతనికి ఏమీ తెలియదు అని మనం అనుకోవాల్సివస్తుందికాబట్టి మోక్షం అంటే జీవించి ఉండగానే పరమ శాంతిన పొందడం అంటే జీవన్ముక్తిని పొందడం అని అర్థం. జీవించి ఉండగానే అన్నిటి నుండి విముక్తిని పొందడం ఈ విముక్తినే పరమశాంతి అని అంటారు.

ఈ శ్లోకంలో య: అని వాడారు. య: అంటే ఎవరైతే అని ఆర్థం. అంటే స్థితప్రజ్ఞతకలగడానికి కుల, పర్ణ, మత, జాతి, ఆడ, మగ, ధనిక, పేద, వివక్షత లేదు. పైలక్షణములు ఉన్న వారు.ఎనరైనా స్థితప్రజ్ఞుడు కావచ్చు అని చెప్పారు భగవాన్ శ్రీకృష్ణుడు.
ఈ విధంగా ప్రతి మానవుడు ఎలా పరమ శాంతిని పొందుతాడో ఎలా మోక్షమును పొందుతాడో వివరించాడు భగవానుడు

**ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి |**
**స్థిత్వాస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి || 72 ||**

ఓ పార్థా! దీనినే బ్రహ్మస్థితి అని అంటారు. ఈ బ్రహ్మస్థితిని పొందిన వాడు మోహములో పడడు. అతడు తన అంత్యకాలములో కూడా ఈ బ్రహ్మస్థితిని స్థిరంగా ఉంటాడు పరమ సుఖాని, పరమ శాంతిని పొందుతాడు .స్థితప్రజ్ఞుడు పొందే ఈ స్థితిని బ్రహ్మస్థితి అని అన్నాడు వ్యాసుడు. ఈ స్థితి ఒక రోజు ఉండి మరురోజు పోయేది కాదు. మరణించే దాకా ఉంటుంది. అతడు మరణానికి భయపడడు

అమరనాధ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఆనందంగా ఈ శరీరాన్ని విడిచిపెడతాడు. కాని కొంత మంది జీవితంఅంతా ప్రాపంచిక సుఖాలతో.

గడిపి, అంత్యకాలంలో భగవంతుని సేవించి, బ్రాహ్మీస్థితిని పొందవచ్చు అని అనుకుంటారు. అది పొరపాటు. నిరంతర అభ్యాసము చేత గానీ ఈ బ్రాహ్మీస్థితి సిద్ధించదు. కాబట్టి అంత్యకాలము సమీపించినపుడు లేక దాటాక చూచుకుందాములే అని కాకుండా ఇప్పుడే ఈ క్షణము నుండి ప్రతి నాడూ ఈ బ్రాహ్మీస్థితి లక్షణములను పొందడానికి ప్రయత్నం మొదలు పెట్టాలి.

వేదాంత జ్ఞానము చేత ఎటువంటి నిశ్చయాత్మక బుద్ధి కలిగిందో దానినే బ్రాహ్మీస్థితి అంటే బ్రహ్మీస్థితి అనిఅంటారు. నది సముద్రములో కలిస్తే ఇంకనది ఉండదు. సముద్రమే ఉంటుంది పాలలో నీళ్లు పోస్తే అవి పాలు అవుతాయి నీళ్లు కనిపించవు. అలాగే ఒక వ్యక్తి స్థిత ప్రజ్ఞడైతే అతడు బ్రాహ్మీస్థితిని పొందుతాడు. అతనిలో ఉన్న అవలక్షణాలు మచ్చుకైనా కనపడవు. ఈ బ్రాహ్మీస్థితిని పొందిన తరువాత ఎవరూ మోహములో పడరు. కోరికలు ఉండవు. ఏదీ కావాలని కోరుకోడు ఇది నాది అది నీది అనే భ్రమలో పడడు. ఈ ప్రపంచం అంతా నాటకం. అందులో నేను ఒక పాత్రను అని నటిస్తాడు కానీ అందులో లీనం కాడు. చిన్నప్పుడు బొమ్మలతో ఆడుకుంటాము. పెద్ద అయిన తరువాత బొమ్మల మొహం కూడా చూడము. ఎందుకంటే మన స్థితి మారి పోయింది. చిన్నప్పుడు మనకు బొమ్మలి మీద ఆసక్తి ఉంటుంది. పెద్ద అయిన తరువాత ఆ ఆసక్తి ఉండదు. అలాగే బ్రాహ్మీస్థితిని చేరుకున్న తరువాత సాధకుడు నిశ్చలంగా ఉంటాడు. ఎవరైతే జీవిత కాలంలో ఈ బ్రాహ్మీస్థితి చేరుకున్నాడో, అతడు . బహ్మానందమును పొందుతాడు. జనన మరణ చక్రము నుండి విముక్తి పొందుతాడు. అతడే జీవన్ముక్తుడు. తుదకు పరమాత్మలో ఐక్యం అవుతాడు.

దీనితో రెండు అధ్యాయంలుపూర్తి అయ్యాయి. ఇప్పుడు ఒక సారి సింహావలోకనం చేసుకుందాము. సంజయుడు ధృతరాష్ట్రుడికి కురుక్షేత్ర యుద్ధవిశేషాలు చెబుతున్నాడు. ధృతరాష్ట్రుడు సంజయునితో, యుద్ధమునకు సన్నద్ధము అయిన నా వాళ్లు, పాండవులు ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో ఏమి చేస్తున్నారు అని అడగడంతో భగవద్గీత మొదలవుతుంది. అప్పుడు సంజయుడు ఇలా అన్నాడు ముందు సుయోధనుడు ద్రోణుని వద్దకు పోయి ఇరుపక్షముల వీరులను పరిచయం చేసాడు. అప్పుడు భీష్ముడు, అతని పక్షమువారు, కృష్ణార్జునులు అతని పక్షమువారు శంఖములు పూరించుకున్నారు. అర్జునుడు తన రథ సారధి అయిన కృష్ణునితో రథమును ఇరు పక్షముల మధ్యలో నిలబెట్ట మన్నాడు. కృష్ణుడు రథమును

అమరనాథ్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



ఇరుసైన్యముల మధ్యలో నిలబెట్టాడు. అర్జునుడు తన పక్షము వారిని, ఎదుటి పక్షములో ఉన్నతాత బీష్ముడు, గురువు ద్రోణకృపాచార్యులను అశ్వత్థామను తన సోదరులను, బంధుమిత్రులను చూచాడు. అతనికి దుఃఖం ముంచుకొచ్చింది చేతులు వణికాయి. అవయవములు పట్టుతప్పాయి. నోరు ఎండిపోయంది. శరీరం గగుర్పాటు చెందింది. గాండీవము చేతులో నుండి జారి పోయింది. రథం మీద నిలబడలేకపోయాడు.

అప్పుడు కృష్ణుని తో ఇలా అన్నాడు. "కృష్ణాఈ యుద్ధములో నా బంధువులను గురువులను మిత్రులను చంపడం నాకు ఇష్టం లేదు. నాకు ఈ రాజ్యము, విజయము అక్కరలేదు.వీరందరినీ చంపి నేను సుఖములను ఎలా అనుభవించాలి. కాబట్టి నాకు మూ డులోకములు ఆధిపత్యము వచ్చినా సరే ఈ యుద్ధము చేయను. వీరందరూ ఆతతాయిలు దుర్మార్గులు అయినా సరే వీళ్లను చంపి నేను పాపం మూటకట్టుకోలేను. వీళ్లందరూ మరణిస్తే వీళ్ల కులములలోమగాళ్లు ఉండరు. అప్పుడు వర్ణసంకరం జరగడానికి అవకాశం ఉంది. వర్ణసంకరం జరిగితే వీళ్ల పితృదేవతలకు పిండప్రాధానము చేసేవారు ఉండరు. ఆ విధంగా సనాతన ధర్మములు. కుల ధర్మములు నాశనమైపోతాయి. అటువంటివారికి నరకం వస్తుంది. శాస్త్ర పరిజ్ఞానము కలిగిన నేను ఈ ఘోరానికి పాల్పడలేను. అందుకని నేను అస్త్రసన్యాసము చేస్తాను. వీళ్లు నన్ను చంపినా సరే నాకు క్షేమమేఅవుతుంది. అని ధనుర్బాణములను రథం మీదపెట్టి చతికిల పడ్డాడు. కళ్లతో నీళ్లతో కరుణతో కూడిన హృదయంతో, శోకిస్తున్న అర్జునుని చూచి కృష్ణుడు జాలి పడి ఇలా అన్నాడు "అర్జునా నీవు మహా వీరుడవు. అత్యుత్తమ ధనార్ధారివి. నీకు ఈ పిరికితనము నపుంసకత్వము ఎక్కడి నుండి దాపురించాయి. ఇది నీకు ఉచితము కాదు. కాబట్టి ఈ దుర్బలత్వము వదిలి యుద్ధం చేయి" అని అన్నాడు.

అప్పుడు అర్జునుడు ఇలా అన్నాడు. "కృష్ణా! ఎదురుగా ఎవరున్నారో చూచావా! మాతాత భీష్ముడు, విద్య నేర్పన గురువులు, గురు పుత్రులు, సోదరులు, మేనమామలు, బంధువులు మిత్రులు వీరిని నేను ఎలా చంపగలను అని అనుకుంటున్నావు. వీళ్ళను చంపి రాజభోగాలు అనుభవించడం కంటే అడుక్కుతినడం మేలు. ఈ నెత్తురు కూడు నేను తినలేను. అయినా ఈ యుద్ధంలో జయాపజయములుఎవరిని వరిస్తాయో ఎవరికి తెలుసు. వాళ్లే జయంచవచ్చు మనమే జయించవచ్చు. ఈమాత్రం దానికి ఇంతమందిని చంపాలా! అయినా కృష్ణా! నా మనసు వ్యాకులమైఉంది. ఏది మంచో, ఏది చెడో, ఏది చెయ్యాలో, ఏది చెయ్యకూడదో, తెలియడం లేదు. కాబట్టి నన్ను నీ శిష్యుడిగా స్వీకరించి, నాకు

అమరనద్ అమర్

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



కర్తవ్యమును ఉపదేశించు" అని ప్రార్థించాడు.

అప్పుడు కృష్ణుడు ఈ విధంగా అన్నాడు. "అర్జునా! ఎవరి కోసరం శోకించడం తగదో వారి గురించి శోకిస్తున్నావు. పైగా బాగా తెలిసిన వాడి మాదిరి మాట్లాడుతున్నావు. పండితులుఅయిన వారు చచ్చిన వారి గురించి కానీ చావబోయే వారి గురించి గానీ చింతించరు. నువ్వు నేను వీరందరూ ఇది వరకూ ఉన్నారు. ఇప్పుడు ఉన్నారు. ముందు కూడా ఉంటారు. మనందరిలోపరమాత్మ ఆత్మస్వరూపుడుగా ఉన్నాడు. ఆత్మ శాశ్వతము. ఈ శరీరములలో బాల్య, యౌవన వృధ్యాప్యములు ఎంత సహజమో మరణమూ అంతే సహజం. శరీరం మరణిస్తుంది కానీ ఆత్మకాదుఆత్మ శాశ్వతము. ఈ శరీరము ప్రాపంచిక విషయములతో సంయోగం పెట్టుకొనడం వలన సుఖదుఃఖములు కలుగుతున్నాయి. జ్ఞాని అయిన వాడు సుఖదుఃఖములు సమానం గా చూస్తాడు.

వాడేమోక్షమును పొందుతాడు.

అసత్యమైన శరీరములు నశిస్తాయి. సత్యమైన ఆత్మ నశించదు. ఈ ఆత్మను ఎవరూ నాశనం చేయలేరు. ఆత్మ ఎవరినీ చంపదు. ఎవరి చేతిలోనూ చావదు. అలా భావించే వాడు అజ్ఞాని. ఎందుకంటే ఆత్మకు చావు పుట్టుకలు, వృద్ధిక్షయములు, ఉండటం ఉండకపోవడం లేవు ఈ విషయం తెలుసుకున్న జ్ఞాని ఆత్మ మరణిస్తుంది అని ఎలా అనుకుంటాడు? మానవుడు చినిగిన వస్త్రములను వదిలిపెట్టి కొత్త వస్త్రములను ఎలా ధరిస్తాడో, జీవుడు కూడా శిధిలమైన ఈ శరీరమును వదిలిపెట్టి కొత్త శరీరమును ధరిస్తాడు. ఈ ఆత్మను కత్తులు, బాణములు, అస్త్ర శస్త్రములు ఏమీ చేయలేవు. నీరు, అగ్ని వాయువు క్షయింప జేయలేదు. ఆత్మను ఎవరూ కళ్లతో చూడలేరు చేతితో తాకలేరు. మనసుతో చింతించలేరు.

పోనీ, నీవు అనుకున్నట్టు ఈ ఆత్మకు జనన మరణములు ఉన్నాయని నీవు అనుకున్నా దానికి చింతించనవసరం లేదు. పుట్టినవాడు చావడం, చచ్చిన వాడు పుట్టడం సహజమైన ప్రక్రియ. దీని కోసం ఏడవడం ఎందుకు. ఎందుకంటే ఈ దేహములు పుట్టకముందు, చచ్చిన తరువాత ఎవరికీ కనపడవు. కేవలం జనన మరణముల మధ్య మాత్రమే ఏదో ఒక ఆకారంలో అందరికీ కనపడతాయి. కాబట్టి అశాశ్వతములైన ఈ శరీరముల కొరకు శోకించడం వృధా! కొంతమంది ఈ ఆత్మ తత్వమును ఆశ్చర్యంగా చూస్తారు. మరి కొంత మంది వివిధరకాలుగా వర్ణిస్తారు. వింతగా వింటారు. కాని చాలామందికి ఈ ఆత్మ గురించి ఏమీ తెలియదు. చెప్పినా

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము



అర్థం కాదు. కాబట్టి అర్జునా! అన్ని జీవులలో ఉన్న ఈ ఆత్మను గురించి శోకించడం అర్థంలేని పని. కాబట్టి, నీ స్వధర్మము ధర్మంగా యుద్ధము చెయ్యడం. అది చెయ్యి ఎందుకంటే స్వధర్మ ఆచరణను మించిన ధర్మం మరొకటి లేదు. ధర్మయుద్ధం అంటే స్వర్గమునకు తెరిచిన ద్వారము వంటిది. ధర్మయుద్ధములో మరణించినవారికి స్వర్గము ప్రాప్తిస్తుంది. ఈ అదృష్టము ఒక్క క్షత్రియులకే పరిమితము. ఆ అదృష్టాన్ని వదులుకోకు. యుద్ధములో చస్తే వీరస్వర్గము. పారిపోతే పిరికిపంద అనే అప్రతిష్ట పైగా నరకానికి పోతావు. పైగా యుద్ధంలో పారిపోయిన పిరికిపందవని లోకులు నిగురుంచి కథలు కథలుగా చెప్పుకుంటారు. నీ శత్రువులు నిన్ను హేళన చేస్తారు. దానికన్నా చావడం నయం. నీ వంటి వీరుడు శూరుడు ఇటువంటి అపకీర్తిపాలు కావడం తగునా!

అర్జునా! యుద్ధములో చస్తే వీరస్వర్గము, బతికితే రాజ్యభోగములు. కాబట్టి యుద్ధంచెయ్యి, జయాపజయములు. లాభనష్టములు. సుఖదుఃఖములను సమానంగా భావించి యుద్ధంచెయ్యి. నీకు ఎటువంటి పాపమూ రాదు. అర్జునా! ఈ సమత్వ బుద్ధిని ఇప్పటి వరకూ జ్ఞాన దృష్టితోచెప్పాను. ఇప్పుడు కర్మదృష్టితో చెబుతాను. దీనినే నిష్కామ కర్మ అంటారు. ఈ నిష్కామ కర్మ పూర్తిగాచేయనవసరం లేదు. ఎంత చేస్తే అంతే ఫలితం వస్తుంది. ఈ నిష్కామ కర్మలో నిశ్చయమైన బుద్ధిఉంటుంది. ఇతరులలో ఇది ఉండదు. వారు ప్రాపంచిక విషయముల వెంట పరుగెడుతుంటారు.

వారు వేదములలో చెప్పబడిన యజ్ఞయాగములు చేస్తూ స్వర్గసుఖముల కొరకు పాకులాడుతుంటారు.శాశ్వతమైన ఆనందము నిచ్చే ఆత్మతత్వమును తెలుసుకోడానికి పయత్నించరు. వేదములలోసత్వరజస్తమోగుణముల తో చేసే యజ్ఞయాగముల గురించి చెప్పబడింది. నీవు వాటి మీద ఆసక్తిచూపవద్దు. పరమాత్మయందు నీ మనసు లగ్నం చెయ్యి. పెద్ద జలాశయము నిండా నీరు ఉండగా, చిన్న గుంటలో ఉన్న నీటితో ఏమి లాభము. బ్రహ్మజ్ఞానముతో పోలిస్తే వేదవిజ్ఞానము అత్యంత స్వల్పము. వేదములలో చెప్పబడిన విషయములను అర్థం చేసుకొని ఆచరించాలి కానీఅజ్ఞానంతో ఆచరించకూడదు.

అర్జునా! నీ కర్తవ్య కర్మ చేయడానికే అధికారం ఉంది. దానిఫలితములయందు అధికారములేదు. అలాగని కర్మలు చేయడం మానకూడదు. కాకపోతే ఆ కర్మల ఫలాపేక్ష లేకుండా నిష్కామంగా చేయాలి. ద్వంద్వముల యందు సమత్వం కలిగి ఉండాలి. దీనినే యోగము అంటారు. ఈ సమత్వ బుద్ధి ఉన్నవాడు పుణ్య పాపములు ఈ లోకములోనే వదిలేస్తాడు. వాడికి ఎటువంటి కర్మఫలములు

# భగవద్గీత
# రెండవ అధ్యాయము
## సాంఖ్యయోగము




కలిసినా, సముద్రము నిశ్చలంగా ఉంటుందో, స్థితప్రజ్ఞునికి బయట ప్రపంచంలో తిరుగుతున్నా ప్రాపంచిక విషయములు అతనిలో ప్రవేశించిన అతని మనస్సు బుద్ధి నిశ్చలంగా ఉంటాయి ఏ కోరికలు అతనిని ప్రభావితం చేయలేవు. కోరికలు విడిచిపెట్టిన వాడు శాంతి ని పొందుతాడు ఆలా శాంతిని పొందడమే బ్రహ్మస్థితి అంటారు . మరణించే సమయంలో ఈ బ్రహ్మస్థితి లో ఉన్నవాడికి మరల జన్మ లేదు . అతడు మోక్షమును పొందుతాడు.

ఇది ఇప్పటివరకు మనం చదువుకున్న అర్జున విషాద యోగ సాంఖ్యయోగములు సారాంశాము ఇంకా కర్మయోగములోనికి ప్రవేశిద్దాము.

ఉపనిషత్తులయొక్క, బ్రహ్మవిద్యయొక్క ,
యోగశాస్త్రము యొక్క సారమయిన భగవత్గీతలో,
సాంఖ్యయోగము అను రెండవ అధ్యాయము సంపూర్ణము .
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే సాంఖ్యయోగో నామ ద్వితీయోఽధ్యాయః || 2 ||















అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# Srimad Bhagavad Gita

శ్రీమద్భగవద్గీత
Srimad Bhagavad Gita

శ్రీమద్భగవద్గీత - Srimad Bhagavad Gita



అమరనథ్ అమర్